RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# ఉదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 12 | సంచిక : 288 | ఆదిలాబాద్ | శుక్రవారం, ఏప్రిల్ 11, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12




# రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్ విధానం

■ సి.ఎం. రేవంత్ రెడ్డి వెల్లడి

■ ఘనంగా యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవం



హైదరాబాద్, ఏప్రిల్ 10 : ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్ విధానం ప్రవేశపెట్టాలన్న ఆలోచన చేస్తున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు చెప్పారు. ప్రభుత్వ విద్యా విధానంలో ప్రాథమిక స్థాయిల్లోనే అస్పష్టత ఉన్నదని గమనించి, ఆలోచన చేసి ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విధానం ప్రవేశపెట్టాలన్న ఆలోచన చేసినట్టు వివరించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా గతేడాది శంకుస్థాపన చేసిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ( YIPS ) ను ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు. హైదరాబాద్ మంచిరేవులలో ఏర్పాటు చేసిన పోలీస్ స్కూల్‌ను ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. విద్య, ఉద్యోగం, ఆరోగ్యం ప్రజా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతలు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉందని సంపూర్ణంగా విశ్వసిస్తున్నా. తరగతి గదులను బలంగా నిర్మించినప్పుడే ఈ దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది. ప్రజలు మాకిచ్చిన అధికారం ప్రజలకు ఉపయోగపడాలి. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాలి. యంగ్ ఇండియా మా బ్రాండ్. అందుకోసం ప్రభుత్వం అన్ని విధాలుగా పనిచేస్తుంది. ప్రభుత్వ బేసిక్ ఎడ్యుకేషన్‌లో విధానంలోనే చిన్న అస్పష్టత ఉన్నదని నిపుణులతో ఎడ్యుకేషన్ కమిషన్ వేశాం. నిపుణులతో చర్చించాం. ప్రభుత్వ బడుల్లో ప్రీస్కూల్ విధానం ప్రవేశపెట్టాలని ఆలోచన చేశాం. ప్రైవేటు స్కూళ్లల్లో ఎలాగైతే పిల్లలకు రవాణా సౌకర్యం ఉంటుందో అదే తరహాలో నిరుపేద కుటుంబాల పిల్లలకు ఉచితంగా రవాణా సదుపాయాలు కల్పించి వారికి ఉత్తమమైన ప్లే స్కూల్ విద్యను అందించాలని నిర్ణయించాం. రాష్ట్రంలో 29 వేల ప్రభుత్వ స్కూళ్లు ఉంటే, వాటిల్లో 18.50 లక్షల మంది పిల్లలు చదువుతున్నారు. ప్రైవేటులో 11,500 స్కూళ్లు ఉంటే వాటిల్లో 30 లక్షల మంది విద్యార్థులున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ క్వాలిఫికేషన్స్ ఉన్న వారు పని చేస్తున్నప్పటికీ విద్యార్థులు చేరడం లేదంటే మన విధానంలోనే లోపం ఎక్కడుందో ఆలోచన చేశాం. 5 సంవత్సరాల వయసు ఉంటేనే ప్రభుత్వ స్కూళ్లకు పంపాలన్న నిబంధన ఉంది. అదే ప్రైవేటు స్కూళ్లల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ అంటూ విధానం ఉండటంతో తల్లిదండ్రులు ప్రైవేటు స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. మూడేళ్లు ప్రైవేటు స్కూళ్లల్లో చదివించి ఒకటవ తరగతికి ప్రభుత్వ స్కూళ్లకు ఎవరూ మార్చడం లేదు. విధి నిర్వహణలో కాలం గడుపుతూ కుటుంబాలకు సమయం ఇవ్వలేక, పిల్లల చదువులపై సరైన దృష్టిని సారించలేక వారు ఎలా చదువుకుంటున్నారో తెలియక ఆందోళన పడుతున్న పోలీసు సిబ్బందికి యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఒక మంచి అవకాశం.



హోంగార్డు నుంచి డీజీపీ స్థాయి అధికారి వరకు కాకీ డ్రెస్ వేసుకునే ప్రతి పోలీసుకు ఈ స్కూల్ అత్యంత ప్రాముఖ్యమైనది. పోలీసు సిబ్బంది ఆలోచన, వారిలోని ఆవేదనపై నాకు ఒక స్పష్టమైన అవగాహన ఉంది. గతంలో పాలించిన ముఖ్యమంత్రులకు ఒక్కో అంశంపై ఒక్కొక్కరు ప్రాధాన్యతగా ఒక బ్రాండ్‌ను క్రియేట్ చేసినట్టే యంగ్ ఇండియా అన్నది మా బ్రాండ్. పెద్ద పెద్ద సంస్థల భాగస్వామ్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. YISU తో పాటు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ మొదలుపెట్టుకున్నాం. మాస్టర్స్ చేయడానికి వీలు కల్పించాలన్న ఉద్దేశంతో స్కిల్స్ యూనివర్సిటీలో డిగ్రీని కూడా ప్రవేశపెట్టాం. ఆ వర్సిటీలో మొదటి బ్యాచ్‌కు నూటికి నూరు శాతం ఉద్యోగాలు వచ్చాయి. ఇదే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ విషయంలో కూడా 58 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను చేపట్టాం. ఆర్మీ స్కూల్, సైనిక్ స్కూల్, డిఫెన్స్ అకాడమీ అంటూ రకరకాల బ్రాండింగ్‌తో గొప్ప గొప్ప స్కూళ్లు ఉన్నట్టుగానే సమాజంలో నిత్యం సేవలు అందిస్తున్న పోలీసు కుటుంబాల పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో పోలీసు స్కూలును ప్రారంభించాం. పోలీసు స్కూల్‌లో చదివామన్న ఒక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకోవడానికి ఈ స్కూల్ ను తీర్చిదిద్దాలి. అందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది. ముఖ్యమంత్రిగా నేను మీతో ఉంటా. నిధులు, అనుమతులు ఏం కావాలన్నా ఇబ్బంది రాదని మాట ఇస్తున్నా. కేజీ నుంచి పీజీ వరకు మీ స్కూల్‌ను మీరు తీర్చిదిద్దుకోండి. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఎన్నో కంపెనీలకు పోలీసులు రక్షణ కల్పిస్తూనే ఉన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఆ సంస్థలు కొన్ని నిధులను అందించాల్సిన బాధ్యత ఉంది.

పోలీస్ స్కూల్‌కు వంద కోట్లతో కార్పస్ ఫండ్ ఉండే విధంగా ఆలోచనలు చేయండి. అందుకు అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుంది. ఎక్కువ సమయంలో మంచి క్యాంపస్‌ను తయారు చేసినందుకు అభినందనలు. పోలీసు కుటుంబాల పిల్లలు వీలైనంత మందిని ఇక్కడ చదివించుకోండి. వారికి ఇంకా మెరుగైన వసతులు ఏర్పాటు చేయడంపై ఆలోచన చేద్దాం. విద్య విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దు. మీ పిల్లల్లో స్ఫూర్తిని నింపండి" అని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, లోక్‌సభ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ డీజీపీ జితేందర్ గారు, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్, యంగ్ ఇండియా పోలీస్ అకాడమీ, స్కూల్ ఇంచార్జ్ సీవీ ఆనంద్ గారు, గ్రేహౌండ్స్ అదనపు డీజీ స్టీఫెన్ రవీంద్ర గారు, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, పోలీసు కుటుంబ సభ్యులు హాజరయ్యారు.



## 12వ తేదీన వైన్ షాపులు బంద్

ఏప్రిల్ 12వ తేదీన హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో వైన్ షాపులు బంద్

ఏప్రిల్ 10 నగరంలోని మందుబాబులకు బ్యాడ్ న్యూస్. ఎల్లుండి సిటీలో వైన్ షాపులు బంద్ కానున్నాయి. ఏప్రిల్ 12వ తేదీన హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా వైన్ షాపులు మూతపడనున్నాయి. ఎల్లుండి ఉదయం 6 గంటల నుండి ఏప్రిల్ 13వ తేదీ ఉదయం 6 గంటల వరకు వైన్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## పూలే మార్గం అందరికీ అనుసరణీయం

– సీఎం రేవంత్

హైదరాబాద్ : మహాత్మా జ్యోతిరావు పూలే అనుసరించిన మార్గం అందరికీ ఆచరణీయమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. పూలే 198వ జయంతి (ఏప్రిల్11) సందర్భంగా ముఖ్యమంత్రి ఆయన త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఒక సామాన్యుడిగా మొదలై ఒక సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. సామాజిక కార్యకర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే భావితరాలకు సైతం మార్గదర్శకుడని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియడారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు ఆయన ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం అనేక వినూత్న ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రగతి భవన్ కు మహాత్మా జ్యోతిభా పూలే పేరు పెట్టి ప్రజా భవన్ గా మార్చడం జరిగిందన్నారు. పూలే స్ఫూర్తితోనే విద్య, ఉపాధి అవకాశాలు అన్ని వర్గాల వారికి అందించాలనే లక్ష్యంతోనే ఎస్సీ వర్గీకరణ చేపట్టడం జరిగిందన్నారు. దేశంలోనే తొలి సారిగా బీసీ కుల గణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం జరిగిందన్నారు. అంతేగాకుండా మహిళల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. మహిళా శక్తి పాలసీ ద్వారా డ్వాక్రా సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు, వారి పేరిట పెట్రోల్ బంకుల ఏర్పాటు, సోలార్ పవర్ ప్లాంట్ల కేటాయింపు, ఆర్టీసీకి అద్దె బస్సులు ఇలా ప్రతి రంగంలో మహిళలను ప్రోత్సాహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు అయిదు వందల రూపాయలకు గ్యాస్ సిలిండర్ పథకాలను ఇప్పటికే అమలు చేసిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలు కూడా మహిళల పేరు మీద ఇవ్వడం జరుగుతుందన్నారు.

### వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

– సీఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్ తో పాటు పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరో రెండు రోజుల పాటు ఓ మోస్తరు వర్షాలు వివిధ జిల్లాల్లో కురిసే అవకాశముందన్న వాతావరణ శాఖ సూచనలను పరిగణనలోకి తీసుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు.

## పెంచిన వంటగ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి

సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్




హైదరాబాద్ : కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని, పేదలను లూటీ చేసి, కార్పొరేట్ సంస్థల జేబులు నింపే విధానాలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ ఎండి అబ్బాస్ డిమాండ్ చేశారు. వంట గ్యాస్ ధరల పెరుగుదలను నిరసిస్తూ సీపీఎం హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐ ఎస్ సదన్ సంతోష్ నగర్ చౌరస్తా వద్ద ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై మరో భారం మోపిందని, వంటగ్యాస్ సిలిండర్ ధరలను మళ్లీ పెంచిందని విమర్శించారు. గృహ అవసరాలు వినియోగించే 14.2 కేజీల ఎల్పిజి సిలిండర్ పై రూ.50 మేర పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఇప్పటికే పెరిగిన నిత్యవసర సరుకుల ధరలతో సతమతమవుతున్న సాధారణ ప్రజలపై మోడీ సర్కార్ వంటగ్యాస్ ధరలను అమాంతంగా పెంచి తీవ్రమైన భారం మోపిందని విమర్శించారు. మోడీ ధరల మోతతో ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. మోడీ ప్రభుత్వం ధరలను పెంచి పేదల నడ్డి విరిచి కార్పొరేట్ సంస్థలకి లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తుందని ఆయన దుయ్యబట్టారు. మతాల పేరుతో ప్రజలని విభజిస్తూ రెండోవైపు ధరల పేరుతో ప్రజలని లూటీ చేస్తుందని ప్రజలకు ఈ విషయాలు అర్థం కాకుండా బీజేపీ నాయకులు బూటకపు మాటలు చెబుతున్నారని విమర్శించారు. భారత్ ఎగుమతులపై ట్రంపు పన్నులు వేస్తుంటే నోరు మెదపడానికి ధైర్యం చేయని మోడీ దేశంలో ప్రజలపై ధరల పెంచుతూ దాడి చేస్తున్నాడని అన్నారు. ఆర్థిక వ్యవస్థ కుదిలే పరిస్థితి వచ్చిందని, స్టాక్ మార్కెట్లలో ఒక రోజే 20 లక్షల కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందని దేశ సంపద తుడిచిపెట్టుకుపోయింది. ఇవన్నీ మోడీ, ట్రంప్ విధానాల వల్ల అని విమర్శించారు. ధరలు పెంచి ప్రజలనూ ఇబ్బందులకు గురి చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని సామాన్య ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించాలని అన్నారు. ప్రజల బాగోగులు చూడాల్సిన ఈ ప్రభుత్వం ప్రజలపై భారాల మోపుతూ ఇబ్బందులకు గురి చేయడం అన్యాయం అన్నారు. ప్రభుత్వం వెంటనే గ్యాస్ ధరలు తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్గించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెట్రోల్, డీజిల్ పై పెట్టిన సుంకాన్ని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను పెద్ద ఎత్తున కలుపుకొని బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీ విటల్,ఎం శ్రావణ్ కుమార్, ఎం.మీనా, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కిషన్, ఏ.కృష్ణ,వీ.రాంకుమార్ నాయక్,కె.జంగయ్య, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికీ స్మార్ట్ టీవీ, ఫైబర్ కనెక్టివిటీ అందిస్తాం

6 నెలల్లో ప్రతి ఇంటికీ స్మార్ట్ టీవీ, ఫైబర్ కనెక్టివిటీ



హైదరాబాద్ ఏప్రిల్ 10

లోకల్ కేబుల్ ఆపరేటర్లను టీ నెక్ట్స్ లో భాగస్వామ్యం చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. టీ- ఫైబర్ నూతన కార్యాలయాన్ని శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గా శ్రీధర్ బాబు బాధ్యతలు స్వీకరించారు. టీ-ఫైబర్, టీ-నెక్ట్స్ లోగోను ఆవిష్కరించారు. ఆయన సంగారెడ్డి శ్రీరాంపూర్ వాసులతో మాట్లాడారు. 6 నెలల్లో ప్రతి ఇంటికీ స్మార్ట్ టీవీ, ఫైబర్ కనెక్టివిటీ అందిస్తామన్నారు. టీ- నెక్ట్స్ ద్వారా స్మార్ట్ టెలివిజన్ పరిచయం చేయబోతున్నామని చెప్పారు. సమస్యల పరిష్కారానికి 'టెరా' అనే చాట్ బాట్ ను ఆవిష్కరించించామని తెలియజేశారు. టీ ఫైబర్, టీ నెక్ట్స్ సేవలు ప్రజలకు తక్కువ ధరల్లో అందిస్తున్నామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## ప్రమాద ప్రదేశం వరకు కన్వేయర్ బెల్టు పొడిగింపు,

-కొనసాగుతున్న సహాయక చర్యలు

ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వెల్లడి



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమల పెంట గ్రామంలో గల ఎస్ఎల్బీసీ సొరంగ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి తెలిపారు. గురువారం ఎస్ఎల్బిసి టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద ప్రమాద ప్రదేశంలో కొనసాగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి, నిర్వహించారు. ఎస్ఎల్బీసీ, సొరంగ ప్రమాదం సంభవించిన ప్రాంతంలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు సహాయక బృందాలు అవిశ్రాంతంగా కృషి చేస్తు, సహాయక చర్యలను మరింత వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారని తెలిపారు. సహాయక చర్యల్లో భాగంగా ప్రమాద స్థలం వరకు కన్వేయర్ బెల్టు ను పొడిగిస్తూ తద్వారా ప్రమాద ప్రదేశంలోని మట్టిని తవ్వే ప్రక్రియ మరింత వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల నిర్విరామంగా ఐదు ఎస్కవేటర్ ల తో మట్టి తవ్వకాలు, చేపడుతూ సహాయక చర్యలకు అడ్డంకిగా ఉన్న స్టీల్ భాగాలను టన్నెల్ బయటికి తరలిస్తున్నట్లు ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి, వివరించారు. నిరంతరాయంగా వస్తున్న ఊట నీటిని అత్యధిక సామర్థ్యం గల పంపుల ద్వారా బయటకు తరలిస్తు సహాయక బృందాలు పూర్తిస్థాయిలో సమన్వయంతో సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. సహాయక బృందాలకు అవసరమైన అన్ని రకాల సహాయ సామాగ్రిని ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుతున్నట్లు, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సహాయక సిబ్బందికి అవసరమైన అన్ని వసతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చెందిన సహాయక బృందాలు ప్రతిరోజు సమీక్షలో పాల్గొంటూ చేయవలసిన సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతూ సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి, వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో, ఆర్మీ అధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారులు, హైడ్రా అధికారి, దక్షిణ మధ్య రైల్వే అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## తల్లిదండ్రుల మధ్య నలిగిపోతున్న బాల్యం

పిల్లలతో తల్లిదండ్రుల జీవనమే ఓ కుటుంబం. బిడ్డ జన్మించగానే తండ్రి వచ్చి ఆ శిశువును చేతుల్లోకి తీసుకొని, ప్రేమగా గుండెల్లో పొదుపుకోవడం.. ముద్దూ మరి పెం తీర్చుకోవడం సర్వసాధారణం. ఈ నులివెచ్చటి స్పర్శతో పితృభావనలు ఉప్పొంగుతాయి. ఆప్యాయత, అనురాగపరంగానే కాదు, శాస్త్రీయంగానూ దీనివల్ల అటు తండ్రికి, ఇటు బిడ్డకు ప్రయోజనం ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. మాటలకందని అలౌకిక స్పర్శభాషతో తల్లిదండ్రులు పిల్లల మధ్య బంధాలు బలపడుతాయి. పిల్లల భావోద్వేగాన్ని కట్టిపడేయడంలో తండ్రి, ప్రేమతో లాలించడంలో తల్లి వెరసి పిల్లల ఉన్నతమైన భవిష్యత్తుకు దారులు పరుచుకుంటాయి. బాధ్యతగా పెంచడంలోనూ, నడవడిక నేర్పడంలోనూ నాన్న పాత్ర ఎనలేనిది. తాను ఎంత కష్టపడినా ఫర్వాలేదు కానీ, తన పిల్లలు సంతోషంగా పెరగాలని ప్రతి తండ్రి కోరుకుంటాడు. భారతీయ సమాజంలో తల్లికి ఏ స్థానం ఉందో, తండ్రికి అంతే ప్రాధాన్యం ఉంది. పిల్లలను కనడమే కాదు, వారి తలరాతనూ తీర్చిదిద్దే శక్తి తల్లిదండ్రులకు ఉంది. పసిబిడ్డలకు ఉగ్గుపాలు పట్టించడం దగ్గర్నుంచీ వారికి నడక, నడత, మాటలు, ఆటపాటలు నేర్పించే తొలి గురువులు అమ్మానాన్నలు. బడికి వెళ్లే వయసులో ఎవరైనా తిట్టినా, కొట్టినా బుంగమూతి పెట్టుకుని ఇంటికి వచ్చాక చెప్పుకొనేది తల్లిదండ్రులకే. అలాంటి తల్లిదండ్రుల మధ్య పొరపచ్చలు ఏర్పడటంతో పిల్లల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది.ఒకరికొకరు గౌరవం, బాధ్యతను కలిగి వుండటం కుటుంబం నేర్పిస్తుంది.కుటుంబం ద్వారా ఏర్పడిన పునాది పిల్లల భవిష్యత్తులో విజయాలపై ప్రభావితం చేస్తుంది. తల్లిదండ్రులుగా పిల్లలకు జీవితంలో ఉత్తమమైన జీవనాన్ని అందించాలని తపన పడుతుంటారు. 1980లలో ఐక్యరాజ్యసమితి కుటుంబానికి సంబంధించిన సమస్యలపై దృష్టి పెట్టడం ప్రారంభించింది. కుటుంబ సమస్యలు, అవసరాలు తీర్చడానికి సమర్థ వంతమైన మార్గాల గురించి 29 మే 1985 నాటి 1985/29 తీర్మానంలో, కౌన్సిల్ తన నలభై మొదటి సెషన్ తాత్కాలిక ఎజెండాలో 'అభివృద్ధి ప్రక్రియలో కుటుంబాలు' అనే అంశాన్ని చేర్చడానికి జనరల్ అసెంబ్లీని ఆహ్వానించింది. ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు, ప్రజాభిప్రాయం పట్ల నిర్దేశింపబడిన సమస్యలపై ప్రపంచ అవగాహనను అభివృద్ధి చేసే ప్రక్రియను ప్రారంభించాలని సెక్రటరీ జనరల్‌ను అభ్యర్థించడంతో అంతర్జాతీయ స్థాయిలో కుటుంబ వ్యవస్థకు గుర్తింపు లభించింది. దీంతో ప్రతి ఏటా మే 15న 'అంతర్జాతీయ కుటుంబాల దినోత్సవం' జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా మెరుగైన జీవన ప్రమాణాలు, సామాజిక పురోగతిని ఆశిస్తున్నప్పటికీ తల్లిదండ్రుల మధ్య ఏర్పడుతున్న భేదాభిప్రాయాలు కుటుంబ విచ్ఛిన్నతికి కారణమవుతున్నాయి. దీంతో బాల్యం చిగురుటాకులా వణికిపోతోంది.అమ్మానాన్నలు రోజూ దెబ్బలాడుకుంటూనే ఉంటారు. నాన్నకున్న దురలవాట్లు అందుకు కారణం. దీంతో పిల్లలు చదువు మీద దృష్టి నిలపలేకపోతున్నారు. ఒక్కోసారి ఆత్మహత్యా ప్రయత్నాలకు వెనుకాడటం లేదు. తల్లిదండ్రులు పోట్లాడుకునే సమయంలో తమ కదలికలను కన్నబిడ్డలు సునిశితంగా గమనిస్తున్నారని మరచిపోతున్నారు. కుటుంబంలో మనస్పర్థలు సాధారణమైనప్పటికీ, బడికి వెళ్లొచ్చిన పిల్లలకు చికాకు తెప్పించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అక్కడ ఎవరు గెలిచినా ఇద్దరి మధ్య చిన్నారులు నలిగిపోతున్నారు. సంసార జీవితంలో సర్దుకుపోలేక కొంతమంది దంపతులు విడిపోయేందుకు మొగ్గు చూపుతున్నారు. ఈ తరహా కేసులు ఏటా 20 శాతం మేరకు జరుగుతున్నాయి. ఆర్థిక స్వేచ్ఛతో తాము ఒంటరిగా జీవించగలమనే ధైర్యంతో విడాకులు పొందేందుకు సంసిద్ధులవుతున్నారు. వారి దాంపత్యానికి గుర్తుగా భూమ్మీదకు వచ్చిన కన్నబిడ్డలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారనే సున్నితమైన అంశాన్ని మరచిపోతున్నారు. తల్లిదండ్రుల్లో ఏ ఒక్కరి పెంపకంలో ఉండే పిల్లలైనా అభద్రతా భావంతో పెరుగుతున్నారు. ప్రేమ, ఆప్యాయతలకు దూరమైన వారు ఇతర ఆకర్షణలు, ప్రలోభాలకు గురవుతున్నారు. తల్లిదండ్రుల ఆదరణకు నోచుకోలేని చాలామంది పిల్లలు వీధులు, పాఠశాల గదుల్లో గొడవలు, రహదారులపై కొట్లాటలు, విందు, వినోదాల పేరిట తప్పటడుగులు, మాదకద్రవ్యాల వినియోగం నుంచి వీధి పోరాటాల వరకూ నిత్యం ఏదో ఒక వివాదంలో చిక్కుకుంటున్నారు.'అమ్మా%ౌ% నువ్వెక్కడున్నా త్వరగా రా. నువ్వు వెళ్లినప్పటి నుంచి నాన్న ఇటువైపు రాలేదు. మమ్మల్ని పట్టించుకోవడం లేదు' అంటూ చిన్నారుల ఆర్తనాదాలు తరచుగా ఎక్కడినుండో వినిపిస్తూనే ఉన్నాయి. తల్లి ఇల్లు వదిలివెళ్లిన రోజు నుంచి తండ్రి ఇంటికి రాకపోవడంతో బిక్కుబిక్కుమంటున్న పిల్లలు సభ్యసమాజంలో ఎంతోమంది కనిపిస్తున్నారు. 'అన్నం అడిగితే అమ్మ కొడుతోంది. వేళకు అన్నం పెట్టదు. ఒక్కోసారి నేను తింటుంటే పళ్లెం లాక్కొని విసిరేస్తుంది' అంటూ పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేస్తున్న పిల్లలు కూడా ఉంటున్నారు. పిల్లలపై మమకారం చూపించకపోవడానికి నాన్న చెడు అలవాట్లు తల్లి మనస్సు మారడానికి కారణమవుతోంది. మద్యానికి బానిసైన తండ్రులు కన్న కూతుర్ని అమ్మేస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అనారోగ్యం, దుర్భర దారిద్ర్యంతో తల్లి మరణించడంతో అమ్మలేని పిల్లల జీవితాలు తెగిన గాలిపటాలవుతున్నాయి. ఇక పెంపుడు తల్లిదండ్రులు పెడుతున్న హింసలు చెప్పనలవికానివి. ఏకంగా కన్నతండ్రి లైంగిక వేధింపులకు గురిచేశాడని ప్రముఖ నటి, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ తన బాల్యాన్ని గుర్తు చేసుకోగా, తండ్రి లైంగిక వేధింపులు భరించలేక, మంచం కింద దాక్కొన్న సందర్భాలున్నాయని ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతి మాలివాల్ కూడా తన చేదు అనుభవాన్ని వివరించడం వెనుక ఉత్తమ మహిళలుగా ఎదిగిన వారు ఎంతటి మానసిక క్షోభకు గురయ్యారో అర్థమవుతోంది. ఆలోచించే శక్తి, తెలివితేటలు ఉన్న మనుషులు తమ కడుపున పుట్టిన బిడ్డల్ని చంపి ఆత్మహత్య చేసుకుంటున్న ఘటనలు ఇటీవల పెరిగాయి.

కన్నవారి చేతుల్లో హత్యకు గురవుతున్న వారిలో ఐదేళ్లలోపు పిల్లలు ఎక్కువగా ఉంటున్నారని నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసెన్ అధ్యయనంలో తేలింది. ఆసియా, మధ్య ప్రాచ్యదేశాలలో ఇలాంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని నివేదిక స్పష్టం చేసింది. ఇటీవలి కాలంలో తెలుగు రాష్ట్రాల్లో కూడా ఇలాంటి ఘటనలు తరుచుగా చోటుచేసుకుంటున్నాయి. తల్లిదండ్రులు పిల్లలను తమ ఆస్తిగా భావిస్తుండడం వల్ల, వారిపై సర్వహక్కులు తమకే ఉన్నాయన్న మానసిక స్థితి తమ పిల్లలను చంపడానికి కారణమవుతోందని తరుణీ స్వచ్ఛంద సంస్థ పేర్కొంది. కన్నవారి ఆప్యాయత మధ్య పెరిగే బాల్యం ఆత్మవిశ్వాసంతో ఎదుగుతుందని తల్లిదండ్రులు తెలుసుకొని పిల్లలు ఒంటరితనానికి గురికాకుండా చూడాలి. తల్లిదండ్రుల గొడవల్లోంచి అధిగమించి బయటపడటం గురించి ఆలోచించే మానసిక స్థయిర్యాన్ని అందివ్వాలి. మానసికంగా, ఆర్థికంగా స్థిరపడటానికి ప్రయత్నించేలా తీర్చిదిద్ది, సమాజంలో నిలబడగలిగేందుకు గట్టి పునాదిని వేయాలి.

# ఉరిశిక్షలు అమానవీయమా?

ఒకవంక ఉరిశిక్షలు లేని వైపుగా ప్రపంచం ప్రయాణిస్తుండగా, రోజురోజుకు అత్యధికంగా దేశాలు చట్టపరంగా ఉరిశిక్షలను రద్దు చేయడమో, చట్టంలో ఉన్నప్పటికీ అమలు చేయకుండా ఉండటమో లేదా పరిమితంగా అమలు చేయడమో చేస్తుండగా, గత పదేళ్లలో అకస్మాత్తుగా రికార్డు స్థాయిలో ఉరిశిక్షల అమలు ఆందోళన కలిగిస్తున్నది. అయితే, అమలు చేస్తున్న దేశాల సంఖ్య తగ్గుతూ ఉండడంతో మరణశిక్షలు లేని ప్రపంచం త్వరలో సాధ్యం అనే అభిప్రాయం కలుగుతున్నది. 2015 తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉరిశిక్షలు అత్యధికంగా నమోదయ్యాయని, 2024 లో 15 దేశాలలో 1,500 మందికి పైగా మరణశిక్ష అమలు చేశారని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వార్షిక నివేదిక వెల్లడించింది. మరణశిక్షలు 2024 నివేదిక ప్రకారం, 2024లో 1,518 మరణశిక్షలు నమోదయ్యాయి. 2015 తర్వాత అత్యధిక సంఖ్య (కనీసం 1,634) మధ్యప్రాచ్యంలో నమోదయ్యాయి. అయితే, వరుసగా రెండవ సంవత్సరం, మరణశిక్షలను అమలు చేస్తున్న దేశాలు రికార్డు స్థాయిలో అత్యల్ప స్థాయి లో ఉన్నాయి. ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న చైనాలో ఉరి తీయబడినట్లు భావిస్తున్న వేలాది మంది వ్యక్తుల సంఖ్య లేదు, అలాగే ఉత్తర కొరియా, వియత్నాం కూడా మరణశిక్షను విస్తృతంగా ఆశ్రయిస్తున్నాయని తెలుస్తున్నది. పాలస్తీనా, సిరియాలో కొనసాగుతున్న సంక్షోభాల కారణంగా ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఒక సంఖ్యను నిర్ధారించలేకపోయింది. ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా దేశాలే మొత్తం మీద అమలులో ఉన్న మరణశిక్షల సంఖ్య పెరగడానికి కారణమయ్యాయి. మొత్తం మీద, ఈ మూడు దేశాలలో 1,380 మరణశిక్షలు అమలు అయ్యాయి. ఇరాక్ తన మరణశిక్షలను దాదాపు నాలుగు రెట్లు పెంచింది (కనీసం 16 నుండి 63కి). సౌదీ అరేబియా తన వార్షిక మరణశిక్షల సంఖ్యను రెట్టింపు చేసింది (172 నుండి కనీసం 345కు). ఇరాన్ గత సంవత్సరం కంటే 119 మందిని ఉరితీసింది (కనీసం 853 నుండి కనీసం 972లు). ఇవి తెలిసిన మొత్తం మరణశిక్షలలో 64%. 'మరణశిక్ష అనేది నేటి ప్రపంచంలో చోటులేని ఒక అసహ్యకరమైన నేరం. వేల కొద్దీ మరణశిక్షలకు కారణమని మేము విశ్వసించే కొన్ని దేశాలలో గోప్యత పరిశీలనను కప్పిపుచ్చుతూనే ఉన్నప్పటికీ, మరణశిక్షను నిలుపుకున్న రాష్ట్రాలు ఒక వివిక్త మైనారిటీ అని స్పష్టంగా తెలుస్తుంది. 2024లో కేవలం 15 దేశాలు మాత్రమే మరణశిక్షలను అమలు చేస్తున్నాయి. ఇది వరుసగా రెండవ సంవత్సరం రికార్డు స్థాయిలో అత్యల్ప సంఖ్య, ఇది ఈ క్రూరమైన, అమానవీయమైన, అవమానకరమైన శిక్షనుండి దూరంగా ఉండటానికి సంకేతం' అని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సెక్రటరీ జనరల్ ఆగ్నెస్ కల్లామర్డ్ తెలిపారు. 'గత సంవత్సరం మరణాల సంఖ్య గణనీయంగా పెరగడానికి ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా కారణమయ్యాయి. తెలిసిన మరణశిక్షలలో 91% కంటే ఎక్కువ అమలు చేశారు. మానవ హక్కులను ఉల్లంఘించాయి. మాదకద్రవ్యాల సంబంధిత, ఉగ్రవాద ఆరోపణల కోసం ప్రజల ప్రాణాలను నిర్దాక్షిణ్యంగా తీసుకున్నాయి. '2024లో అత్యధిక సంఖ్యలో మరణశిక్షలు అమలు చేసిన ఐదు దేశాలు చైనా, ఇరాన్, సౌదీ అరేబియా, ఇరాక్, యెమెన్.

మరణశిక్షను ఆయుధాలుగా ఉపయోగిస్తున్న అధికారులు 2024 అంతటా, ప్రజాభద్రతను మెరుగుపరుస్తుందని లేదా జనాభాలో భయాన్ని కలిగించడానికి తప్పుడు నెపం తో నాయకులు మరణశిక్షను ఆయుధాలుగా ఉపయోగిస్తున్నట్లు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ చూసింది. కరోనా మహమ్మారి ముగిసినప్పటి నుండి మరణశిక్షలలో స్థిరమైన పెరుగుదల ధోరణిని నమోదు చేస్తున్న అమెరికాలో 25 మందికి ఉరిశిక్ష విధించారు. 2023లో విధించిన 23 మందికన్నా ఒకరికి ఎక్కువ. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు ట్రంప్ 'హింసాత్మక రేపిస్టులు, హంతకులు, రాక్షసుల నుండి' ప్రజలను రక్షించడానికి మరణశిక్షను ఒక సాధనంగా పదేపదే ఉపయోగించారు. ఆయన అమానవీయ వ్యాఖ్యలు మరణశిక్ష నేరాలపై ప్రత్యేకమైన నిరోధక ప్రభావాన్ని కలిగి ఉందనే తప్పుడు కథనాన్ని ప్రోత్సహించాయి. మధ్యప్రాచ్య ప్రాంతంలోని కొన్ని దేశాలలో, మానవ హక్కుల రక్షకులు, అసమ్మతివాదులు, నిరసనకారులు, రాజకీయ ప్రత్యర్థులు, జాతి మైనారిటీలను నిశ్శబ్దం చేయడానికి మరణశిక్షలను ఉపయోగించారు. 'పాలకులను సవాలు చేయడానికి ధైర్యం చేసేవారు అత్యంత క్రూరమైన శిక్షలను ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఇరాన్, సౌదీ అరేబియాలో మాట్లాడేంత ధైర్యవంతులైన వారిని నిశ్శబ్దం చేయడానికి మరణశిక్షను ఉపయోగించారు' అని ఆగ్నెస్ కల్లామర్డ్ పేర్కొన్నారు. '2024లో, ఉమెన్ లైఫ్ ఫ్రీడమ్ తిరుగుబాటు సమయంలో ఇస్లామిక్ రిపబ్లిక్ స్థాపనను సవాలు చేసిన వ్యక్తులను శిక్షించడానికి ఇరాన్ మరణశిక్షను ఉపయోగించడంలో పట్టుదలతో ఉంది'.'గత సంవత్సరం వారిలో ఇద్దరు మానసిక వైకల్యం ఉన్న యువకుడితో సహా అన్యాయమైన విచారణలు, హింసతో కళంకితమైన 'ఒప్పుకోలు' తర్వాత తిరుగుబాటుకు సంబంధించి ఉరి తీయబడ్డారు. పాలకులు అధికారంపై తమ పట్టును బిగించుకోవడానికి ఎంత దూరం వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారో రుజువు చేసింది. 2011 నుండి 2013 మధ్య 'ప్రభుత్వ వ్యతిరేక' నిరసనలకు మద్దతు ఇచ్చిన దేశంలోని షియా మైనారిటీ జాతీయులను శిక్షించడానికి, రాజకీయ అసమ్మతిని నిశ్శబ్దం చేయడానికి సౌదీ అధికారులు మరణశిక్షను ఆయుధంగా ఉపయోగించడం కొనసాగించారు. ఆగస్టులో అల్-ఖైదాలో చేరడానికి సంబంధించిన ఉగ్రవాద సంబంధిత నేరాలకు అధికారులు అబ్దుల్ మజీద్ అల్-నిమ్‌ర్‌ను ఉరి తీశారు. ప్రారంభ కోర్టు పత్రాలు నిరసనలలో పాల్గొనడాన్ని సూచిస్తున్నప్పటికీ డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో మరణశిక్షలను తిరిగి అమలు చేయాలనే ఉద్దేశాన్ని ప్రకటించింది. బుర్కినా ఫాసో సైనిక అధికారులు సాధారణ నేరాలకు మరణ శిక్షను తిరిగి ప్రవేశపెట్టే ప్రణాళికలను ప్రకటించారు. 2024లో అమలు చేసిన ఉరిశిక్షలలో 40% కంటే ఎక్కువ మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు చట్టవిరుద్ధంగా అమలు చేశారు. అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం, ప్రమాణాల ప్రకారం, మరణశిక్షను 'అత్యంత తీవ్రమైన నేరాలకు' పరిమితం చేయాలి. మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్ష విధించడం ఈ పరిమితిని చేరుకోదు. 'చైనా, ఇరాన్, సౌదీ అరేబియా, సింగపూర్‌లలో మాదకద్రవ్యాల సంబంధిత ఉరిశిక్షలు ప్రబలంగా ఉన్నాయి. దీనికి ఎటువంటి నిర్ధారణ సాధ్యం కానప్పటికీ బహుశా వియత్నాం అనేక సందర్భాల్లో మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్ష విధించడం వెనుకబడిన నేపథ్యాల నుండి వచ్చిన వారిపై అసమాన ప్రభావాన్ని చూపుతుందని స్పష్టమైంది. అయితే మాదకద్రవ్యాల అక్రమ రవాణాను తగ్గించడంలో ఇది ఎటువంటి నిరూపితమైన ప్రభావాన్ని చూపలేదు' అని ఆగ్నెస్ తెలిపారు.

'మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్షను ప్రోత్సహించే నాయకులు అసమర్థమైన, చట్టవిరుద్ధమైన పరిష్కారాలను ప్రతిపాదిస్తున్నారు.మాల్దీవులు, నైజీరియా, టోంగా వంటి మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్షను ప్రవేశపెట్టాలని ఆలోచిస్తున్న దేశాలు, మానవ హక్కులను తమ మాదకద్రవ్య విధానాలలో కేంద్రంగా ఉంచడానికి వారిని ప్రోత్సహించాలి' అని సూచించారు. మరణశిక్షల సంఖ్య పెరిగినప్పటికీ, వాటిని అమలు చేసిన దేశాలు కేవలం 15 దేశాలు మాత్రమే. 113 దేశాలు పూర్తిగా రద్దు చేయగా, మొత్తం 145 దేశాలు చట్టంలో లేదా ఆచరణలో మరణశిక్షను రద్దు చేశాయి. 2024లో జింబాబ్వే సాధారణ నేరాలకు మరణశిక్షను రద్దు చేసే బిల్లుపై చట్టంగా సంతకం చేసింది. మొదటిసారిగా, ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలలో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మంది మరణశిక్ష వాడకంపై తాత్కాలిక నిషేధంపై పదవ జనరల్ అసెంబ్లీ తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు. మలేషియాలో మరణశిక్ష సంస్కరణలు కూడా ఉరిశిక్షకు గురయ్యే ప్రమాదం ఉన్న వ్యక్తుల సంఖ్యను 1,000 కంటే ఎక్కువ తగ్గించడానికి దారితీశాయి. ఇంకా అంతర్జాతీయంగా మరణశిక్షలు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం ప్రభావం చూపుతున్నది. జపాన్‌లో దాదాపు ఐదు దశాబ్దాలు మరణశిక్ష అనుభవించిన హకమడ ఇవావో సెప్టెంబర్ 2024లో నిర్దోషిగా విడుదలయ్యాడు. ఇది 2025 వరకు కొనసాగింది. మార్చిలో, విచారణలో తీవ్రమైన లోపాలు ఉన్నప్పటికీ అలబామాలో మరణశిక్ష విధించబడిన నల్లజాతి వ్యక్తి రాకీ మైయర్స్‌కు అతని కుటుంబం, న్యాయ బృందం, మాజీ జ్యూరీ, స్థానిక కార్యకర్తలు, అంతర్జాతీయ సమాజం నుండి వచ్చిన పిలుపుల మేరకు క్షమాభిక్ష ప్రసాదించబడింది. మరణశిక్షను అంతం చేయాలని ప్రచారం చేయడానికి ప్రజలు ప్రాధాన్యత ఇచ్చినప్పుడు, అది నిజంగా పని చేస్తుంది అని ఆగ్నెస్ కల్లామర్డ్ ఆశాభావం వ్యక్తం చేశారు. మరణశిక్షను ఆయుధంగా మార్చాలని నిర్ణయించుకున్న మైనారిటీ నాయకులు ఉన్నప్పటికీ, ఆటుపోట్లు మారుతున్నాయి. ప్రపంచం ఉరి నీడల నుండి విముక్తి పొందే వరకు ఇది సమయం మాత్రమే అంటూ అభిలాషను వ్యక్తం చేశారు.

# పీడిత జనబాంధవుడు జ్యోతిరావు ఫూలే



భారత జాతిపిత మోహన్ దాస్ గాంధీ కన్నా ముందే ''మహాత్మునిగా'''' భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ చే, “”గురువుగా” భావింప బడి, ప్రకటింప బడి, జన నీరాజనాలు అందుకున్న జ్యోతిరావు ఫూలే భారత ప్రప్రథమ సామాజిక తత్వవేత్త. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణచివేతకు గురవుతున్న ప్రజలకు ఆత్మస్థైర్యం అందించేందుకు, వారి హక్కుల కోసం, నిరంతరం అననుకూల పరిస్థితులలో పోరాటాలు చేసి సత్య ధర్మ శోధక మండలిని స్థాపించి, పలు సమస్యల పరిష్కారానికి కృషిచేసిన మహనీయుడు ఫూలే. సామాజిక తత్వవేత్తగా, ఉద్యమకారునిగా, సంస్కరణవాదిగా, సాంఘిక సేవా తత్పరునిగా, బాలికా విద్య ప్రోత్సాహకునిగా, మహిళా హక్కుల పరిరక్షకునిగా, కార్మిక పక్షపాతిగా, దీన జన బాంధవునిగా, లింగ వివక్షకు వ్యతిరేకిగా అణగదొక్కబడిన వర్గాల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారు ఫూలే. 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర ( బ్రిటిష్ ఇండియా)లో జన్మించిన ఫూలే. తండ్రి గోవిందరావు పీష్వాల కాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల వారికి ఫూలే అని పేరు వచ్చింది. చిన్నతనంలో చదువు మానేసి, తిరిగి పుణేలో 1941లో క్రైస్తవ ముస్లిం మిత్రుల సహకారంతో , స్కాటిష్ మిషన్ లో చేరి విద్యాభ్యాసం కొనసాగించారు. పుస్తకపఠనం పై మక్కువ ఎక్కువ చూపారు. చదువుకునే సమయాన 1948లో బ్రాహ్మణ స్నేహితుని వివాహానికి హాజరైన సందర్భంగా బిసి “మాలి” కులానికి చెందిన ఫూలే కుల వివక్ష కు లోనై తీవ్ర మానసిక వ్యథ చెందారు. సదాశివ బిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణ మిత్ర పరిచయం, సాన్నిహిత్యం, “థా మస్” రచన మానవ హక్కుల ప్రభావం, ఆయనపై ఎంతగానో ప్రభావం చూపింది. కులం, వర్గం, ప్రాంతం, లింగాది, వివక్షతలకు అవిద్యే కారణమని భావించి, తన భార్య సావిత్రిని బడికి పంపా రాయన. 1848 ఆగస్టులో బాలికల పాఠశాలను 51ь52 లో మరో రెండు పాఠశాలలను ఆదర్శ దంపతులు స్థాపించారు. 1853లో దేశంలోనే మొదటిదిగా ఫూలే వితంతువుల అనాథ శిశువుల కోసం సేవా సదనం స్థాపించారు. శ్రామిక ప్రజల కోసం 1855లో 'రాత్రి బడి'ని స్థాపించారు. 1864లో “బాలహత్య ప్రతిబంధక్ గృహ” గర్భస్రావ వ్యతిరేక కేంద్రాన్ని స్థాపించి, వితంతువులెట్కన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచారు. 1868లో తన ఇంటి దగ్గరున్న స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి కూడా అనుమతి ఇచ్చారు. బాల హత్య ప్రతిబంధక్ గృహలో జన్మించిన బ్రాహ్మణ వితంతు కుమారున్ని 1872 లో దత్తత స్వీకరించారు. తాను అనుభవించిన కుల వివక్ష ఇతరులకు అనుభవానికి రాకూడదని ఆకాంక్షించారు. సహ ధర్మ చారిణి సావిత్రి తో కలిసి 40 ఏళ్ల పాటు నిర్వహించిన సామాజిక ఉద్యమాలు, ఫూలే దంపతులకు పేద జనోద్ధారకులుగా సమాజంలో గుర్తింపు తెచ్చాయి. ఎక్కడ అన్యాయం, వివక్ష చోటు చేసుకుంటే, అక్కడ ఉద్యమం నడిపారు. అణగారిన వర్గాలకే కాదు, బాధితులైన అగ్రకుల వితంతు పునర్వివాహాలకు విశేష కృషి సలిపారు. బ్రాహ్మణ వితంతువులకు శిరో ముండనాలు చేయమని క్షురకులచే సమ్మెలు చేయించారు. 1871 లో సత్యశోధన పక్షాన దీనబంధు పత్రిక నడిపాడు. సహపంక్తి భోజనానికి సంసిద్ధత ప్రకటించారు. 1873 సెప్టెంబరు 24న సత్య శోధక సమాజాన్ని ఫూలే స్థాపించాడు. దేశంలోనే ఇది మొట్టమొదటి సంస్కరణోద్యమం. బొంబాయి నిర్మాణానికి తెలంగాణ నుండి వలస వెళ్ళి ఎదిగిన మున్నూరుకాపులే అధికం. బొంబాయిలో సత్యశోధక్ సమాజ్ శాఖ పుట్టింది సయాజీ నాగు మున్నూరుకాపు ఇంటిలోనే. ఫూలే సామాజిక సంస్కరణోద్యమానికి తుదిశ్వాస వరకు చేదోడు వాదోడై నిలిచిన జాయా కారాడీ లింగు తెలంగాణం కన్న మున్నూరు కాపు బిడ్డ. కారాడి లింగు తండ్రి జాయా ఎల్లప్పలింగు ముంబైలో భవన నిర్మాణ కాంట్రాక్టరు. ఫూలే కొంతకాలం భవన నిర్మాణ కాంట్రాక్టరుగా పనిచేశారు. అప్పుడే ఆయనకు ముంబై తెలుగు ప్రజల పితామహునిగా ప్రసిద్ధులైన కాంట్రాక్టరు రామయ్య వెంకయ్య అయ్యవారితో పరిచయమైంది. వెంకయ్య ఫూలేను ముంబైకి ఆహ్వానించి, తోటి కాంట్రాక్టర్లతో కలిసి సత్యశోధక సమాజాన్ని విస్తరింప జేయడానికి, పాఠశాలలను ఏర్పాటుచేసి నడపడానికి ఆర్థిక, హార్దిక సహాయాలను అందించారు. సత్యశోధక సమాజానికి తెలుగువారి విరాళాలే ప్రధాన ఆర్థిక వనరుగా ఉండేవి. వెంకయ్య ఇల్లే అనాథ బాలల ఆశ్రమంగా ఉండేది. వారిని గొప్ప విద్యా వంతులుగా, సత్యశోధకులుగా చేసిన ఘనత వెంకయ్యదే. ఫూలే ప్రసిద్ధ గ్రంథం “గులాంగిరి” పుస్తక ప్రచురణ 1873లో వెంకయ్యనే ప్రచురించారు. 1882లో హంటర్ కమిషన్‌కు' శూద్రాతి శూద్రులకు చదువు చెప్పించాల్సిన అవసరం ఉందని నివేదికలిచ్చి, అస్పృశ్యుల కోసం బ్రిటిష్ వారిచే పాఠశాలల్ని ఏర్పాటు చేయించారు. 83 లో కల్టివేటర్ విప్ కార్డ్ ( సేద్య గాడిపై చర్నాకోల) ముప్పై మూడు వ్యాసాల పుస్తకాన్ని సార్వజనిక సత్య ధర్మ పేరున ప్రచురించారు. బ్రాహ్మణేతరులచే జరిపించిన కులాంతర వివాహాలు చెల్లవని బ్రాహ్మణులు తీర్మానాలు చేస్తే, సత్యశోధన మండలి ద్వారా కోర్టుకు వెళ్లారు. 1990లో కోర్టు ఫూలే వాదనను సమర్థించింది. తద్వారా ఫూలే అమితానందం చెందారు. ఆయన వ్రాసిన 33 ఆర్టికల్స్ గల “సార్వజనిక్ సత్యధర్మ” పుస్తకంలో కుటుంబ సృష్టి నియమాల గురించి వివరిస్తూ ప్రపంచం మొత్తాన్ని ఒక కుటుంబంగా వ్యక్తీకరించారు.

సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ ఫూలే తన గురువు అని డా బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు. ఫూలేకు కేవలం కుల వ్యవస్థ వ్యతిరేకతే కాదు, సామ్రాజ్యవాద వ్యతిరేకత, కార్మికవర్గ, రైతాంగ పక్షంగా పోరాడే అవగాహన, కార్యాచరణ ఉన్నాయి. అనారోగ్యానికి గురై పడకకే పరిమితం అయిన సమయాన, తాను మృతి చెందాక, ఎవరు ఏ బాధ్యతలు స్వీకరించాలో వివరించి సామాజిక ఉద్యమాలు, విస్తరింపచేసి, ప్రగతి మార్గంలో ప్రజలను తీసుకెళ్లాలని నొక్కి చెప్పి, తన ఆదర్శాలను కొనసాగించాలని హితవు పలికి 63వ ఏట 1890 నవంబర్ 28న గురువారం రాత్రి ప్రార్థనా గీతాల మధ్య దీర్ఘ నిద్రకు మహాత్మ ఫూలే ఉపక్రమించారు. భారతావనిలో గొప్ప సాంఘిక సంస్కర్తగా ఆచంద్ర తారార్కం మహాత్మ ఫూలే మిగిలి పోనున్నారు.

# పార్కిన్సన్ సర్వసాధారణ వ్యాధి

18వ శతాబ్దంలో జేమ్స్ పార్కిన్‌సన్ అనే ఆంగ్లవైద్యుడు ఒళ్ళు ఒణుకు వ్యాధి అనే పేరుతో మొదట దీన్ని నిర్వచించిన కారణంగా పార్కిన్సన్స్ వ్యాధి అంటారు. ఈ వ్యాధి వేదకాలం లోనే ప్రస్తావించ బడింది. ఆయుర్వేద సంహితలో అంటే ప్రాచీన భారతీయ వైద్యశాస్త్రంలో ఈ వ్యాధి, దాని లక్షణాలు, చికిత్స పేర్కొన బడ్డాయి. నాటి వైద్యశాస్త్ర నిపుణులు దీన్ని కంపవాత మన్నారు. 2500 సంవత్సరాలకు పూర్వమే నైజింగ్ అనే చైనా వైద్యశాస్త్రంలో దీని గురించిన ప్రస్తావన వుంది. కంపవాతం ఆయుర్వేద రీత్యా ఒక నరాల జబ్బు. ఈ వ్యాధి సోకిన మనిషి కదలికలో వ్యత్యాసం కనిపిస్తుంది. కూర్చొని, పడుకొని ఉన్నంతసేపూ బాగుంటాడు. కాని లేచి నిలబడి కదలబోతే శరీరం వణికి ఇటూ అటూ కదిలి పోతూ పడిపోతుంటాడు.పార్కిన్సన్ వ్యాధిని ఇప్పటికీ కారణం తెలియని వ్యాధిగానే పరిగణిస్తున్నారు. జన్యుపరంగా, పర్యావరణ కారణాలవల్ల ఈ వ్యాధి వస్తుంది. పర్యావరణ కాలుష్యం విషపదార్థాలు, ఎరువులు, డ్రగ్స్ (యాంటీ సైకోటిక్, వాంతి వచ్చే మందులు) తయారీ, తరచుగా తలనొప్పి తదితర కారణాలతో పార్కిన్సన్ వ్యాధి ముడిపడి ఉంది. మెదడులో ఉత్పన్నమయ్యే డోపమైన్ కణాలు తగ్గిన పక్షంలో ఈ వ్యాధి వచ్చినట్టు నిర్ధారణ చేసుకోవచ్చు. ప్రొటీనోపతి (ప్రోటీన్లకు సంబంధించిన రుగ్మత) వల్ల పార్కిన్సన్ వ్యాధివచ్చే అవకాశముంది. పార్కిన్సన్ వ్యాధి సర్వసాధారణ వ్యాధి. ఇది సమాజంలో ప్రబలంగా ఉంది. 60 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు ఇది వస్తుంది. దీన్ని వృద్ధాప్యంలో వచ్చే అంగవైకల్య వ్యాధిగా పరిగణిస్తారు. “వణుకుడు రోగం” లేక “పార్కిన్సన్స్ వ్యాధి” నాడీ కణాలను (నరాల కణాలను) దెబ్బ తీయడం ద్వారా ప్రగతిశీల మెదడు దెబ్బకు దారితీస్తుంది. 'డోపమైన్' అని పలవబడే న్యూరోట్రాన్స్మిటర్ ద్వారా మెదడు అంతటా సంకేతాలు ప్రసరించే బాధ్యత ఈ నాడీ కణాలదే. సాధారణ పరిస్థితులలో, మృదువైన, సమతుల్య కండరాల సమన్వయాన్ని డోపమైన్ సహాయంతో సాధించవచ్చు. ఈ డోపామైన్ అనే ఈ న్యూరోట్రాన్స్మిటర్ లేకపోవడం మూలంగానే “పార్కిన్సన్స్ వ్యాధి” లేక వణుకుడు రోగం మనుషుల్లో సంభవిస్తుంది. పార్కిన్సన్స్ వ్యాధి యొక్క ప్రారంభ మరియు అత్యంత సాధారణ లక్షణాలు శరీరంలోని అవయవాల్లోని ఏదో ఒక భాగంలో... చేతులు లేదా కాళ్ళు లేదా దవడ లోనైనా, వణుకుడు రావడం. చేయి విశ్రాంతి దశలో ఉన్నప్పుడు ప్రకంపన లేదా వణుకు సాధారణంగా గుర్తించ బడుతుంది, సాధారణంగా చూపుడు వేలుకు వ్యతిరేకంగా బొటనవేలు యొక్క కదలికను చూడవచ్చు. దీని రెండవ లక్షణం సాధారణంగా కండరాల పెడసరం లేదా కండరాలు బిగదీయడం. మనిషి స్వేచ్ఛా చలన వలయాల్ని కుంటుపరుస్తూ (పరిమితం చేస్తూ) అనియంత్రితమైన కండరాల పెడసరం లేక కండరాలు పట్టేయడ మనేది వణుకుడు వ్యాధి లక్షణం. వ్యాధికి గురైన వ్యక్తులు చేపట్టిన ఏదైనా పనియొక్క వేగంలో క్రమమైన తగ్గుదలను చూపుతారు. స్నానం లేదా తినడం వంటి సాధారణ కార్యకలాపాల్ని పూర్తి చేయడంలో కూడా వీళ్ళు అసాధారణంగా ఎక్కువసేపు తీసుకోవాల్సి వస్తుంది. సాపేక్షంగా అరుదుగా ఉండే లక్షణాలలో భయము, చొంగ కార్చడం, చర్మ సమస్యలు, మూత్ర సమస్యలు, లైంగిక అసమర్థత ఉంటాయి. వ్యాధి బాధితుడి వణుకుడు గణనీయంగా సదరు వ్యక్తి మాటల్ని మరియు చేతివ్రాతను దెబ్బ తీస్తుంది. వణుకుడు రోగానికి సంభావ్య కారణాలను గుర్తించడానికి పరిశోధన కొనసాగుతున్నప్పటికీ, అదిప్పటికీ తెలియదు. జన్యు కారకాలు మరియు కొన్ని పర్యావరణ పరిస్థితుల్ని వణుకుడు జబ్బుకు ప్రమాద కారకాలుగా భావిస్తారు.పార్కిన్సన్స్ వ్యాధిని అభివృద్ధి చేయడంలో జన్యు పరివర్తనలు ప్రమాద కారకంగా గుర్తించ బడ్డాయి, యాంటిసైకోటిక్ ఔషధాలను సేవించే వ్యక్తులు లేదా మెదడు అనారోగ్యంతో బాధపడుతున్న వారిలో లేదా గతంలో స్ట్రోక్ లకు గురై బాధపడుతున్న వ్యక్తులకు వణుకుడు రోగం సంభవించ వచ్చునని భావించ బడుతోంది. పరిస్థితిని నిర్ధారించడానికి నిర్దిష్ట రక్తం లేదా ప్రయోగశాల పరిశోధన లేనందున పార్కిన్సన్స్ వ్యాధి నిర్ధారణను గందరగోళంగా చెప్పవచ్చు. అంతే కాకుండా, లక్షణాలు తరచూ కీళ్ళ అసాధారణతలు లేదా విటమిన్ లోపాల వంటి ఇతర రుగ్మతలను అనుకరిస్తాయి.ఒక అర్హత కలిగిన న్యూరాలజిస్ట్ తో సలహా, సంప్రదింపులు తీసుకోవాలి. ఈ న్యూరాలజిస్ట్ కొంతకాలం పాటు లక్షణాలను పరిశీలించి, వ్యాధి పురోగతిని ఆపడమే లేక నియంత్రించడమో చేయగలరు. చికిత్సకు సంబంధించినంత వరకు, 'డోపమైన్' లోప పరిస్థితికి వివిధ రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. ఈ మందులు వ్యాధికి గురైన మెదడు బాగాలను ప్రేరేపించడం ద్వారా పని చేస్తాయి. అయితే, దీర్ఘకాలిక దశలో, ఈ మందులు దుష్ప్రభావాలను చూపుతాయి.మందులు వ్యాధి లక్షణాలను నియంత్రించ లేకుంటే, శస్త్రచికిత్స అవసరం కావచ్చు. మెదడును ప్రేరేపించటానికి ఎలక్ట్రోడ్లు ఉపయోగించడం ఇందులో జరుగుతుంది, ఇలా చేయడం ద్వారా వణుకుడ్ని ప్రేరేపించడానికి దారితీసే ప్రేరణల్ని అడ్డుకోవడం జరుగుతుంది. పార్కిన్సన్స్ వ్యాధి ఒక ప్రగతిశీల రుగ్మత. ఈ రుగ్మతకు ఖచ్చితమైన నివారణ లేదు. మానసిక ఆరోగ్యాన్ని, శారీరక చర్యల్ని చేపట్టే సామర్థ్యాన్ని కాపాడు కోవడమే ఈ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తుల దీర్ఘకాలిక లక్ష్యాలుగా ఉండాలి.

## రాయుడుపాలెంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమం



సత్తుపల్లి ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) వేంసూరు మండల పరిధిలోని రాయుడుపాలెం లో సిడిపిఓ కనకదుర్గ ఆధ్వర్యంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ ఎంపీడీవో రాజారాం సిడిపిఓ కనకదుర్గ మాట్లాడుతూ నేటి సమాజంలో మగ సంతానం కు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నారని, సృష్టిలో ఆడ మగ సమానమని , ఆడపిల్లలు లేకపోతే సృష్టి మనుగడే ప్రశ్నార్థకంగా మిగిలిపోతుందని పేర్కొన్నారు, ఆడపిల్లలను చక్కగా చదివిస్తే ఉద్యోగాల్లో స్థిరపడతారని,
అందుకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పిహెచ్సి డాక్టర్ ఇందుప్రియ డాక్టర్ ఫాతిమా ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత రాణి అంగన్వాడి టీచర్లు నాగలక్ష్మి పద్మ రమాదేవి రాధా రాణి సత్యావతి నాగేంద్ర పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి.

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

పరకాల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో 44 మంది లబ్ధిదారులకు 44 లక్షల 5104 విలువ గల కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు మరియు 47 మంది లబ్ధిదారులకు 12 లక్షల 44500 వేల రూ విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ, అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్




ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ను 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచామని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతీ పేదవారికి సంక్షేమ పథకాలు అందజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలు చేస్తున్నామని, పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ పని చేస్తోందని, ఇది పేదల ప్రభుత్వమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోస, సన్న వడ్లకు 500 బోనస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

## ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం..



పరకాల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): శాయంపేట మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెండు కుటుంబాలకు గుజ్జుల నర్సింగ రావు, అసోల సుధాకర్ అనారోగ్య కారణాలతో మరణించగా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షులు గుజ్జుల రాజు మాట్లాడుతూ.. కుటుంబానికి 5000 చొప్పున రెండు కుటుంబాలకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆరే సంక్షేమ సంఘం నాయకులు వజ్జీర్ శంకరరావు, ఎడ్ల బాబురావు, కాత్మండి రాజేశ్వరరావు, గుజ్జుల రవీందర్, కుడతాల రాజేందర్, లడే రాజ్ కుమార్, మురాల కిషన్ రావు, లక్ష్మణ్ రావు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన నూనె కుమార్



కొండపాక (వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని దుద్దెడ గ్రామానికి చెందిన జక్కుల మమత 13,500, కురాటి లావణ్య 9500, సంగు రమణ 17,500 లకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ గురువారం రోజు పార్టీ కార్యాలయంలో అందిస్తూ వీరికి ఆర్థికంగా తోడ్పడే విషయంలో చెక్కులు మంజూరు కావడానికి సహాయం చేసిన ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డికి, మాజీ మంత్రి హరీష్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూనిరుపేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడి ఆర్థికపరమైన ఇబ్బందుల్లో ఉండి ఆసుపత్రిలో వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉంటే ఎల్ఓసి ద్వారా గాని, చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన తర్వాత సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.
పేద ప్రజల కష్టాలు తెలిసిన మాజీ సీఎం కేసీఆర్ దూరదృష్టి వల్లే ఇలాంటి సహాయ సహకారాలు పొందుతున్నారు మన పేద ప్రజలు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎస్టి సెల్ అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, యువజన విభాగం నాయకులు గుర్రాల రాజు యాదవ్, ఆరెళ్ళ అఖిల్ గౌడ్, గాధగోని రాకేష్ గౌడ్, చిక్కుడు సాయి ముదిరాజ్, జక్కుల బాలు యాదవ్, కురాటి రాజు యాదవ్, సంగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బిజెపి అధికారం దిశగా అడుగులు వేయాలి



అలంపూర్ ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతాపార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో అయిజ పట్టణ కార్యవర్గ సమావేశాన్ని, 66 పోలింగ్ బూత్ (భరత్ నగర్) లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఇన్చార్జిగా కే.కే రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని సంస్థగతంగా ప్రతి బూత్ స్థాయి నుండి బలోపేతం చేసుకుంటూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, ప్రతి ఇంటింటికి తీసుకుని వెళ్లి, ప్రతి ఓటర్ల చైతన్యవంతులుగా తయారు చేస్తూ, పోలింగ్ బూత్ కమిటీలను పటిష్టం చేస్తూ, వివిధ మోర్చా కమిటీలను వేసుకొని, భారతీయ జనతాపార్టీ దేశవ్యాప్తంగా చేస్తున్న అభివృద్ధిని ప్రతి ఇంటికి తెలియజేయాలని అన్నారు. పట్టణ అధ్యక్షులు భగత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే సంస్థ గత ఎన్నికల్లో పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చేలా కృషి చేయాలని, సార్వత్రిక ఎన్నికల్లో కూడా తెలంగాణ లో భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం అధికారం వచ్చే విధంగా ప్రణాళికను తయారు చేసుకొని, ప్రతి కార్యకర్త పనిచేయాలని, బూత్ స్థాయి అధ్యక్షుల నుండి ఆపై స్థాయి నాయకులందరూ కలిసికట్టుగా పని చేసి, పార్టీని బలోపితం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్సేన్ రావు, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బీజేవైఎం ఉపాధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, బూత్ అధ్యక్షులు మను రెడ్డి, వీరేష్, నాయకులు లక్ష్మన్న, మహేష్, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం కొడుకు చలివేంద్రం ఏర్పాటు.

### చలివేంద్రమును ప్రారంభించిన ఎస్సై శివకృష్ణ.



పరకాల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): పరకాల మండలం అలియాబాద్ గ్రామంలో గురువారం రోజు మాజీ పోలీస్ అధికారి శాతరాశి సుధాకర్ రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు శాతరాశి సనత్ కుమార్ పటేల్ ఆధ్వర్యంలో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని పరకాల సబ్ ఇన్స్పెక్టర్ శివకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సనత్ కుమార్ మాట్లాడుతూ బాటసారుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ తాజా మాజీ సర్పంచ్ శాతరాశి రమాదేవి సుధాకర్ రావు, మాజీ ఉప సర్పంచ్ డ్యాగ శ్రీనివాసరావు, యూత్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణ జ్యువెలర్స్ పూర్ణాచారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు.

### ముఖ్య అతిథిగా గందె వెంకటేశ్వర్లు.

పరకాల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) :పరకాల పట్టణంలోని అంగడి బజార్లో పూర్ణ జ్యువెలర్స్ బెజ్జంకి పూర్ణ చారి తొమ్మిదో వార్డ్ మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పరకాల శ్రీ కుంకుమేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల వాస్తవ్యులు తొమ్మిదో వార్డు మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి పూర్ణ జువెలర్స్ ఆధ్వర్యంలో అంగడి బజార్ కూరగాయల మార్కెట్ గల్లీలో సొంత ఖర్చులతో మండుటెండలో ఎండాకాలం పరకాల వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలకు దాహార్తిని తీర్చే సదుద్దేశంతో చల్లటి నీటిని ప్రజలకు అందించాలని ప్రజలకు తన



వంతు సేవ చెయ్యాలనే సేవా దృక్పథంతో చలివేంద్రమును ప్రారంభించడం ఆనందదాయకమని మును ముందు మరెన్నో ప్రజా సేవా కార్యక్రమాలలో పాల్గొని ప్రజలకు తన వంతు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగ బండి జ్ఞానానందం , వెనిశెట్టి శ్యామ్ , పూలమాటి సదానందం నూక సురేష్ , కేశవ రెడ్డి , కానుగుల గోపి రాజు శివ రమేష్ , అభిలాష్ , వెంకటేశ్వర్లు , రామకృష్ణ , బాలకృష్ణ సూర్య ప్రకాష్ బిక్షపతి , సిద్దు , తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పేదోడి కడుపు నింపండి అంటూ ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన గోనె యువరాజు.

### స్కూల్ స్వీపర్ల వేతనాలు వెంటనే చెల్లించండి అంటూ ఆర్డీవో కి వినతి పత్రం అందజేసిన బి ఆర్ టి యు నాయకులు.

నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 10. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లకు 9 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని బి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి కి వినతి పత్రం అందజేసినారు. ఈ సందర్భంగా బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు మాట్లాడుతూ ఇంకా వారం రోజులు అయితే ప్రభుత్వ పాఠశాలలకు వేసవి సెలవులు ఇస్తున్నారని అయినా నేటికీ కార్మికులకు జీతాలు అందకపోవడం దారుణమని అన్నారు. చాలీచాలని వేతనంతో పనిచేస్తూ కుటుంబ భారాన్ని మోస్తున్న సమయానికి వేతనాలు అందక కార్మిక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని అన్ని జిల్లాల్లో



వేతనాలు చెల్లించిన కేవలం వరంగల్ జిల్లాలో ఉన్న కార్మికులకు రాకపోవడం విద్య అధికారులు జిల్లా కలెక్టర్ ల మధ్య సమన్వయ లోపం వల్ల జాప్యం జరుగుతుందని వెంటనే విద్య ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి కార్మికులకు వేతనాలు వచ్చే విధంగా చూడాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనే యువరాజు తెలిపారు. లేని యెడల ఈ సమస్యను త్వరలోనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు జిల్లా నాయకులు కొల్లూరి లక్ష్మీనారాయణ, నాయకులు గొర్రె విజయ, రమాదేవి, లక్ష్మి, మౌనిక, రజిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులుగా జన్ను స్వామి ఏకగ్రీవ ఎన్నిక



వరంగల్, ఏప్రిల్ 10(వుదయం జిల్లా ప్రతినిధి) : ఇండియన్ జర్నలిస్టు యూనియన్ వరంగల్ జిల్లా శాఖ ఉపాధ్యక్షులుగా జన్ను స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం పరపతి సంఘం కార్యాలయంలో ప్రతిష్టత్మకంగా నిర్వహించిన ఎన్నికలలో జన్ను స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జర్నలిస్టు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఇండియన్ జర్నలిస్టు కు సుదీర్ఘ చరిత్ర ఉందని త్వరలో ఏడు దశాబ్దాల వేడుకలు నిర్వహించ నున్న తరుణంలోబుధవారం నిర్వహించిన ఎన్నికలలో జన్ను స్వామి రెండవసారి ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడం శుభ పరిణామమని పలువురు జర్నలిస్టు సంఘాల నాయకులు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి!

### – హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ, ఏప్రిల్ 10(వుదయం జిల్లా ప్రతినిధి) : జిల్లాలో పలుచోట్ల ప్రారంభం కాని ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెండు మూడు రోజుల్లో గా ప్రారంభించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు ప్రారంభమైన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, కొనుగోలు కేంద్రాల వద్ద చేసిన ఏర్పాట్లు, తదితర అంశాలను గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో అన్ని కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గన్ని సంచుల కొరత, ధాన్యం తరలింపులో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.


## కామ్రేడ్ ముక్తార్ పాషా జీవితం కార్మిక ఉద్యమానికి అంకితం

### ఏప్రిల్ 15 న బయ్యారం లో కా!ముక్తార్ పాషా స్థూపవిష్కరణ, బహిరంగ సభ ను జయప్రదం చేయలని కొత్తగూడలో పోస్టర్ ఆవిష్కరణ



కొత్తగూడ ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి ):సిపిఐ(ఎం.ఎల్ )న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఇఫ్ట్ జాతీయ ప్రధాన కార్యదర్శి, అమరుడు కా,ముక్తార్ పాషాన్న స్థూపవిష్కరణ ఏప్రిల్ 15 న బయ్యారం మండలం కొత్తపేట లో, మరియు బయ్యారం లోజరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలనీ కోరుతూ స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పాలడుగు కృష్ణ స్మారక భవనం ముందు వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్ )న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ నాయకులు బూర్కా బుచ్చి రాములు మాట్లాడుతూ కా,,పాషాన్న జీవితం మొత్తం కార్మికుల హక్కుల కోసం పోరాటం చేశాడని, కార్మికుల ని ఐక్య%శీ% చేసి సంఘాలు ఏర్పాటు చేశాడాని, పెంకు కార్మికులు, టెక్ టైల్స్ కార్మికుల్ని ఏకం చేసి జీతాలని పెంచుటకు సమ్మెలు నిర్వహించాడని, కా,,పాషాన్న కరోనా తో బాధపడుతూ మరణించాడని, కా!పాషాన్న మరణం కార్మిక ఉద్యమానికి తీరని లోటు అని, కా!పాషాన్న జ్ఞాపకార్థం కొత్త పేట లో ఏప్రిల్ 15 వ తేదీ న బయ్యారం మండలం లో కా,ముక్తార్ పాషా స్థూపకావిష్కరణ, బయ్యారం లో భారీ బహిరంగ సభ ని విజయవంతం చేయాలనీ,ఈ బహిరంగ సభలో న్యూడెమోక్రసీ కేంద్ర నాయకులు కా!సాధినేని వెంకటేశ్వర్లు, కా!మధు అన్న, కా!గోవర్ధన్, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, బండారు ఐలన్న, సంధ్య అక్క లు పాల్గొంని ప్రసంగిస్తారు, కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఐఎఫ్టియు, పి వై ఎల్, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు, యాదగిరి యుగంధర్, పసునూరి రాజమల్లు, మద్దెల వెంకటేష్, మంగన్న,రాయుడు, మద్దెల విజయ,సారయ్య బండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న రామాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో విశ్వవాసు సంవత్సర చైత్ర పౌర్ణమి సందర్భంగా ఈనెల 12న శనివారం నాడు ఉదయం10.30 గంటలకు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలునిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందడై వరదరాజన్ అయ్యంగార్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నాడు చైత్ర మాస పౌర్ణమి కావడంతో శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతాలు సామూహికంగా ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈమాసంలో విష్ణు ఆరాధన విశేష పుణ్య ఫలితం దక్కుతుందని అన్నారు. పాల్గొన్న భక్తులందరికీ గోత్రనామాలతో సంకల్పం చెప్పనున్నట్లు తెలిపారు. రామాలయ అన్న ప్రసాద కమిటీ వారిచే ఉచితంగా సామూహిక భోజనాలు మధ్యాహ్నం ఒంటిగంటకు ఉన్నట్లు తెలిపారు నిత్య విష్ణు సహస్ర పారాయణ కమిటీ సభ్యులు, సత్యసాయిసేవాసమితి, రామాలయ భజన మండలి, శ్రీరామ యూత్, రామాలయ మహిళా సభ్యులచే ప్రత్యేకంగా సామూహిక భజనలు ఉన్నాయన్నారు. ఈవ్రతాలలోభక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనిస్వామివారి కృపాకటాక్షాలు పొందాలని కోరారు. వివరాలకు 9440981253, 9440075238,
9492992056లలో సంప్రదించాలని ఆయన కోరారు.

## ఈ నెల16న ఉచిత కంటి చికిత్స శిబిరం..



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి)జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 16న బుధవారం నాడు ఉదయం 9నుండి 11గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102లో కంటి శిబిరం ఉదయం 9నుండి 11గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు, సాధారణ పరీక్షలు నిర్వహించి, అందులో అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకు పంపనున్నట్లు తెలిపారు. రోగులు ముందుగా బి.పి, షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డు, ఏదేని గుర్తింపు కార్డు అయన జిరాక్స్ కాపీ, ఫోన్ నెంబర్ ని తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు వివరాలకు 9440876556, 7386940480 లో సంప్రదించాలన్నారు.

# పెంచిన పెట్రోలు, డీజిల్,గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసహరించుకోవాలి

## బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు జంగిలి యాదగిరి



వెల్దండ ఏప్రిల్ 10 (వు దయం ప్రతినిధి) పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఇంధన ధరల పెంపు వలన దేశ పౌరుల జీవితాలు అతలాకుతలం అవుతున్నాయి అని బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి అన్నారు గురువారం ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయంగా క్రూడ్ ధరలు తగ్గినా దేశంలో ధరలను కేంద్రం పెంచుకుంటూ పోతుందన్నారు,ఎల్పీజీ సిలిండర్ ధర ?1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంటచేసుకునే పరిస్థితి వచ్చింది, కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్లు పండగ అయిపోగానే ధరలను పెంచడం పరిపాటిగా మారిందిన్నారు, మోడీ చెప్పిన “అచ్చే దిన్” అంటే ఈఎంఐలు కట్టలేక, ఇంధన బిల్లుల భారం భరించలేక ,పేదవారు,మిడిల్ క్లాస్ వారు సతమతమవడం, సిలిండర్ తెచ్చుకోవాలా, సరుకులు కొనుక్కోవాలా,అన్న సందిగ్ధంలో పేదలు ఉండిపోయారు,ఇంధన ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ఎక్సైజ్ సుంకాలను గణనీయంగా తగ్గించి దేశ ప్రజలల్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ క్రూడ్ ధరలకు అనుగుణంగా పారదర్శక ధరల విధానం అమలు చేయాలనీ కోరారు

# బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తొట్టి సత్యం మృతి పార్టీ కి తీరని లోటు

## -నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



కొత్తగూడ ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి ): పోగుల్లపెల్లి గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తొట్టి సత్యం మృతి పార్టీకి తీరని లోటని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.మండలంలోని పొగుల్లపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు తొట్టి సత్యం అనారోగ్యంతో మృతి చెందగా వారి భౌతిక ఖాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మాట్లాడుతూ తొట్టి సత్యం తెలంగాణ రాష్ట్రా సాధనలో కీలకంగా పని చేసాడని తెలంగాణ ఉద్యమాకారుడిగా , పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారని నేడు వారి మృతి పార్టీకి తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, మల్లయ్య మాజీ సర్పంచ్, భానోత్ వీరన్న, అజ్మీర రవి, మాజీ వడాల నాగేశ్వరరావు, ఎంపిటిసిలు బంగారు నారాయణ, ననుబోతుల స్వప్న లింగన్నయాదవ్,దానం నారాయణ, గుల్లపల్లి శీను , మండల్ నాయకులు కొనకంచి నాగమల్లేశ్వరరావు, నామోజు కనకాచారి, కావట్టి సతీష్ మల్లేష్ యాదవ్, కొలిపాక సదానందం, కత్తుల కుమారస్వామి, సంఘీ కుమారస్వామి ,భూక్య సంతోష్, నామోజు కనకాచారి గుంటుక యాకయ్య పల్లె శివ భైరబోయిన చిరంజీవి బోయిని భద్రయ్య ఆగబోయిన రాజయ్య మల్లేష్ యాదవ్ బండి లింగయ్య భైరబోయిన బుచ్చి రాములు బత్తుల ఉత్తరయ్య , పోతుగంటి రామాచారి, వేణు వంక కొమ్మాలు, బోళ్ల యాకయ్య , మండల నాయకులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట భోజనం చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.



పరకాల ఏప్రిల్ (వుదయం ప్రతినిధ): పేదరికం ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల మండలం పోచారం గ్రామంలో కోడెపాక సంపత్ రాణి గారిల లబ్ధిదారుని ఇంట్లో అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా వాటిని చాలామంది లబ్ధిదారులు తినేందుకు విముఖత చూపుతూ ఇతరులకు విక్రయించేవారని, తినేందుకు సన్నబియ్యం మార్కెట్లో కొనుక్కుని తిరేవారన్నారు. ప్రభుత్వంపై భారం పడుతున్నా పేద సామాన్య ప్రజలు కడుపునిండా తినేందుకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు.రాష్ట్రంలోని ప్రజలు సన్నబియ్యం తీసుకుని సంతోషంగా ఉన్నారని ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారన్నారు.సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి పేద కుటుంబం నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పేద బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక భారాన్ని తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా,పోషక ఆహారాన్ని సమృద్ధిగా అందుకునేలా పథకం రూపొందించబడిందన్నారు. సన్న బియ్యం పంపిణీ వ్యవస్థలో ఇలాంటి అక్రమలను సహించేది లేదన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు ఎమ్మార్వో ఎంపీడీవో పరకాల సిఐ ఏఎంసీ చైర్మన్ వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# బాయర్ కంపెనీ డికాల్బ్ 9217 మొక్కజొన్నతో అధిక దిగుబడి .

## సీసీమ్. శివేష్ కుమార్ రేడ్డి




పరకాల : ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి): బాయర్ కంపెనీ వారి డికాల్బ్ 9217 మొక్కజొన్న తో అధిక దిగుబడి సాధించవచ్చని సీసీమ్ శివేష్ కుమార్ రేడ్డి అన్నారు.రేగొండ మండలం రంగయ్య పల్లి గ్రామంలోని బండి నిరంజన్ వ్యవసాయ క్షేత్రం లో అధిక దిగుబడిని ఇచ్చే బాయర్ కంపెనీ వారి డికాల్బ్ 9217 మొక్కజొన్న ప్రదర్శన క్షేత్రాన్ని ఆయన పరిశీలించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శివేష్ కుమార్ రేడ్డి మాట్లాడుతూ..బాయర్ కంపెనీ మొక్కజొన్నతో అధిక వర్షాలకు తట్టుకొని కింద పడకుండా ఉంటుందని అంతేకాకుండా ఇతర రకాల మొక్కజొన్న క్షేత్రాలతో పోల్చుకుంటే ఈ రకం మొక్కజొన్న పంట పొడవాటి కంకులతో కంకి బెరడు నిండా గింజలతో ఎరుపు రంగు గింజలతో బరువు ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ రకం మొక్కజొన్న పంటకి తెగుళ్ళను తట్టుకునే శక్తి ఉందని వీట్లు తెగుల్ని తట్టుకొని రైతులకు అధిక దిగుబడిని అందించే బాయర్ 9217 మొక్కజొన్నరకం అందుబాటులో ఉన్న ఈ విత్తనాన్ని రైతులు వినియోగించుకోవాలని అన్నారు. ఇతర మొక్కజొన్న కంపెనీల రకాలతో పోలిస్తే ఇది మేలైనదని సన్నని బెండు, పొడవాటి కంకి కలిగి ఉండి, బెండు కొన వరకు గింజలు ఉండి, రైతులకు లాభసాటిగా ఉంటుందన్నారు. అలాగే రెండు రకాల వేరు వ్యవస్థల గురించి వివరించారు.కంపెనీ ప్రతినిధులు మండల కిరణ్ పిల్లల శివ సాయి రేవంత్ రేడ్డి అన్నారపు రవీందర్ రేడ్డి ఎంబడి పరమేష్ బయ్యా వెంకటేష్ సేఫ్టీ మేనేజర్ శ్రీనివాస్ వివిధ గ్రామాల నుండి 200మంది రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైల్వే గోడ నిర్మాణం ఆపివేయాలి: సిపిఎం



మధిర ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలోని ఆర్ వి కాంప్లెక్స్ వైపు నుండి తెలంగాణ తల్లి విగ్రహం వైపు ప్రయాణికులు వెళ్ళుటకు ఉన్న అవకాశాలను మూసివేస్తూ గోడ నిర్మించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా కాలంగా డిమాండ్ లో ఉన్న అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ఏర్పాటు, ఫ్లై ఓవర్ రిపేర్లు పూర్తికాకుండానే నడక మార్గాన్ని పూర్తిగా మూసివేయడం తీవ్ర అసౌకర్యాన్ని, నష్టాన్ని మధిర పట్టణ ప్రజలకు మిగల్చనుందన్నారు. మధిర పట్టణ అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మధిర పట్టణ ప్రజలదేనని అది పోరాటాల ద్వారానే సాధ్యమవుతుందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మందా సైదులు పట్టణ కార్యదర్శి పడకంటి మురళి అన్నారు. ఇప్పటికే మధిర పట్టణంలో సరైన రోడ్డు అవకాశాలు లేవు, మధిర మెయిన్ రోడ్ లో కొనుగోలు అమ్మకాలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. చాలాకాలంగా మెయిన్ రోడ్ వ్యాపారస్తులు జీరో బిజినెస్ తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి సమయంలో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగించే ఈ గోడ నిర్మాణం, వినియోగదారులను వ్యాపారస్తులను మరింత ఇబ్బందులకు గురిచేస్తుంది. అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలి. ఫ్లై ఓవర్ పై రిపేర్లు నెలల తరబడి కాకుండా వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు వడ్రానపు మధు, వ్యాపారస్తులు పాల్గొన్నారు

# అడవుల సంరక్షణ సామాజిక బాధ్యత....

## జిల్లా అటవీశాఖాధికారి క్రిష్ణగౌడ్....




చంద్రుగొండ, ఏప్రియల్ 10: ( వుదయం ప్రతినిధి ) అడవుల సంరక్షణ ప్రతి యొక్కరిది అని, సామాజిక బాధ్యతగా అడవులను సంరక్షించుకోవాలని జిల్లా అటవీశాఖాధికారి క్రిష్ణగౌడ్ అన్నారు. గురువారం చంద్రుగొండ అటవీశాఖ రేంజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... రాబోయే రోజుల్లో పర్యాటకరంగంపై అటవీశాఖ ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. కొత్తగా పోడుపేరుతో అడవుల్ని ధ్వంసం చేసిన, సహకరించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. భవిష్యత్ తరాల కోసం అడవుల్ని సంరక్షించుకుందామన్నారు.

కొత్తగా జంతువుల వేటాడిన, విద్యుతీగలతో వేటాడిన కఠినచర్యలుంటాయన్నారు. పర్యటకరంగం అభివృద్ధి చెందింతే ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.ఈ సమావేశంలో డివిజినల్ అటవీశాఖ అధికారి కొటేశ్వరరావు, రేంజర్ ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు...

# ఉపాధి హామీ కూలీలకు 100 రోజుల పని కల్పించాలి.

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే.

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్10 (వుదయం ప్రతినిధి): జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ఉపాధి కూలీలకు 100 రోజుల పని కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం కోయవాగు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం క్రింద జరుగుతున్న అభివృద్ధి ఫారం పాండ్ పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లాలో ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కొనసాగుతున్న పనులలో ఉపాధి కూలీలకు 100 రోజుల పని కల్పించాలని తెలిపారు. వేసవికాలం దృష్ట్యా అధిక ఉష్ణోగ్రత సమయంలో ఉదయం, సాయంత్రం వేళలలో పనులు చేపట్టాలని, పని ప్రదేశాలలో ఉపాధి కూలీలకు త్రాగునీరు, నీడ, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు సౌకర్యాలు కల్పించాలని, అత్యవసర వైద్యసేవల నిమిత్తం ప్రథమ చికిత్స కిట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఉపాధి కూలీలకు వేతన చెల్లింపులు సకాలంలో చేయాలని అధికారులకు సూచించారు. నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూత అందించి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని, జిల్లాలోని అర్హత గల అభ్యర్థులు ఈ నెల 14వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మండల కేంద్రాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకుని ప్రభుత్వం అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం చింతగూడ గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న నర్సరీ పనులను పరిశీలించారు. వేసవికాలం అయినందున సకాలంలో మొక్కలకు నీటిని అందించి సంరక్షణ చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## : మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్



మధిర ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి)యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ జహంగీర్ తెలిపారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మైనార్టీ ముఖ్య నాయకులు సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న షేక్ జహంగీర్,ఎండి ఫయాజ్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా మైనారిటీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కలిపించనున్నట్లు వారు తెలిపారు.అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ 14వ తేదీ 2025 లోపు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్పొరేషన్ల వారీగా పథకాల వివరాలు పోర్టల్లో పొందుపర్చబడినందున, దరఖాస్తుదారులు జాగ్రత్తగా పరిశీలించి తమ అర్హతకు అనుగుణంగా పథకాన్ని ఎంచుకోవాలన్నారు. 21-55 సంవత్సరాలు,వ్యవసాయ సంబంధిత పథకాలకు 21-60 సంవత్సరాలు వయస్సు పరిమితిగా ఉండగా,ఒక రేషన్ కార్డు కలిగిన కుటుంబంలో ఒక్కరికి మాత్రమే దరఖాస్తు చేసే అర్హత ఉంటుందని తెలిపారు.దరఖాస్తుదారులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఆదాయ ధృవీకరణ పత్రం,కుల ధృవీకరణ పత్రం,పాస్పోర్ట్ సైజు ఫోటో, దివ్యాంగుల కోసం సదరం, దరఖాస్తుదారుని మొబైల్ నంబర్ వంటి అవసరమైన ధృవపత్రాలు అవసరం ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ గౌసుద్దీన్, షేక్ జాకీర్ హుస్సేన్, నూర్ మొహమ్మద్,రబ్బాని, షేక్ గౌసుద్దీన్,జానీ,సుభాని,షేక్ మస్తాన్,ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధిని అందజేసిన ఎంపీ ఈటెల రాజేందర్...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు చొరవతో ఎంపి ఈటల రాజేందర్ సిఫార్సుతో 1వ డివిజన్ లోని హరితవనం కాలనీ నివాసి కనకమెడల కిషోర్ కుమార్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 50 వేల రూపాయలు మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలి

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధికార ప్రతినిధి ఆకుల లలిత



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి)ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలి అని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధికార ప్రతినిధి ఆకుల లలిత గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు తెలంగాణ ప్రభుత్వం హైద్రాబాద్ లో మే 7 నుండి 31తేది వరకు నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి (మిస్ వరల్డ్ ), పోటీలను రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు తెలంగాణ లో చాకలి ఐలమ్మ,మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమల, రంగవల్లి, స్వర్ణక్క, బెల్లి లలిత లాంటి వీరనారి మణులకు పుట్టినిలు అని ఎంతో పోరాట చరిత గల్ల తెలంగాణలో ఈ అందాల పోటీలను మహిళ లోకం అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ సంస్థల నుండి పెట్టుబడులకోసం తెలంగాణ ప్రభ్యత్వం ఆడవాళ్ళ అందాలను ఎరగా వేయడం శోచనీయం అన్నారు.మహిళలు నిత్యం అత్యాచార హత్యలకు బలవుతున్న తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి అందాల పోటీలు నిర్వహించడం తగదుఅని అన్నారు కనీస ఉపాధి కరువైన పేద మహిళలు కుటుంబాలను పోషించే బాధ్యత తీసుకుని రెస్టారెంట్లు మద్యం బార్లు లో రాత్రి పూట కూడా పని చెయ్యడానికి సిద్ధపడుతున్నారు. అలాంటి చోట్ల వారిపై అన్ని రకాలు వేదింపులు అత్యాచార హత్యలు జరుగుతున్నాయి. కూటికి లేని నిరుపేద మహిళల్లో కూడా అందం పట్ల శ్రద్ధను పెంచి వారీ చేత కాస్మోటిక్స్ పౌడర్లు మేకప్ సామాన్లు కొనిపించాలని చూస్తున్నారు అని పురుషుల శ్రమ మద్యం పాలైతే మహిళల శ్రమ సౌందర్య సరుకుల పాలు చేస్తారన్నరు అని ఆరోపించారు 140 దేశాలకు చెందిన మహిళలు మిస్ వరల్డ్ అందాల పోటీలలో పాల్గొన దానికి తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నారు అని. అంతర్జాతీయ స్థాయిలో జరిగే ఈ పోటీల వల్ల మన తెలంగాణ సంస్కృతి విధ్వంసం అయ్యే ప్రమాదం ఉన్నద అని టూరిజం పేరు మీద ఇక్కడ విచ్చల విడిగా మద్యం అమ్మకాలు జరుపుతారు వినోదాల పేరుతో హద్దు పద్దు లేకుండా పబ్బులు , క్లబ్బులు తెరిచి విష సంస్కృతిని పెంచుతూ యువతను పెడ దారి పట్టించే ప్రమాదం ఉన్నదని అన్నారు.మహిళలను అంగడి సరుకుగామార్చే వ్యాపార, వాణిజ్య లకు తోడు, ప్రభుత్వం సైతం మహిళల అందాల పై వ్యాపార ధోరణి అవలంభించడంసిగ్గుచేటు అన్నారు.చాకలి ఐలమ్మ పేరు యూనివర్సిటీకి మహాలక్ష్మి లాంటి పథకం మహిళలకు ప్రవేశపెట్టిన ప్రభుత్వం అందాల పోటీలకు అథిత్యం ఇవ్వడం మహిళల ఆత్మగౌలరవన్నీ కించపరచడమే అని అన్నారు.ప్రపంచ అందాల పోటీలను రద్దుచేయాలనీ తెలంగాణ ప్రజా ఫ్రంట్ డిమాండ్ చేస్తుందని అన్నారు.

# డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చర్యలకు వినతి

నారాయణఖేడ్, ఏప్రిల్10 (వుదయం ప్రతినిధి): ఉచిత అంబులెన్స్ వద్ద డబ్బులు వసూలు చేస్తున్న డ్రైవర్ల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండ్ డాక్టర్ అనిల్ కుమార్ కు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ దీనిపై విచారణ జరిపించాలని కోరారు.

కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అన్నారం గ్రామంలో భారీ వర్షం

పటాన్చెరు,ఏప్రిల్10 (వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మున్సిపాలిటీలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. మున్సిపాలిటీ పరిధిలోని, అన్నారం, బొంతపల్లి కమాన్, వీరన్న గూడెం, తదితర గ్రామాలలో గురువారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమంగా మారాయి. పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

# పాఠశాలలకు కంప్యూటర్లు అందజేసిన కలెక్టర్

సంగారెడ్డి, ఏప్రిల్10 (వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లను జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి గురువారం పంపిణీ చేశారు. పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ కంప్యూటర్ విద్యను అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, చౌటకూర్ పాఠశాల హెచ్ఎం అనురాధ పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొననున్న మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి) డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తోపాటు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొంటారని సూరారం గ్రామం తాజా మాజీ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి తెలిపారు గురువారం ఆయన వుదయం ప్రతినిధితో మాట్లాడుతూ మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో రావిచెట్టు వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ఈనెల 12వ తేదీన శనివారం అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు విగ్రహ ఆవిష్కరణ వేడుకల్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ భూపాలపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ జక్కు హర్షిని రాకేష్లు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు జయశంకర్ భూపాలపల్లి పెద్దపల్లి జిల్లాలోని అంబేద్కర్ అభిమానులు అంబేద్కర్ సంఘ నాయకులు కుల సంఘాల నాయకులు పార్టీలకు అతీతంగా నాయకులతోపాటు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## గురిజాల బీరన్న గుడి నూతన చైర్మన్ గా ఈర రాజ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక.



నర్సంపేట ఏప్రిల్10 (వుదయం ప్రతినిధి): నర్సంపేట మండలం గురిజాల గ్రామ బీరన్న గుడి ఆలయ కమిటీ నూతన చైర్మన్ గా ఈర రాజ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆలయ ప్రాంగణంలో వరంగల్ ఉమ్మడి జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ మమత ఈర రాజ్ కుమార్ ను బీరన్న గుడి చైర్మన్ ప్రమాణ స్వీకారం చేయించారు. రాజ్ కుమార్ తో పాటు డైరెక్టర్లుగా అల్లి అనిల్, డ్యాక కుమారస్వామి, బాలుక బాబు, కారు లక్ష్మీలను కూడా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా బీరన్న గుడి నూతన కమిటీ చైర్మన్ గా ఎన్నికైన ఈర రాజ్ కుమార్ మాట్లాడుతూ గుడి అభివృద్ధి కోసం, భక్తుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడతానని ఆయన హామీ ఇచ్చారు. చైర్మన్ గా ఎన్నిక కావడానికి సహకరించిన కుల బాంధవులకు, పెద్ద మనుషులు కంకల ఒనప్పా, అన్న రాజమల్లు, అల్లి అయిలయ్య, డ్యాక బిక్షపతి, కురుమ సంఘం అధ్యక్షులు డ్యాక శ్రీనివాస్, కమిటీ మెంబర్స్ మరియు బొట్టు పెద్ద మనుషులందరికి రాజ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో గుడి పూజారి అన్న మండల కుమారస్వామితో పాటు గ్రామ నాయకులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లానెక్సస్, 2024 ఆర్థిక సంవత్సరంలో గణనీయమైన ఆదాయ వృద్ధిని నమోదు చేసింది

**ముందస్తు మినహాయింపులు 2024లో 19.9% వృద్ధి సాధించి 614 మిలియన్ యూరోలకు చేరుకుంది**
**సంవత్సరానికి 5 శాతం తగ్గి 6.366 బిలియన్ యూరోల అమ్మకాలు నమోదయ్యాయి**
**188 మిలియన్ యూరోల బలమైన ఉచిత నగదు ప్రవాహం, నికర ఆర్థిక రుణం క్షీణిస్తూనే ఉంది**

ముంబై, ఏప్రిల్ 8, 2025 – 2024 ఆర్థిక సంవత్సరంలో కష్టతరమైన గ్లోబల్ ఆర్థిక పరిస్థితుల మధ్య కూడా, మరియు తన ఆదాయాలను గణనీయంగా మెరుగుపరచింది. మినహాయింపులకు ముందు 19.9 శాతం పెరిగి 614 మిలియన్ యూరోలకు చేరుకుంది, ఇది గత సంవత్సరం నమోదైన 512 మిలియన్ యూరోలతో పోలిస్తే గణనీయమైన వృద్ధి. దీని ద్వారా కంపెనీ 2025 జనవరి 20న విడుదల చేసిన ప్రాథమిక గణాంకాలను ధృవీకరిస్తోంది. ముఖ్యంగా, "ఫార్వర్డ్!" కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన అధిక సామర్థ్య వినియోగం వ్యయ నియంత్రణ చర్యలు ఆదాయాల పెరుగుదలకు కీలకంగా దోహదపడ్డాయి.

దాదాపు అన్ని వ్యాపార యూనిట్లు తమ అమ్మకాల పరిమాణాలను (వాల్యూమ్) పెంచుకున్నప్పటికీ, లానెక్సస్ గ్రూప్ మొత్త అమ్మకాలు 2023లో నమోదైన ఆ6.714 బిలియన్‌తో పోలిస్తే 2024లో 5.2 శాతం తగ్గి ఆ6.366 బిలియన్‌కి చేరుకున్నాయి. ఈ తగ్గుదలకి ప్రధాన కారణం ముడి పదార్థాలు మరియు శక్తి ఖర్చుల తగ్గుదల వల్ల అమ్మకాల ధరలు తగ్గినందు వల్ల జరిగింది. అయినప్పటికీ, కంపెనీ లాభదాయకతలో స్పష్టమైన మెరుగుదల కనపడింది %-% ఇబిఐటిడ్ఏ మార్జిన్ 2023లోని 7.6 శాతం నుండి 2024లో 9.6 శాతానికి పెరిగింది. "మేము ఆర్థిక భౌగోళిక రాజకీయ పరిస్థితుల నుంచి వచ్చిన ప్రతికూలతలను విజయవంతంగా ఎదుర్కొన్నాము. మా స్వంత వనరులపై ఆధారపడి ఆదాయాన్ని గణనీయంగా పెంచుకున్నాం %-% ఇది మా నిర్మాణాత్మక చర్యలు ప్రభావవంతంగా పనిచేస్తున్నాయని స్పష్టంగా చూపిస్తుంది. ఈ చర్యలు 2025లో కూడా తమ ప్రభావాన్ని చూపుతాయని మేము ఆశిస్తున్నాము. ప్రపంచవ్యాప్తంగా డిమాండ్‌లో విస్తృత స్థాయిలో రికవరీ కనిపించకపోయినప్పటికీ, వచ్చే సంవత్సరంలో మరింత వృద్ధిని సాధించగలమని మేము విశ్వసిస్తున్నాము," అని మిస్టర్. మాథియాస్ జాచెర్ట్, లానెక్సస్ %ూ+% బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ చైర్మన్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025 కోసం, ఆర్థిక మరియు భౌగోళిక రాజకీయ వాతావరణం సవాలుగా ఉంటుందని లానెక్సస్ ఆశిస్తోంది. ఏదేమైనా, "ఫార్వర్డ్!" కార్యాచరణ ప్రణాళిక యొక్క కొనసాగుతున్న ప్రభావాల కారణంగా, పూర్తి సంవత్సరానికి ఇబిఐటిడ్ఏ ముందస్తు మినహాయింపులలో పోర్ట్‌ఫోలియో-సర్దుబాటు పెరుగుదల 10 శాతం ఉంటుందని గ్రూప్ ఆశిస్తోంది. ఇది 600 మరియు 650 మిలియన్ల మధ్య ఇబిఐటిడ్ఏ ముందస్తు మినహాయింపులకు అనుగుణంగా

## రోశయ్య దశ దిన కర్మకు హాజరై నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



మధిర ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) మధిర మండలం మాటూరుపేట గ్రామ వాస్తవ్యులు మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య తండ్రి చిలువేరు రోశయ్య దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మదిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర%శీ% శెట్టి కిషోర్,మధిర మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఐలూరి సత్యనారాయణ రెడ్డి,శివాలయం మాజీ చైర్మన్ పాటిబండ్ల సత్యం బాబు, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, సైద ల్లిపురం మాజీ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, నెల్లూరు రవి, మాదాల రామారావు, పుతుంబాక కృష్ణ ప్రసాద్, చేబ్రోలు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## డిల్లీ పార్టీలతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు..

### రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే.. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..



పరకాల ఏప్రిల్10 (వుదయం ప్రతినిధి) నెల హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సందర్భంగా గురువారం ఆత్మకూరు మండలం అగ్రంపాడ్ గ్రామంలోని జి.ఆర్.ఎస్ గార్డెన్స్ లో ఆత్మకూరు మరియు దామెర మండలాల బిఆర్ఎస్ కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రజతోత్సవ మహాసభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం చల్లా ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ...25 ఏళ్ల రజతోత్సవ గులాబీ పండుగకు లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ నెల 27న ప్రతి గ్రామంలో ఒక పండుగలా జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి సభకు తరలిరావాలని తెలిపారు.పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త ఒక సైనిడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.పార్టీ కోసం కష్టపడే వారికి పార్టీ అండగా ఎల్లప్పుడూ ఉ ంటుందన్నారు.మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపైన ఉ ందన్నారు.రానున్న రోజుల్లో జరిగే స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలని కోరారు.బిఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి పార్టీకి మోసం చేసి పార్టీ మారినవారిని ఎట్టిపరిస్థితుల్లో తీసుకునేది లేదు.ఇప్పుడున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువతను రాజకీయాల్లో ప్రోత్సహించాలి.అధికార పార్టీ నాయకులకు,పోలీసుల అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. భారత దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు చేసి పారదర్శకంగా ప్రజలకు అందచేసిన ఘనత కేసీఆర్ గారిది.కేసీఆర్ గారు చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెస్తే నేడు కాంగ్రెస్ నాయకులు అనుభవిస్తున్న పదవులు కేసీఆర్ వల్ల వచ్చినవి కాదా..కేసీఆర్,కేటీఆర్ గార్ల సహకారంతో దేశానికే తలమానికంగా నేడు నిలిచిన కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమను స్థాపించుకున్నాం.నేడు అందులో పనిచేస్తున్న పేద కార్మికులను తొలగించి కాంగ్రెస్ కార్యకర్తలకు పెడుతున్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్ల రాష్ట్ర ప్రజలు,రైతులు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభతో కాంగ్రెస్ పతనం ఖాయం.ఆ సభ పేరు వింటేనే ఇతర పార్టీలకు వణుకు పడుతున్నది.అందుకే అధికారంలో ఉన్న కాంగ్రెస్ మీటింగ్ జరగనివ్వద్దని కుట్రలు చేస్తున్నది.ఎవరెన్ని కుట్రలు చేసిన సభ నిర్వహణను ఆపలేరు..తెలంగాణ దళం..తెలంగాణ గళం..తెలంగాణ బలం..బలగం బిఆర్ఎస్ పార్టీ ఒక్కటే.అందుకే రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మరియు దామెర మండలాల మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ వ ం ం డ ల % ఉ % గ్రా వ ం నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల బలోపేతానికి చర్యలు చేపట్టాలి

**– జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**



హనుమకొండ, ఏప్రిల్ 10(వుదయం జిల్లా ప్రతినిధి) : జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి, నూతన సహకార సంఘాల ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతం, నూతన సంఘాల ఏర్పాటు సంబంధించిన అంశాలపై నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి, సహకార,వ్యవసాయ, పౌర సరఫరాలు, మత్స్య, మార్కెటింగ్, పశుసంవర్ధక మరియు డెయిరీ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. హనుమకొండ జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, కొత్తగా ఏర్పాటుకు వచ్చిన ప్రతిపాదనలు జిల్లా సహకార అధికారి బి.సంజీవ రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కు వివరించారు. అందుకు అనుగుణంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు బైలాలూ రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపినారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్, పెట్రోల్ బంకులు, ఈ సేవల కామన్ సర్వీస్ సెంటర్లు, కిసాన్ సమృద్ధి కేంద్రాలు, మైక్రో ఏటీఎంలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి)

నారాయణ పేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవలు ఎంతో అభినందనీయమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్తానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. గురువారం బాలాజీ గోల్డ్,సిల్వర్ ప్రయివేట్ లిమిటెడ్, కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటి, లయన్స్ లైఫ్ చారి ట్రబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మాజీగవర్నర్ సరిత హరి నారాయణ్ బట్టడ్ నేతృత్వంలో పట్టణంలోని ఎర్ర గుట్ట వద్ద గల కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థినీలకు రూ. 5లక్షల విలువ గల బెంకర్ బెడ్స్ ను అందజేసే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పట్టణంలోని మహంకాళి వీధిలో గల హరినారాయణ బట్టడ్ నివాసంలో రూ 5 లక్షల తో ఏర్పాటు చేసిన కంప్యూటర్ శిక్షణా కేంద్రాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యులు సేవా దృక్పథంతో ఏర్పాటు చేసే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కస్తూర్బా విద్యార్థినులకు బే%శీ%కర్ బెడ్స్ ఇచ్చిన లైన్స్ క్లబ్ సభ్యులను కలెక్టర్ అభినందించారు. ఆ తర్వాత జరిగిన కార్యక్రమంలో 7లక్షల 50 వేలతో తెచ్చిన అధునాతన అంబులెన్సు వాహనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, ఎస్పి యోగేష్ గౌతమ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి నల్లపు లింగయ్య, కార్యక్రమ ముఖ్య సమన్వయకర్త కుంభం శివకుమార్ రెడ్డి, బాలాజీ గోల్డ్ మేనేజింగ్ డైరెక్టర్ బబితా సాకేత్ బట్టడ్, లయన్స్ క్లబ్ డిస్టిక్ ఫస్ట్ గవర్నర్ సురేష్ జగ్ననానీ, ఎంవి చారి రమేష్ చంద్రబాబు శక్తి పీఠం వ్యవస్థపకులు డాక్టర్ శాంతానంద్ స్వామి లయన్స్ క్లబ్ పట్టణ అధ్యక్షులు జి.ఆర్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివపార్వతుల కళ్యాణోత్సవంలో మంత్రి పూజలు

ఆందోల్, ఏప్రిల్10 (వుదయం ప్రతినిధి): ఆందోల్ లోని జోగినాథ స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణోత్సవంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డిఓ

జహీరాబాద్, ఏప్రిల్10 (వుదయం ప్రతినిధి): సంగారెడ్డి తహసిల్దార్ కార్యాలయం ఆర్డీవో రవీందర్ రెడ్డి గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడికి వచ్చిన వారితో మాట్లాడి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీ గురించి అడిగి తెలుసుకున్నారు. ధ్రువపత్రాల జారీలో నిర్లక్ష్యం వహించవద్దని నాయబ్ తహసిల్దార్ నరేష్ కు సూచించారు.
మండలంలో మట్టి తవ్వకాలు లేకుండా చూడాలని తహసిల్దార్ ని ఆదేశించారు. ఆర్డీవో వెంట తహసిల్దార్ దేవదాస్ ఉన్నారు.

## ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య




జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి) ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తున్నామని మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఉపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి అన్నారు

గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో కార్యక్రమంలో భాగంగా మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి, కుదురుపల్లి, గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలలో ఐదవ తరగతి పూర్తి చేసిన ఐదుగురు విద్యార్థులను మహదేవపూర్ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో అడ్మిషన్లు చేయించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులందరికీ నాణ్యత గల విద్యను అందించేందుకు కృషి చేస్తుందని దానిలో భాగంగానే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో వసతులు కల్పిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు అందిస్తున్నారని అన్నారు ప్రభుత్వపాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, పోషకాహారం, ఉచిత యూనిఫామ్ ఉచిత పుస్తకాలు,షూస్ మరియు ఉచిత నోట్ బుక్స్ అందిస్తూ నాణ్యమైనమైన విద్యను బోధిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి,రమేష్, అనిల్ కుమార్ లు ఎడపల్లి గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థుల పాల్గొన్నారు.

## నాటు సారా తయారీ ముడి పదార్థాల విక్రతకు భారీ జరిమానా ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి.



నర్సంపేట ఏప్రిల్10 (వుదయం ప్రతినిధి): నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారా నిర్మూలనకై విస్తృత తనిఖీలను చేయడం జరుగుతుందని అందులో భాగంగా నాటుసార తయారీదారులకు ముడి పదార్థాలను విక్రయిస్తున్నారని కచ్చితమైన సమాచారం మేరకు నర్సంపేట పట్టణంలోని పాకాల క్రాస్ రోడ్ లో గల సంతోషిమాత కిరాణం లో ఆకస్మిక తనిఖీలను నిర్వహించగా 250 కేజీల చక్కెర, 80 కేజీల బెల్లం, 20 కేజీల పటిక, మరియు 40 డ్రై ఈస్ట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని మల్యాల మధు తండ్రి సుదర్శన్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందనీ ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి తెలిపారు. ఇతను గతంలో కూడా ఇలాంటి నేరానికి పాల్పడి పట్టుబడిన సందర్భంలో తాసిల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందని తిరిగి మళ్లీ ముడి పదార్థాలు అమ్ముతూ పట్టుకోవడం వల్ల ఎక్సైజ్ అధికారులు కేసు నమోదు చేసి నర్సంపేట తహసిల్దార్ కి నివేదిక సమర్పించగా తాసిల్దార్ రాజేష్ ఆదేశాల మేరకు నిందితుడికి 60 వేల జరిమానా విధించడం జరిగిందనీ తెలిపారు. ఎవరైనా బైండోవర్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నాటు సారా తయారీ, రవాణా, అమ్మకం మరియు ముడి పదార్థాల అమ్మకం వంటి నేరాలకు పాల్పడిన వ్యక్తులను సంబంధిత తాసిల్దారుల ఎదుట బైండోవర్ చేయడం జరుగుతుందనీ ఈ బైండోవర్ ఉల్లంఘించి తిరిగి నేరానికి పాల్పడినట్లయితే వారికి భారీ జరిమానాలు లేదా జైలు శిక్షను విధించడం జరుగుతుంది కావున బైండోవర్ అయినటువంటి వ్యక్తులు ఇలాంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి తెలిపారు.

## జేఎన్ టీయూలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన

రామగుండం, ఏప్రిల్10 (వుదయం ప్రతినిధి): రామగిరి మండలం సెంటినరీకాలనీలోని మంథని జెఎన్‌టీయూ కళాశాలలో గురువారం సమస్యల పరిష్కారం కోసం కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. మూడు రోజులుగా విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్నామని, జీఓ 21ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ సమన్వయకర్తలు మహేందర్, కుమార్, విద్యాసాగర్, వివిధ విభాగాల కాంట్రాక్టు ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

## ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడిగా నందిపాటి రాజు

మంచిర్యాల, ఏప్రిల్10 (వుదయం ప్రతినిధి): ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా మందమర్రి పట్టణానికి చెందిన నందిపాటి రాజు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమొద్దీన్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, నాయకులు అబిద్, జావిద్, చరణ్, చింటూ, కవిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ ఏర్పాటు

కరీంనగర్, ఏప్రిల్10 (వుదయం ప్రతినిధి): ప్రసిద్ధ కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ఉత్సవ కమిటీ ఇవాళ ఏర్పాటైంది. ఛైర్మన్తో పాటు 11 మంది సభ్యులతో కూడిన కమిటీ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎండోమెంట్ కమిషనరు ప్రతిపాదనలు పంపించారు. ఈ మేరకు కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం ఉత్సవ కమిటీ సభ్యులు కొండగట్టు చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదం అందజేశారు.

## భక్తుల కొంగు బంగారం జట్టి హనుమాన్ ఈనెల 12 లో జాతర మహోత్సవాలు

నారాయణపేట టౌన్ ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి)



నారాయణ పేట జిల్లా మండ లంలోని జాజాపూర్ లో వెలసిన జట్టి హనుమాన్ భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లు తున్నాడు. జాతరఉత్సవాలు ఈ నెల 12న శనివారం ఘనంగా నిర్వ హించేందుకు నిర్వాకులు ఘనంగా ఏర్పాట్లు చేశారు. చరిత్ర లోకి వెళితే నిజాం (రజాకార్ల) కాలంలో గ్రామం లోని పంచకట్టపై ప్రతిష్ఠించిన ఆంజనేయస్వామి విగ్రహాన్ని తొలగించారని పూర్వీకులు చెబుతుంటారు. అదేచోట 1990లో ఆర్ ఎస్ ఎస్ కార్యక ర్తలు ఆలయం నిర్వహించి జట్టి హనుమాన్ ను ప్రతిష్ఠిం చి హనుమాన్ జన్మదినాన జాతర ఉత్సవాలు నిర్వహి స్తూ వస్తున్నారు. అయితే అప్పటి నుంచి స్వామివారు భక్తుల కోర్కెలు తీరుస్తూ భక్తు ల కొంగుబంగారం గా ఇలవే ల్పుగావిరాజిల్లుతూ పూజలు అందుకుంటున్నారు. ప్రధానం గా జాతర ఉత్సవాల్లో స్వామి వారి ఆలయం ముందు నిర్వ హించే యజ్ఞహోమంలో సంతానం లేని భక్తులు కూర్చుంటే వచ్చే జాతరనాటికి స్వామివారుసంతానం ప్రాప్తిస్తున్నాడని భక్తుల ప్రగా ఢ విశ్వాసం. అలా సంతానం కలిగిన భక్తులు జాతర ఉత్స వాల్లో స్వామివారి ముందు తమ శిశువు ను బంగారం (బెల్లం)తో కానీ లడ్డుతో కానీ, నాణేలతో మొక్కుబడిగా తులాభారం నిర్వహించి స్వామివారి కి సమర్పిస్తారు. ఈనెల 12న శనివారం స్వామివారి ఉత్సవాల సంద ర్భంగా స్వామివారికి పంచా మృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి యజ్ఞ హోమం నిర్వహించిన అనం తరం తులాభారం కార్యక్రమం నిర్వహిస్తారు. ఆ తరువాత ప్రసాద వితరణ, పెద్ద ఎత్తున అన్నదానం చేస్తారు. ఉత్సవా ల్లో పాల్గొనేందుకు ఉమ్మడి రాష్ట్రం, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి తులాభారం నిర్వ హిస్తారు. ఉత్సవాలు ఈసారి నిర్వాహకులు ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు భారీ ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

# సూక్ష్మంలో మోక్షం హొమియో వైద్యం.!




మహబూబాబాద్, ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి) : సూక్ష్మమైన హొమియోపతి గుళికతో అనితరసాధ్యమైన మొండి వ్యాదులు సైతం తగ్గించవచ్చునని, తను ఇంగ్లీష్ వైద్యునిగా ఉన్నా హొమియోపతి వైద్యంపై అవగాహన ఉండటంతోనే, తన భార్య డాబీ ఉమా మురళి నాయక్ ను హొమియోపతి వైద్యం చదివించి డాక్టర్ను చేశానని, మానుకోట శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ పేర్కొన్నారు. గురువారం నాడు హొమియోపతి వైద్య ప్రదాత డాక్టర్ హానీ మన్ 270 వ జయంతిని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా హొమియోపతి దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని హొమియోపతి వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆధ్వర్యంలో %చీ=% స్టేడియం లో నిర్వ హించిన కార్యక్రమంలో డాక్టర్ మురళి నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇటీవల సమాజంలో వింత పోకడలతో పర్యావరణాన్ని నాశనం చేస్తున్నామని ,తద్వారా చిత్ర విచిత్రమైన కొత్త వ్యాధులు వస్తున్నాయని ఆ క్రమంలో హొమియోపతి వైద్యం పాత్ర కీలకంగా మారిందని అన్నారు. హొమియోపతి మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ఏప్రిల్ 10 హొమియోపతి దినోత్సవాన్ని మొదలుకొని 16 వరకు రాష్ట్రవ్యాప్తంగా వారోత్సవాలు జరుపుతున్నట్లు, వివిధ జిల్లాల్లో హొమియోపతి వైద్య శిబిరాలు మరియు వైద్యం పట్ల చర్చ గోష్టులు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా హొమియోపతి వైద్య ప్రదాత డాక్టర్ సామ్యూల్ హనుమన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా పాల్గొన్న స్థానికులకు,ఉచితంగా హొమియోపతి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ లతోపాటు నిర్వాహకులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు 100 రోజుల పని కల్పించాలి.

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే.



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్10 (వుదయం ప్రతినిధి): జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ఉపాధి కూలీలకు 100 రోజుల పని కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం కోయవాగు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం క్రింద జరుగుతున్న అభివృద్ధి ఫారం పాండ్ పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లాలో ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కొనసాగుతున్న పనులలో ఉపాధి కూలీలకు 100 రోజుల పని కల్పించాలని తెలిపారు. వేసవికాలం దృష్ట్యా అధిక ఉష్ణోగ్రత సమయంలో ఉదయం, సాయంత్రం వేళలలో పనులు చేపట్టాలని, పని ప్రదేశాలలో ఉపాధి కూలీలకు త్రాగునీరు, నీడ, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు సౌకర్యాలు కల్పించాలని, అత్యవసర వైద్యసేవల నిమిత్తం ప్రథమ చికిత్స కిట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఉపాధి కూలీలకు వేతన చెల్లింపులు సకాలంలో చేయాలని అధికారులకు సూచించారు. నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూత అందించి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని, జిల్లాలోని అర్హత గల అభ్యర్థులు ఈ నెల 14వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మండల కేంద్రాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకుని ప్రభుత్వం అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం చింతగూడ గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న నర్సరీ పనులను పరిశీలించారు. వేసవికాలం అయినందున సకాలంలో మొక్కలకు నీటిని అందించి సంరక్షణ చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి: పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇప్పటివరకు కళ్యాణ్ లక్ష్మీ పథకం ద్వారా 1719 మందికి 17 కోట్ల 20 లక్షల 99వేల 404 రూపాయలు, సీఎంఆర్ఎఫ్ ద్వారా 1463 మందికి 4కోట్ల 64 లక్షల16వేల 500 రూ విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఇప్పటివరకు 3268 మందికి 23 కోట్ల 57 లక్షల 29 వేల 404 రూపాయల ను పంపిణీ చేసామన్నారు. పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిలుస్తుంది అని,కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వా నిర్లక్ష్యం వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందేలా కృషి చేస్తామని తెలిపారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని



అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, ఏకకాలంలో రైతు రుణమాఫీ, పేద ప్రజలకు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు రూ 500 బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అంచలంచలుగా అమలు చేస్తున్నామని తెలిపారు.

# పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

## సిపిఎమ్ జిల్లా కార్యదర్శి వెంకటస్వామి

అలంపూర్ ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా బుధవారం అయిజ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తాలో గ్యాస్ సిలిండర్ లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకట స్వామి మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని ఇటీవలి కాలంలో అవి మరింత తగ్గాయని కానీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై 50 రూపాయలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల సబ్సిడీ సబ్సిడీయేతర వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగతా నిత్యవసర వస్తు ధరలపై కూడా పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభ భయంతో ప్రజలు అల్లాడుతుంటే ఉపాధి పెంచి ధరలను తగ్గించాల్సింది పోయి, కేంద్రం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాలను వేస్తున్నదని విమర్శించారు. ఇప్పటికే ప్రజలకు ఉపాధి లేక ఆదాయం లేక నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతు వారి కొనుగోలు శక్తి క్షీణించిందని ధరలు పెంచుకుంటూ పోతే వారు జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు లక్షల కోట్లు రుణాలు రాయితీలుగా ఇచ్చి ఆ భారాన్ని




పేద ప్రజలపై మోపుతున్నదని విమర్శించారు. పెరిగిన గ్యాస్ ధరల వల్ల మహిళలపై తీవ్ర ప్రభావం పడుతుందని నారి శక్తి గురించి బీరాలు పలికే కేంద్ర పెద్దలు మహిళల గోడు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రస్తుతం సిలిండర్ ధర రూ.875 గా ఉందని రోజుకు సుమారు 1038 సిలిండర్ లను గృహ వినియోగదారులు వినియోగిస్తున్నారని దీనివల్ల నెలకు జిల్లా ప్రజలపై అదనంగా రూ.1557000 భారం పడుతుందని కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా జిల్లా ప్రజలు కూడా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అయిజ మండల కార్యదర్శి ఈశ్వర్, శాఖ కార్యదర్శి వీరేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సంకపురం మల్లేష్, బహుజన రాజ్య సమితి నాయకులు వినోద్ కుమార్, సిపిఎం, సిఐటియు నాయకులు శ్రీనివాసులు, భీమన్న, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తు వివరాలు రిజిస్టర్ లో నమోదు చేసి దరఖాస్తుదారునికి రశీదు ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి) రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు వివరాలు తప్పనిసరిగా రిజిస్టర్ లో నమోదు చేసి, దరఖాస్తుదారునికి రశీదు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం కాటారం ఎంపిడిఓ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 14వ తేది వరకు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులు స్వీకరణకు గడువు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి ఆన్లైన్, ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు తీసుకోవడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ను పరిశీలించారు. పథక యూనిట్లు వివరాల ఫ్లెక్సీ ఏర్పాటుతో హెల్ప్ డెస్క్ ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని ఎంపిడిఓను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయం, అన్ని ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లలో నేరుగా దరఖాస్తులు కూడా ఇవ్వొచ్చని తెలిపారు. దరఖాస్తులు ఉచితంగా ఇవ్వబడతాయని తెలిపారు. దరఖాస్తుదారులు ఆధార్, రేషన్ కార్డ్ లేదా ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రంతో కలిపి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును రిజిస్టర్ లో నమోదు చేసి తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని ఆదేశించారు. ఆన్లైన్ చేసిన దరఖాస్తు దారుని నుండి దరఖాస్తు తీసుకుని భద్రపరచాలని సూచించారు. దరఖాస్తులు జాగ్రత్తగా భద్రపరచాలని ఏ ఒక్కటి మిస్ కావొద్దని తెలిపారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్క సామాజిక వర్గానికి విడివిడిగా రిజిస్టర్ లోవివరాలు నమోదు చేసి దరఖాస్తుదారులకు రశీదు ఇవ్వాలని స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాసం పథకంలో 50 వేల నుంచి 4 లక్షల రూపాయలు వరకు సబ్సిడీ యూనిట్లు ఏర్పాటుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ నెల 14వ తేదీ వరకు మాత్రమే దరఖాస్తు చేసేందుకు అవకాశం ఉన్నందున విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. వ్యవసాయేతర యూనిట్లకు 21 నుంచి 55 సంవత్సరాలు, వ్యవసాయ యూనిట్లకు 21 నుండి 60సంవత్సరాల వయసున్న వారు అర్హులని తెలిపారు. ఎంపిడిఓ కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్నట్లు గమనించిన జిల్లా కలెక్టర్ సిబ్బంది ఖాళీల వివరాలు అందచేయాలని ఎంపిడివోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎంపిడిఓ బాబు, డిటి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# చౌకదరల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ లబ్ధిదారులతో ముకాముఖీ

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి)కాటారం మండలంలోని, కొత్తపల్లి చౌకదరల దుకాణాన్ని గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేసి లబ్ధిదారులతో ముకాముఖీ అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ తాడే మాధవరెడ్డి, అసంపల్లి దుర్గమ్మ లబ్ధిదారులను ఎన్ని కేజీలు సన్న బియ్యం ఇస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. తాడే మాధవరెడ్డి నలుగురు కుటుంబ సభ్యులం ఉన్నామని, అందువల్ల తనకు 24 కేజీలు ఇచ్చారని తెలిపారు. అసంపల్లి దుర్గమ్మ ఇద్దరు ఉన్నందున తనకు 12 కేజీలు ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కొక్కరికి 6 కేజీలు చొప్పున సన్నబియ్యం క్తున్నారని తెలిపారు. జిల్లాలో అన్ని చౌక దుకాణాలకు సన్న బియ్యం స్టాకు చేరిందని లబ్ధిదారులు సన్నబియ్యం తీసుకోవాలని సూచించారు. ఈ రేషన్ దుకాణంలో దాదాపు 90 శాతం బియ్యం పంపిణీ జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 77 శాతం పంపిణీ జరిగినట్లు ఆయన తెలిపారు. బియ్యం



తూకా వేసి లబ్ధిదారులకు అందచేశారు. తెల్లరేషన్ కార్డు దారులకు ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సన్నబియ్యం పంపిణీ పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడం ద్వారా బియ్యం పంపిణీ వ్యవస్థ పకడ్బందీగా జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సన్నబియ్యం అందాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బయో మెట్రిక్ ద్వారా బియ్యం సరఫరా వివరాలు నమోదు పరికరాన్ని పరిశీలించారు. అనంతరం రేషన్ కార్డు దరఖాస్తులు విచారణ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిటి రామ్మోహన్, రేషన్ దుకాణ డీలరు బారిపాషా తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి.

**గర్భిణీ స్త్రీలు బాలింతలు టైం టు టైం డాక్టర్ల సలహా సూచనలు తీసుకోవాలి.**

**ఘనంగా పోషణ మహోత్సవాలు.**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని జ్యోతి.**



ఖానాపురం ఏప్రిల్10 (వుదయం ప్రతినిధి): గర్భిణీ స్త్రీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ జ్యోతి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని గర్భిణీ స్త్రీలకు బాలింతలకు వివిధ రకాల పరీక్షలను నిర్వహించినట్లు వైద్య అధికారిని తెలిపారు. ఈనెల 22 వరకు పోషణ మహోత్సవాల నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ వాసంతి తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టికాహారంపై వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు విషయాలను క్షుణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నాగమణి, మల్లికాంబ, సుజాత ఏఎన్ఎంలు గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలపై ధరల భారం మోపుతున్న కేంద్రం

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన



దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ పిలుపులో భాగంగా పెరిగిన ధరలపై నిరసన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగామండల కార్యదర్శి సుంకిపాక ధర్మ మాట్లాడుతూ పేద ప్రజలపై కేంద్ర ప్రభుత్వం అధిక ధరల భారం మోపుతుందని కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చినటువంటి మోడీ ప్రభుత్వం పేద ప్రజలపై అడ్డు అదుపు లేకుండా ధరల భారం మోపుతోంది పేదలకు నిత్యాసరాలైనటువంటి గ్యాస్ పెట్రోలు కూరగాయలు పప్పులు నూనె ధరలు ఇస్తానుసారంగా రేట్లు పెంచుతూ పోతుంది పెంచినటువంటి గ్యాస్ రేట్లు నిత్యవసర ధరలు వెంటనే తగ్గించాలని రైతులు పండించినటువంటి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధరలు తగ్గించే వరకు పేద ప్రజల పక్షాన ధర్నాలు నిరసనలు రాస్తారోకోలు పోరాటాలు చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు తంగళ్ళమూడి శివకృష్ణ, మండల సహాయ కార్యదర్శిలు బత్తుల సాయి, యార్లగడ్డ మణికంత, దొంగా లక్ష్మీనారాయణ, బెజవాడ రాము, ఎస్, కె, జాన్ బి, నక్క నాగమణి, గాజుబో యిన కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు

# జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమం

సూర్యాపేట, ఏప్రిల్10 (వుదయం ప్రతినిధి): జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమం సూర్యాపేట జిల్లా నాగారం నాగారం మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల నుండి భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ నరసింహారెడ్డి మండల అధ్యక్షులు తోడుసు లింగయ్య ఆధ్వర్యంలో శాంతినగర్, లక్ష్మాపురం, డి. కొత్తపల్లిలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు, భూ కబ్జాలను అరికట్టండి...

## : ఆకుల సతీష్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10,(వుదయం ప్రతినిధి),గాజుల రామారాం సర్కిల్-26 (సర్వే నం.148) స్టార్ లైట్ అపార్ట్‌మెంట్స్ సమీపంలో, చింతల్ డివిజన్) లోని ఖాళీ స్థలంలో అక్రమ భూమి ఆక్రమణ చట్టవిరుద్ధమైన నిర్మాణ కార్యకలాపాలు జరుగుతున్నట్లు స్థానికుల దృష్టికిరాగ ఈ భూమి ప్రైవేట్ యాజమాన్యంలోని పట్టా భూమిగా ఉన్నప్పటికీ, బగత్ సింగ్ నగర్‌కు చెందిన కొంతమంది ప్రభావవంతమైన వ్యక్తులు ఈ భూమిని అక్రమంగా ఆక్రమించి, దానిని 29 ప్లాట్లుగా విభజించి అమ్మకానికి పెట్టినట్లు ఈ అక్రమ కార్యకలాపాలకు స్థానిక రాజకీయ నాయకులు మద్దతు ఇస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని భూ యజమానిని బెదిరించడం ద్వారా లేదా ఒత్తిడి చేయడం ద్వారా వారిని నిశ్శబ్దంగా ఉంచుతున్నారని, అంతేకాకుండా ఈ భూమిని ప్రభుత్వ ఆస్తిగా చిత్రీకరిస్తూ భవిష్యత్తులో పట్టా మంజూరు చేయిస్తామని అమాయక కొనుగోలుదారులను మోసం చేస్తున్నారని తెలుస్తోందని, ప్రైవేట్ భూమిని ఆక్రమించడమే కాకుండా కొనుగోలుదారులను తప్పుదారి పట్టిస్తున్నారని ఈ భూమిపై ఎటువంటి చట్టబద్ధమైన అనుమతులు లేకుండానే సిసి రోడ్డు నిర్మాణం జరిగిందని, అక్రమ ఆక్రమణదారుల సౌలభ్యం కోసం మున్సిపల్ అధికారులు ఈ రోడ్డును వేసినట్లు ఆరోపణలు వస్తున్నాయని అదనంగా చెరువు బఫర్ జోన్, ఎఫ్ టీ ఎల్ లో నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ, వాటికి ఇంటి నంబర్లు, విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడం ఆందోళన కలిగిస్తోందని ఈ విషయంలో తక్షణ దర్యాప్తు జరిపి అక్రమ ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ అక్రమాలకు సహకరించిన మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ సమస్యపై జి హెచ్ ఎం సి కమిషనర్, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ దృష్టి సారించి న్యాయమైన చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ పిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, ఈశ్వర్ రెడ్డి, అరుణ్ రావు, చందు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి పాకాల ఆయకట్టు క్రింద అపార నష్టం.

**అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేలు నష్టపరిహారం అందించాలి.**
**అకాల వర్షంతో నష్టపోయిన రైతుల పంటలను వెంటనే సర్వే చేయాలి.**
**పంటలు నష్టపోయి రైతుల ఇబ్బందులు పడుతున్న నేటి వరకు ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకపోవడం సిగ్గుచేటు.**
**నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.**





ఖానాపురం ఏప్రిల్10 (వుదయం ప్రతినిధి): గత మూడు రోజుల క్రితం కురిసిన అకాల వర్షంకు పాకాల ఆయకట్టు క్రింద మండల వ్యాప్తంగా అపార నష్టం జరిగిన నేటి వరకు నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిగాని వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలన చేయకపోవడం నష్టపోయిన రైతులకు భరోసా కల్పించకపోవడం సిగ్గుచేటు అని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రంగా విరుచక పడ్డారు. మండలంలోని ఆరెల్లి, అశోక్ నగర్, అయోధ్యనగర్ గ్రామాలలోని పంట పొలాలలోని పొట్టలు పగిలి రైతులకు అధికంగా నష్టపోయిన రైతుల పంట పొలాలను నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది భిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించి నష్టపోయిన రైతులకు మనోధైర్యం కల్పించి సానుభూతి వ్యక్తం చేసి పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలను నష్టపరిహారంగా ప్రభుత్వం ప్రకటించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని భిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్టు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. అలాగే వరి పంటతో పాటు నష్టపోయిన మొక్కజొన్న తదితర పంటలకు ఎకరానికి 25వేల రూపాయలను ప్రభుత్వం ప్రకటించి ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలన చేసి నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందే విధంగా చేయాలని ప్రభుత్వానికి వ్యవసాయ శాఖ అధికారులను రైతుల తరపున కోరారు. పైన పేర్కొన్న గ్రామాలతో పాటు మండల వ్యాప్తంగా నష్టపోయిన ప్రతి రైతు పంటలను క్షుణంగా పరిశీలించి నష్టపోయిన రైతుకు పరిహారం అందించి భరోసా కల్పించాలని అధికారులకు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య,, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ యాదవ్, మాజీ సర్పంచ్ వల్లేపు సోమయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎస్కే మస్తాన్, నాయకులు మర్రి రామస్వామి, నామాల రవి, బాలునాయక్, మల్లేశం పంటలు నష్టపోయిన రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట ఏప్రిల్10 వుదయం ప్రతినిధి): హైదరాబాద్ తెలంగాణ సెక్రటేరియట్ ముఖ్యమంత్రి సహాయనిధి విభాగంలో అశ్వారావుపేట నియోజకవర్గం అశ్వారావుపేట దమ్మపేట ములకలపల్లి అన్నపురెడ్డి పల్లి చంద్రుగొండ మండలాల నుంచి సీయంఆర్ఎఫ్ సహాయం కోసం వచ్చిన దరఖాస్తులను సంబందిత అధికారికి అందజేస్తున్న గౌరవ శాసనసభ్యులుజారే ఆది నారాయణ

# చెట్లను పెంచు - ఆరోగ్యాన్ని పంచు

## వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య



కొత్తగూడ ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి ):చెట్ల ను పెంచి -ఆరోగ్యాన్ని పంచు అంటూ మండలంలోని దుర్గారం గ్రామపంచాయతీ అమృ తండాకు చెందిన బానోత్ వికాస్ -యమున ల వివాహ వేడుకకు హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించి గ్రీన్ కానుకగా మొక్కను బహుకరణ చేసిన పర్యావరణ ప్రేమికుడు డాక్టర్ పులుసం సాంబయ్య.ఈ సందర్భంగా వన ప్రేమి మాట్లాడుతూ రోజు రోజుకు పర్యావరణం కాలుష్యపు విషపు కోరల్లో చిక్కుకొంటుందని తద్వారా మానవులకు పశు పక్ష్యాదులకు తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తుతయాని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలను విరివిగా నాటి అడవులను కాపాడినట్లయితే స్వచ్ఛమైన ఆక్సిజన్ లభిస్తుందని అందుకోసం ప్రతి ఒక్కరు చెట్లను పెంచు -ఆరోగ్యాన్ని పంచు అనే నినాదం తో ముందుకు వెళ్లాలని వన ప్రేమి డాక్టర్ పులు సం సాంబయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వన ప్రేమి సభ్యులు సీనియర్ ఉపాధ్యాయులు గట్టి సమ్మయ్య గారు, వజ్జ రాము గార్లు పాల్గోన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలి

మండల సిపిఎం పార్టీ




దమ్మపేట, ఏప్రిల్10 వుదయం ప్రతినిధి): బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గ్యాస్ బండతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మారంపూడి శ్రీనివాసరావు దొడ్డ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు దిగివస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం తగ్గిన ధరలను వినియోగదారులకు దక్కనివ్వకుండా రకరకాల ట్యాక్సు పేరుతో తన ఖాతాలో వేసుకుంటుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం తమ అధికారంలోకి వస్తే అన్ని రకాల ధరలు తగ్గిస్తామని చెప్పి ఇప్పుడు సామాన్య మధ్యతరగతి అని తేడా లేకుండా ఇబ్బడి ముబ్బడిగా ధరలు పెంచుకుంటూ పోతుందనిఅన్నారు. నిత్యవసర సరుకుల ధరలు చమురు ధరలు పెంచడం మూలంగా ప్రజలపై మోయలేని భారం పడుతుందని పారిశ్రామికవేత్తలకు అధిక లాభాలు సమకూర్చుకోవడానికి ఈ విధానాలు ఉపయోగపడుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన సిలిండర్ పై 50 రూపాయలను వెంటనే తగ్గించాలని పెట్రోల్ డీజిల్ పై పెంచిన రెండు రూపాయలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె, శ్రీనివాసరావు, దండు శ్రీను, అనిల్,ఏసు, వెంకటేశ్వరరావు,జానీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి.





ఖానాపురం ఏప్రిల్ 10 వుదయం ప్రతినిధి.మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన బైరెడ్డి మల్లారెడ్డివసుమతి దంపతుల కుమారుని వివాహ రిసెప్షన్ కు జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు హాజరై నూతన వధూవరులు బైరెడ్డి తరుణ్ రెడ్డి శృతిరెడ్డిలపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ అధ్యక్షుడు ఎడ్ల జెగన్మోహన్ రెడ్డి, నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి, చిట్యాల తిరుపతి రెడ్డి, మాలోత్ రమేష్ నాయక్, విరమనేని సాగర్ రావు, మోడెం ఎల్లగౌడ్, భూక్య అనిల్,
రాథోడ్, గిరగని నర్సయ్య, మోతిలాల్,పొడుపుగంటి మధుసుదన్ రావు, సింగు శ్రీనివాస్, కృష్ణ ,నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పరీక్షలు



జన్నారం, ఏప్రిల్ 10(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని తపాలాపూర్ జడ్పీ పాఠశాలలో ఎస్ఏ-2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్ అన్నారు.గురువారం ఉదయం ఆయన తపాలాపూర్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న పరీక్షలను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. 9వ తరగతి విద్యార్థులకు రాబోయే టెన్త్ సిలబస్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం మురలీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ సభను విజయవంతం చేయండి

## నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి






నారాయణపేట టౌన్ ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి) బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ రజతోత్సవ సభ ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరిగే రజతోత్సవ సభ సందర్భంగా ఆ సభను విజయవంతం చేయాలని నారాయణ పేట మాజీ శాసన సభ్యులు, జిల్లా బి.ఆర్.ఎస్.పార్టీ అధ్యక్షులు యస్.రాజేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సింగారం చౌరస్తా దగ్గర ఉన్న జిల్లా బి.ఆర్.ఎస్.పార్టీ కార్యాలయంలో నారాయణ పేట నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ నెల 27వ తేదిన జరిగే భారీ బహిరంగంగా సభకు కార్యకర్తలు నాయకులు తరలి రావాలని బహిరంగ సభను సక్సెస్ చెయ్యాలని ఆయన కార్యకర్తలను, నాయకులను కోరారు. నారాయణ పేట నియోజకవర్గం నుంచి రాష్ట్రంలోనే అత్యధికంగా కార్యకర్తలు హాజరు కావాలని, పార్టీ ఆదేశాలతో అన్ని కార్యక్రమాల్లో నారాయణ పేట నియోజకవర్గ కార్యకర్తలు అద్భుతంగా కష్టపడుతున్నారని రాష్ట్ర నాయకత్వం అభినందించారని అన్నారు. ఈనెల 27వ తేదీన అందరూ కార్యకర్తలు వరంగల్ కి తరలి రావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమములో పార్టీ నాయకులు విజయసాగర్, ప్రతాపరెడ్డి , ఏపూరి రాములు, చెన్నారెడ్డి ,అమ్మ కోళ్ల శ్రీనివాసరెడ్డి, పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ పరిరక్షణనే కాంగ్రెస్ లక్ష్యం...

## : కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి




కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రగతినగర్ లోని 6, 24, 25, డివిజన్లలో పాదయాత్ర
నిర్వహిస్తూ ప్రతి డివిజన్లకు కాలినడకతో ప్రజల మధ్యకు వెళ్లి మన దేశం గొప్పదనం, రాజ్యాంగం గొప్పతనం తెలుపుతూ ప్రజలలో చైతన్యం కలిగిస్తూ రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే కాంగ్రెస్ లక్ష్యం అని ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించుకోవడానికి జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి రాహుల్ గాంధీ పిలుపునిచ్చారని కెఎస్అర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొలన్ వీరేందర్ రెడ్డి, చెట్ల దివాకర్, ఇంద్రజిత్ రెడ్డి, ఆవుల జగదీష్, రఫియా బేగం, కడియాల ఇందిరా, సీనియర్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, రాజిరెడ్డి, వీరబాబు, వరగాని వాసు, మురళీకృష్ణ, మేడ శ్రీనివాస్, బిక్కన్ షా, రఫత్, శ్రీనివాసరావు,
మల్లికార్జున్, నారాయణరెడ్డి, మహేష్, రాములు నాయక్, చిరంజీవి, రవీంద్ర, రమేష్, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, లింగాల గంగాధర్, ఏలూరి సత్య (నాని) విజయ్, శ్రీశైలం యాదవ్, మౌలేశ్వర రావు, శ్రీనివాసరాజు (మీసాల రాజు) మహిపాల్, రాము యాదవ్, ప్రవీణ్, రఘు, బాలాజీ, శ్రీరామ్ రెడ్డి,ఆలేటి శ్రీను, హరిబాబు, ప్రభాకర్ రెడ్డి, సత్తిరెడ్డి, బలవంత రెడ్డి, క్రాంతి, సురేష్, ఏవి రెడ్డి, భాస్కర్ రెడ్డి, సాయిరాజ్, మహమ్మద్, విష్ణు, ఆజాద్, రవికుమార్, లక్ష్మణ్, పితాని శ్రీనివాస్,
గౌస్, శ్రీనివాస్, నాగరాజు యాదవ్, ఆంజనేయులు, వర్మ, సాగర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, రవీందర్, తులసీదాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, కె ఎస్ అర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం.!



ధర్మసాగర్, ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి) :
2025 గురువారం 10 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల%శీ% సాయి పేట గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడి కుమార్ ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలకేంద్రంలో ఈనెలలో జరగబోయే బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభను జయప్రదం చేయాలని రాజయ్య పిలుపునిచ్చారు.సాయిపేట గ్రామం నుండి అధిక సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు మహాసభకు రావాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉపఎన్నికలు వస్తాయి అన్నారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలనాయకులు బొడ్డు ప్రభుదాన్,కర్ర సోమిరెడ్డి, సాయిపేట మాజీసర్పంచ్ మామిడిరవీందర్,రత్నాకర్,సురేష్,రాజేందర్,చిరంజీవి మండల గ్రామస్థాయి నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో దృఢంగా ఉండాలి

**- డిఇఓ రమేష్ కుమార్**




నాగర్ కర్నూల్ ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి)బాలిక విద్యను బలోపేతం చేయడమే కేజీబీవీ లక్ష్యం, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు, సిబ్బంది పని చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. గురువారం నాడు జిల్లా లోని పెంట్లవెల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని డిఇఓ రమేష్ కుమార్ పరిశీలించారు.విద్యార్థినిలకుఅందుతున్నబోధనా విధానాన్ని,మెనూ పరిశీలించారు.
ముందుగా విద్యార్థినుల ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు .అనంతరం విద్యార్థులకు అందుతున్న ఆహార పదార్థాలను మెనూ స్వయంగా పరిశీలించారు. స్టోర్ రూమ్ను పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారుకూరగాయలు పప్పు దినుసులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.కేజీబీవీ విద్యార్థుల సామర్థ్యాలను డిఇఓ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఉన్నత ప్రాథమిక స్థాయిలలో కళాశాల స్థాయిలో బోర్డింగ్ సౌకర్యాలతో కూడిన రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా సమాజంలోని వెనుకబడిన సమూహాల బాలికలకు నాణ్యమైన విద్య సాధ్యమయ్యేలా మరియు అందుబాటులో ఉండేలా చేయడం కేజీబీవీల యొక్క లక్ష్యం అని డిఇఓ చెప్పారు.విద్యార్థినిల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని నాణ్యమైన మెనూ అందించాలని కేజీబీవీఉ పాధ్యాయులుసమయపాలన పాటించాలని తగు సూచనలు చేశారు.వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అన్ని రంగాల్లో విద్యార్థులు ఉత్సాహంతో ముందుకెళ్లాలని సూచించారు. విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.డీఈఓ వెంట జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు కేజీబీవీ ప్రత్యేక అధికారిని ఉన్నారు.

# ప్రారంభమైన బయో మైనింగ్ మిషన్

ఎల్లారెడ్డి, ఏప్రిల్10 (వుదయం ప్రతినిధి): కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని క్యాసంపల్లి డంపింగ్ యార్డ్ లో నూతనంగా బయో మైనింగ్ మిషన్ ప్రారంభించినట్లు ఎమ్మెల్యే కేవీఆర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీని ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను వేరుచేసి వాటిని భూమిలో వ్యర్థాలలో కలిసిపోకుండా మళ్ళీ పునర్వినియోగంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కావున కామారెడ్డి పట్టణ ప్రజలు చెత్త బండి వచ్చినప్పుడు తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా ఇవ్వాలని గురువారం విజ్ఞప్తి చేశారు.

# ఫిర్యాదుదారులు పూర్తి వివరాలు ఇవ్వాలి

జుక్కల్, ఏప్రిల్ 10(ఎ.ఎం.ఎస్): పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులు తమ పూర్తి వివరాలు ఇవ్వాలని ఎస్పీ రాజేష్ చంద్ర గురువారం ఒక ప్రకటనలో సూచించారు. దరఖాస్తులో తమ పూర్తి చిరునామా, సెల్ ఫోన్ నెంబర్ తప్పనిసరిగా రాసి ఇవ్వాలన్నారు. తద్వారా ఇచ్చిన ఫిర్యాదు ప్రస్తుతం ఏ స్థాయిలో ఉన్నది, ఏ అధికారి విచారణ చేస్తున్నారు అనే విషయాలను మొబైల్ నెంబర్ ద్వారా పిటిషన్ దారులకు అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. పారదర్శకత కోసం ఇది ఉపయోగపడుతుందని చెప్పారు.

# బిజినెస్



## ఇంటర్నేషనల్ బ్రాండ్‌గా పతంజలి!




స్వామి రామదేవ్, ఆచార్య బాలకృష్ణల నాయకత్వంలో పతంజలి ఆయుర్వేదం భారతీయ ఆయుర్వేదాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది. సహజ, సేంద్రీయ ఉత్పత్తులతో, విశ్వసనీయత, సరసమైన ధరలతో వినియోగదారులను ఆకట్టుకుంటోంది. ఇ-కామర్స్, బలమైన పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రపంచ మార్కెట్లో పతంజలి విస్తరిస్తోంది. రైతులకు మద్దతుగా సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న పతంజలి, ఆరోగ్యం, సంక్షేమంపై దృష్టి పెడుతోంది. యోగా గురువు స్వామి రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ కృషి కారణంగా పతంజలి ఆయుర్వేదం ఇప్పుడు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కొత్త వ్యూహాలతో ముందుకు వస్తోంది. పతంజలి ఆయుర్వేదం భారతీయ సాంప్రదాయ వైద్యం ఆయుర్వేదాన్ని ప్రోత్సహించే ప్రపంచ శక్తిగా అవతరించింది. ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయ ఆయుర్వేద జ్ఞానాన్ని వ్యాప్తి చేయాలనే కలను నెరవేర్చడంలో సంస్థ ముఖ్యమైన చర్యలు తీసుకుంటోంది. పతంజలి విదేశాల్లో ప్రజాదరణ పొందటానికి కారణం స్వదేశీ బ్రాండ్‌గా దానికి ఉన్న గుర్తింపు. పతంజలి కంపెనీ కేవలం ఒక వ్యాపారం మాత్రమే కాదని, మొత్తం సమాజం, మానవ సంక్షేమం పట్ల బాధ్యత వహించాలని యోగా గురువు స్వామి రాందేవ్ అన్నారు. ఇప్పుడు అది ఒక ఉద్యమంగా ముందుకు సాగుతోంది. రాందేవ్ మాట్లాడుతూ.. పతంజలి ఉత్పత్తులు ప్రజలు సహజ జీవనశైలిని అలవర్చుకునేలా ప్రోత్సహిస్తాయి. విదేశాల్లోని వినియోగదారులు పతంజలి ఉత్పత్తులను ఎంతగానో ఆదరిస్తున్నారు. ప్రపంచంలోని అనేక దేశాలలో కోట్లాది మంది పతంజలి ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారు. ఈ ఉత్పత్తులు ఆధునిక, సేంద్రీయ, సాంప్రదాయ ప్రత్యామ్నాయాలకు పర్యాయపదంగా మారాయి. పతంజలి ఆరోగ్యం, విద్య, ఆధ్యాత్మికత, మానవ సంక్షేమానికి సంబంధించిన ఉత్పత్తులను తయారు చేయడంపై దృష్టి పెడుతోంది. పతంజలి సేంద్రీయ ద్రావణాల ప్రయోజనాల గురించి సమాచారాన్ని అందిస్తుంది. పతంజలి అంతర్జాతీయంగా తనను తాను విస్తరించుకుంది. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలలో కూడా తన ఉనికిని పెంచుకోవాలని యోచిస్తోంది. ఇది కాకుండా, దాని ఉత్పత్తులు పతంజలి ఆన్‌లైన్ స్టోర్ నుండి వినియోగదారులకు సులభంగా లభిస్తాయి. పతంజలి ఆయుర్వేద తన ఉత్పత్తుల ద్వారా ఆరోగ్యం, వెల్నెస్‌ను ప్రోత్సహించడానికి చురుకుగా పనిచేస్తోంది. ఇందులో ఆహార పదార్థాలు, మందులు, శరీర సంరక్షణ ఉత్పత్తులు, మూలికా వస్తువులు, పుస్తకాలు ఉన్నాయి. మార్కెట్లో లభించే ఇతర రసాయనాలతో కూడిన ఉత్పత్తుల కంటే తమ ఉత్పత్తులన్నీ సహజమైనవి, సేంద్రీయమైనవి, సురక్షితమైనవని కంపెనీ పేర్కొంది. పతంజలి ఉత్పత్తుల ధర, సులభంగా లభ్యత కారణంగా వినియోగదారులు వాటి వైపు ఆకర్షితులవుతున్నారు.

## క్రెడిట్ కార్డ్ నుండి నగదు

### ఉపసంహరించుకోవడం వల్ల నష్టాలు...




నేటి ప్రపంచంలో క్రెడిట్ కార్డులు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. మీకు నగదు కొరత ఉన్నప్పుడు అవి మీ ఖర్చులను సులభంగా నిర్వహించడంలో మీకు సహాయపడతాయి. క్రెడిట్ కార్డుల ప్రధాన ప్రయోజనాల్లో ఒకటి తిరిగి చెల్లించడానికి గ్రేస్ పీరియడ్. ఈ సమయంలో మీరు మీ బ్యాలెన్స్ చెల్లిస్తే, మీకు ఎటువంటి వడ్డీ ఛార్జీలు ఉండవు. అదనంగా అనేక క్రెడిట్ కార్డులు వివిధ ఆఫర్లు, డిస్కౌంట్లతో వస్తాయి. ఇది మాత్రమే కాదు, క్రెడిట్ కార్డులు క్యాష్ అడ్వాన్స్ అనే ఫీచర్ ద్వారా నగదు ఉపసంహరణలను కూడా అనుమతిస్తాయి. ఇది సౌకర్యవంతంగా ఉన్నప్పటికీ, ఇది చాలా ఖరీదైనది కూడా కావచ్చు. మీరు మీ క్రెడిట్ కార్డుతో నగదు లావాదేవీ చేస్తే, మీరు గణనీయమైన ఆర్థిక పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుంది. లావాదేవీ పూర్తయిన తర్వాత, దాని గురించి చింతించడం వల్ల మీకు ఎటువంటి ఉపశమనం లభించదు. ముందుగానే జాగ్రత్త పడటం ముఖ్యం. అన్ని క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు నగదు ఉపసంహరించుకునే అవకాశం ఉంటుంది. కానీ మీరు యాక్సెస్ చేయగల మొత్తం మీ కార్డు పరిమితిపై ఆధారపడి ఉంటుంది. చాలా బ్యాంకులు మీ మొత్తం క్రెడిట్ పరిమితిలో 20 నుండి 40 శాతం వరకు నగదు ఉపసంహరణలను అనుమతిస్తాయి. ఉదాహరణకు మీ క్రెడిట్ పరిమితి రూ. 5 లక్షలు అయితే, మీరు రూ. 1 లక్ష నుండి రూ. 2 లక్షల మధ్య నగదు ఉపసంహరించుకోవచ్చు.

## ఆర్బీఐ కీలక నిర్ణయం..




సాధారణంగా బ్యాంకుల నుంచి గానీ ఇతర సంస్థల నుంచి రుణాలు తీసుకోవాలంటే ఎంతో ప్రాసెస్ ఉంటుంది. చివరకు అది వస్తుందా? రాదా అనేది గ్యారంటీ ఉండదు. అన్ని వివరాలు సరిగ్గా ఉంటేనే రుణం అందే అవకాశం ఉంటుంది. కానీ బంగారంపై ఎలాంటి ప్రాసెస్ లేకుండా సులభంగా నిమిషాల్లోనే రుణాలు తీసుకోవచ్చు. ప్రస్తుతం బంగారం రుణాల పనితీరుపై గత ఏడాది సెప్టెంబర్ 30న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆందోళన వ్యక్తం చేసింది. బంగారంపై రుణాలు, మూలం, బంగారం మూల్యాంకన ప్రక్రియ, డబ్బు వినియోగాన్ని పర్యవేక్షించడం, వేలం పాటల పారదర్శకత, రుణం నుంచి విలువ నిష్పత్తిలో లోపాలను ఆ సమయంలో తన నివేదికలో హైలైట్ చేసింది ఆర్బీఐ. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు అందించే బంగారం రుణాలపై ప్రస్తుతం తిరిగి చెల్లింపులు బుల్లెట్ మాదిరిగా అవలంబిస్తున్నాయని పేర్కొంది. అంటే లోన్ తీసుకున్న కస్టమర్ ప్రతినెలా దాని వడ్డీని మాత్రమే చెల్లిస్తారు. అయితే పూర్తి రుణం మొత్తాన్ని చెల్లించిన తర్వాతే వారి నగలు వారికి తిరిగి ఇస్తారు. అయితే వినియోగదారుడు కోరుకుంటే అతను మధ్యో పాక్షిక చెల్లింపులు కూడా చేసుకోవచ్చు. ప్రస్తుత బంగారు రుణాల నమూనా బ్యాంకులతోపాటు సామాన్య ప్రజలకు కూడా ప్రమాదకరమని రిజర్వ్ బ్యాంక్ భావిస్తోంది. డిఫాల్ట్ కారణంగా సాధారణ కస్టమర్లు తమ నగలను బ్యాంక్ నుంచి రీడీమ్ చేసుకోలేకపోతున్నారని తెలిపింది. బ్యాంకు కూడా వారి రుణం చెల్లించడంలో డిఫాల్డ్ అయ్యే ప్రమాదం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా, బంగారం రుణాలపై హోం లోన్స్ వంటి ఈఎంఐ విధానాన్ని ఏర్పాటు చేయడం మంచిది. ఇది సామాన్యులకు బంగారంపై తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించడంలో సులభతరం అవుతుంది. ఇలాంటి సమయంలో డిఫాల్ట్ వంటి పరిస్థితి ఉండదని ఆర్బీఐ భావిస్తోంది. ప్రస్తుతం బంగారం రుణాలు బంగారం ధరలు హెచ్చుతగ్గులపై ఆధారపడి ఉంటుంది. బంగారం ధరలు తగ్గితో లోన్ మొత్తం తగ్గే అవకాశాలు ఉంటాయి. బంగారం ధరలు పెరిగినట్లయితే వినియోగదారులు తమ ఆభరణాలకు తక్కువ విలువను పొందుతారు. ఎందుకంటే వారు పొందే లోన్ మొత్తం పాత బంగారం ధరలపై ఆధారపడి ఉంటుంది.

## వడ్డీ రేట్లు తగ్గింపు

### జిడిపిపై టారిఫ్ దెబ్బ




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుసగా రెండో సారి వడ్డీ రేట్లను తగ్గించింది. రెపో రేటులో 0.25 శాతం కోత పెట్టాలని నిర్ణయించామని ఆర్‌బిఐ గవర్నర్ సంజరు మల్హోత్రా తెలిపారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గనుంది. ఇంతక్రితం ఫిబ్రవరిలో వడ్డీ రేట్లను పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే. స్థిర విధానం నుంచి సర్దు బాటు వైఖరికి మరాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు.

ఆర్‌బిఐ తాజా నిర్ణయంలో గృహ, వాహన, వ్యక్తిగత తదితర రుణాలపై వడ్డీ రేట్లు తగ్గనున్నాయి. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చి తులు పెట్టుబడులు, వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపించనున్నాయని సంజరు మల్హోత్రా పేర్కొన్నారు. భారత జిడిపిపై సుంకాల ప్రభావంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత వాణిజ్య యుద్ధ భయాలు, ముఖ్యంగా అమెరికా నుంచి సుంకాల పెంపు కారణంగా ఈ పరిస్థితి నెలకొందన్నారు. ఫలితంగా వృద్ధి రేటు నెమ్మదించవచ్చన్నారు. అధిక సుంకాలతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.5 శాతానికి తగ్గొచ్చన్నారు. ఏప్రిల్ 4వ తేదీ నాటికి విదేశీ మారక నిల్వలు 676 బిలియన్ డాలర్లుగా ఉన్నాయని.. ఇవి రాబోయే 11 నెలల దిగుమతులకు సరిపోతాయన్నారు.

## ముదిరిన వాణిజ్య యుద్ధం



అగ్రదేశాల మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రరూపం దాల్చింది. చైనా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 104 శాతం టారిఫ్‌లు అమలు చేస్తున్నట్లు అమెరికా తెలిపింది. ఇవి ఏప్రిల్ 9 నుంచి అమలులోకి రానున్నాయని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ వెల్లడించారు. దీనికి చైనా కూడా దీటుగా బదులిచ్చింది. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను 84 శాతానికి పెంచుతున్నట్లు చైనా తెలిపింది. కొత్త సుంకాలను ఏప్రిల్ 10 నుంచి అమలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. ఇంతక్రితం ఏప్రిల్ 2 నుంచి చైనా దిగుమతులపై 54 శాతం సుంకాలు విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీనికి ప్రతీకారంగా చైనా కూడా అమెరికా దిగుమతులపై 34 శాతం సుంకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించింది. దీనిపై ట్రంప్ తీవ్ర అభ్యంతరం, ఆగ్రహం వ్యక్తం చేశారు. 34 శాతం సుంకాలను వెనక్కి తీసుకోకపోతే అదనంగా 50 శాతం టారిఫ్‌లు అమలు చేస్తానని సోమవారం హెచ్చరించారు. ట్రంప్ హెచ్చరికను లెక్కచేయకపోవడంతో సుంకాలను 104 శాతం పెంచింది. ఎత్తుకు పై ఎత్తులతో రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు వాణిజ్య యుద్ధానికి దిగడంతో ప్రపంచ దేశాలు తీవ్ర కలవరపడుతోన్నాయి. ఈ పరిణామాలు వర్ధమాన దేశాలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా కేవలం 10 శాతం సుంకాలు విధిస్తూ వచ్చింది. దీన్ని తాజాగా పది రెట్లకు పెంచినట్లయ్యింది. చైనా బాటలోనే కెనడా కూడా తాజాగా కొరఢా ఝులిపించింది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే వాహనాలు, వాటి పరికరాలపై 25 శాతం సుంకాలను విధిస్తున్నట్లు స్పష్టం చేసింది. యుఎస్ నుంచి ఆ దేశం ప్రతీ ఏడాది 67వేల యూనిట్ల వాహనాలను దిగుమతి చేసుకుంటుంది.

## త్వరలో ఔషధాలపై యుఎస్ టారిఫ్‌ల మోత



ప్రతీకార సుంకాలతో వాణిజ్య యుద్ధానికి తెరలేపిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఔషధ రంగాన్ని టార్గెట్ చేసుకున్నారు. త్వరలోనే ఔషధ ఉత్పత్తులపై సుంకాల మోత మోగించనున్నట్లు ప్రకటించారు. అమెరికాకు దిగుమతయ్యే ఔషధ ఉత్పత్తులపై భారీ ఎత్తున సుంకాలు విధించనున్నట్లు తెలిపారు. మంగళవారం రాత్రి నేషనల్ రిపబ్లికన్ కాంగ్రెషనల్ కమిటీ కార్యక్రమంలో మాట్లాడుతూ.. యుఎస్ ఫార్మా ఉత్పత్తులు తయారు కావడం లేదన్నారు. అందుకే ఇతర దేశాల నుంచి వచ్చే ఔషధ ఉత్పత్తులపై సుంకాలు విధించనున్నట్లు తెలిపారు. ఈ చర్యతో చైనా సహా వివిధ దేశాల్లోని ఫార్మా కంపెనీలన్నీ అమెరికాకు తరలివస్తాయని, ఇక్కడ తమ ప్లాంట్లను తెరుస్తాయని పేర్కొన్నారు. ట్రంప్ నిర్ణయంతో భారత్‌కు పెద్ద ఎదురుదెబ్బే అని నిపుణులు పేర్కొంటున్నారు. అమెరికాకు భారత్ నుంచి 9 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.78వేల కోట్లు)విలువైన ఔషధాలు ఎగుమతి అవుతున్నాయి. భారత్ చేసుకుంటున్న దిగుమతులతో పోల్చితే ఇది 10 రెట్లు అధికం. అమెరికాలో లభించే జనరిక్ ఔషధాల్లో దాదాపు 70 శాతం దిగుమతి అయినవే. ఇందులో సుమారు 50 శాతం భారత్ నుంచి వెళ్లినవే కావడం విశేషం.

# జాతీయం – అంతర్జాతీయం



## నౌకా దళానికి రఫేల్

న్యూఢిల్లీ: విమానవాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌పై మోహరించేందుకు సుమారు రూ.64 వేలకోట్ల వ్యయంతో ఫ్రాన్స్ నుం చి 26 నౌకాదళ వేరియంట్ల రఫేల్ ఫైటర్ జెట్‌ల కొనుగోలు ప్రతిపాదనకు ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో భద్రతపై కేబినెట్ కమిటీ(సిసిఎస్) ఆమోదముద్ర వేసినట్లు రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. భార త్, ఫ్రాన్స్ మధ్య అంతర్ ప్రభుత్వ యం త్రాంగం కింద కాంట్రాక్ట్‌పై సంతకాల అనంతరం సుమారు ఐదు సంవత్సరాల్లో జెట్ల సరఫరా మొదలవుతుంది. వరుస సంప్రదింపులు, ప్లాట్‌ఫారమ్ మదింపు పరీక్షల దరిమిలా 2023 జూలైలో రక్ష ణ మంత్రత్వశాఖ భారీ స్థాయిలో రఫాలె జెట్ల కొనుగోలుకు ప్రాథమికంగా ఆమో దం తెలిపింది. ఆ ఒప్పందం కింద, భారతీయ నౌకాదళం రఫేల్(మెరైన్) జెట్ల ఉత్పత్తి సంస్థ దసాల్ట్ ఏవియేషన్ నుంచి ఆయుధ వ్యవస్థలు, విడిభాగాలు సహా అనుబంధ పరికరాలను కూడా పొందుతుంది. భారతీయ వైమానిక దళం (ఐఎఎఫ్)గగనయానస్థితిలో 36 రఫాలె యు ద్ధ విమానాలను కొనుగోలు చేసింది. కనీ సం మరి రెండు రఫేల్ జెట్ల స్క్వాడ్రన్‌లు కొనుగోలు చేయాలని కూడా ఐఎఎఫ్ యోచిస్తోంది.

భారత్, ఫ్రాన్స్ మధ్య రక్ష ణ, వ్యూహాత్మక సంబంధాలు కొన్ని సం వత్సరాలుగా వృద్ధి చెందుతున్నాయి. భా రత నౌకాదళం బలాన్ని మరింతపెంచేందుకు మూడు స్కార్పీన్ జలాంతర్గాముల కొనుగోలుకు కూడా రక్షణ మం త్రిత్వశాఖసుమారు రెండేళ్ల క్రితం ఒకప్రతిపాదనను ఆమోదించింది. సిసిఎస్ ఆ ప్రాజెక్టుకు ఇంకా ఆమోద ముద్ర వేయలసి ఉంది.తిరుపతి,పాకాలకాట్పాడి మధ్య డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమో దం తెలిపింది. దీని కోసం రూ.1332 కోట్లు ఖర్చు కాగలదని అంచనా.

## టెర్రరిస్టు రాణాను రప్పిస్తున్న భారత్



న్యూఢిల్లీ: 2008 ముంబై టెర్రరిస్ట్ దాడుల కేసులో ప్రధాన నిందితుడు పాకిస్తాన్‌కు చెందిన తహవూర్ రాణాను అమెరికా భారత్ కు అప్పగించింది. ప్రత్యేక విమానంలో తహవూర్ రాణాను ప్ర స్తుతం అమెరికానుంచి తీసుకువస్తున్నారు. మరి కొద్ది గంటల్లో భా రత్‌కు చేరుకుంటాడు. తనను భారత్ కు అప్పగించవద్దని వేడుకుంటూ, అమెరికా కోర్టుల కాళ్లా వేళ్లా పడ్డా, రాణాకు అమెరికా లో ఉండే అవకాశాలు మూసుకు పోయాయి. దాంతో అమెరికా సుప్రీంకోర్టు ఆదేశం మేరకు రాణాను మనకు అప్పగిస్తున్నారు. తన అప్పగింతను నిలిపి వేయాలని, స్టే ఇవ్వాలని చివరి క్షణంలో కూడా రాణా సుప్రీంకోర్టు ప్రధాన ఆయన తెలియజేశారు. అవెురికాకు దిగుమతి అయ్యే అన్ని వస్తువులపై వసూలు చేస్తున్న కనీస టారిఫ్ సొమ్ము కూడా ఇందులో ఉందని ఆయన చెప్పారు. కాగా, టారిఫ్‌ల విషయంలో చర్చలకు తాను సిద్ధమని ట్రంప్ మరొకమారు ప్రకటించారు. ఈ విషయంలో జపాన్, దక్షిణ కొరియా దేశాలు ముందుకు వచ్చాయని ఆయన తెలిపారు. ట్రంప్ జపాన్‌పై 24 శాతం, దక్షిణ కొరియాపై 25 శాతం ప్రతీకారర సుంకాలు విధించారు. దీనిపై చర్చించేందుకు ఆయా దేశాల ప్రతినిధులు వాషింగ్టన్ వస్తున్నారని ట్రంప్ తెలియజేశారు. మరొక వైపు తాను విధించిన ప్రతీకార సుంకాలకు చైనా ప్రతిగా 34 శాతం పన్నులు విధించడంపై ట్రంప్ మండిపడ్డారు. ఆయన చైనాపై అదనంగా 50 శాతం పన్ను విధించారు. చైనాపై గతంలో 20 శాతం పన్ను వసూలు చేస్తుండగా, ట్రంప్ 34 శాతం ప్రతీకార సుంకాలు విధించారు. తాజాగా 50 శాతం అదనపు సుంకాలతో చైనాపై అమెరికా విధించిన పన్ను మొత్తం 104 శాతానికి చేరింది. ఈ పన్నులు బుధవారం నుంచి అమలులోకి వచ్చినట్లు ట్రంప్ తెలిపారు.

## 2040 నాటికి చంద్రుడిపైకి భారత వ్యోమగామి



2040 నాటికి చంద్రుడిపై భారత వ్యోమగామి కాలు మోపుతాడని, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ ఆశాభావం వెలిబుచ్చారు. ఓ ఆంగ్లఛానల్ ఏర్పాటు చేసిన 'రైజింగ్ భారత్ సమ్మిట్ 2025' లో ఆయన భారత అంతరిక్ష భవిష్యత్ ప్రణాళికలపై మాట్లాడారు. 2035 నాటికి భారత్ స్వంతంగా అంతరిక్ష కేంద్రాన్ని సమకూర్చుకుంటుందని వెల్లడించారు. చంద్రయాన్ 3 మిషన్‌లో భాగంగా ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా దిగడంతో చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. చంద్రుని దక్షిణ ధ్రువానికి చేరుకున్న తొలి దేశంగా భారత్ రికార్డు సృష్టించింది. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమి పైకి తీసుకొచ్చేందుకు భారత అంతరిక్షపరిశోధన సంస్థ (ఇస్రో) 2027లో చంద్రయాన్ 4 ప్రయోగాన్ని చేపట్టనున్నది. చంద్రుడి పైకి భారత వ్యోమగామిని పంపించేంతవరకు చంద్రయాన్ శ్రేణి ప్రయోగాలు కొనసాగుతూనే ఉంటాయని ఇస్రో ఇప్పటికే వెల్లడించింది. ఇక భారత తొలి మానవసహిత అంతరిక్షయాత్ర గగన్‌యాన్‌ను వచ్చే ఏడాది చేపట్టనున్నారు.

## పది రోజుల్లో కూతురు పెళ్లి..

**అంతలోనే కాబోయే అల్లుడితో అత్త పరార్**

పదిరోజుల్లో కూతురు పెళ్లి. శుభలేఖలు వచ్చేశాయి. బంధువులకు పంచడమే తరువాయి.. ఈ తరుణంలో అత్త కాబోయే అల్లుడితో వెళ్లిపోయింది. పోతూ పోతూ, కూతురి పెళ్లికోసం దాచిన మూడున్నర లక్షల రూపాయల నగదు, ఐదులక్షల రూపాయల విలువ చేసే ఆభరణాలనూ మూట కట్టుకుని పోయిందట ఆ మహాతల్లి. ఉత్తరప్రదేశ్ లోని అలీగఢ్ లోని మద్రక్ పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రామంలో ఈ ఘటన జరిగింది.తన తల్లి అనిత, తన కాబోయే భర్తతో చేసిన నిర్వాకాన్ని చెప్పి ఆ వధువు శివానీ కన్నీరు పెట్టుకుంది. ఏప్రిల్ 16న రాహుల్ తో తన పెళ్లి కావల్సి ఉందని, కానీ మొన్న ఆదివారం నాడు తన తల్లి రాహుల్ తో లేచిపోయిందని శివాని తెలిపింది. తన తల్లి రాహుల్ తో మూడు, నాలుగు నెలలుగా గంటల కొద్దీ ఫోన్ లో మాట్లాడేదని, ఇలా జరుగుతుందని అనుకోలేదని, ఇంట్లో 10 రూపాయలు కూడా లేకుండా నగదు,నగలు మొత్తం అనిత ఊడ్చుకు పోయిందని ఆ అమ్మాయి చెప్పింది.ఆమె తండ్రి జితేంద్ర కుమార్ బెంగళూరులో దుకాణం నడుపుతాడు. తన భార్య, కాబోయే అల్లుడితో కలిసి వెళ్లిపోయిందని తెలిసిన తర్వాత, పోలీసులకు తన భార్య కన్పించడం లేదని ఫిర్యాదు చేశాడు.వాళ్లు ఎలా పోయినా, అమ్మాయి పెళ్లికి కోసం దాచిన నగలు, నగదు ను పోలీసులు రికవరీ చేస్తే చాలు అంటున్నాడు జితేంద్ర కుమార్. తన భార్య కాబోయే అల్లుడితో ఫోన్ లో గంటలకొద్దీ మాట్లాడుతోందని తెలిసినా, కొన్ని రోజుల్లో కూతురు పెళ్లి ఉండడంతో ఆమెను ఏమీ అనలేదని చెప్పుకొచ్చాడు ఆయన. అనితకు, రాహుల్ కూ ఫోన్ చేసినా వారి ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చిందని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పాలస్తీనియన్లకు ఆశ్రయమిస్తాం

జకార్తా : గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న సుదీర్ఘ దాడుల కారణంగా నిర్వాసితులైన పాలస్తీనియన్లకు తాత్కాలికంగా ఆశ్రయం కల్పించడానికి సిద్ధంగా వున్నట్లు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబౌ సుబియాంటో బుధవారం చెప్పారు. గాయపడిన వారికి సాదరంగా ఆశ్రయం కల్పించడానికి తాము సిద్ధమని చెప్పారు. మధ్య ప్రాచ్య దేశాల్లో పర్యటనకు బయలుదేరుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వారిని ఇక్కడకు తీసుకురావడానికి విమానాలు పంపేందుకు కూడా రడీగా వున్నామన్నారు. మొదటి దశలో వెయ్యి మందిని తీసుకురావచ్చని అంచనా వేసినట్లు చెప్పారు. గాయడిన వారికి, అనాథలైన చిన్నారులకు ముందుగా ప్రాధాన్యతనివ్వనున్నట్లు తెలిపారు. వారిని అక్కడ నుండి ఎలా తరలించాలనే విషయమై పాలస్తీనా అధికారులతో, అలాగే ఆ ప్రాంతంలోని ఇతర పక్షాలతో మాట్లాడాల్సిందిగా తమ విదేశాంగ మంత్రిని ఆదేశించానని చెప్పారు. వారు పూర్తిగా కోలుకునేవరకు ఇండోనేషియాలోనే వుంటారన్నారు. వారిని సురక్షితంగా తిరిగి పంపిస్తామన్నారు.గత నెల్లో ఇజ్రాయిల్ మిలటరీ దాడులను పునరుద్ధరించిన తర్వాత దాదాపు 4లక్షలమంది గాజావాసులు నిర్వాసితులయ్యారని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. కాగా ప్రపంచంలోనే అత్యధికంగా ముస్లిం జనాభా కలిగిన ఇండోనేషియా ఇజ్రాయిల్, పాలస్తీనా ఘర్షణలకు రెండు దేశాల ఏర్పాటే పరిష్కారమని స్పష్టం చేస్తోంది.

## సామాన్యుల సంపద ధనికుల జేబుల్లోకి:



దేశంలో గుత్తాధిపత్యం కారణంగా సామాన్యుల సంపద ధనికుల జేబుల్లోకి వెళ్తోందని, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. గుజరాత్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ మెమోరియల్ వద్ద నిర్వహించిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ ) సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. " ఎన్నికల సంస్థలతో సహా అన్నింటిలోనూ కేంద్రం జోక్యం చేసుకుంటోంది. అన్నిచోట్లా తన ఆధిపత్యాన్ని నెలకొల్పుతోంది. ఎలక్ట్రానిక్ టెక్నాలజీ కారణంగా ఎన్నికల్లో మోసాలు జరుగుతున్నాయి.

ప్రపంచం లోని అభివృద్ధి చెందిన దేశాలు ఈవీఎంలను వదిలి బ్యాలెట్ వైపు మొగ్గు చూపుతున్నాయి. ప్రపంచంలో ఎక్కడా ఈవీఎంలు అందుబాటులో లేవు. 140 కోట్ల మంది ప్రజలు ప్రజాస్వామ్యాన్ని నమ్ముతున్నారు. త్వరలోనే ఈ దేశ యువత మేల్కొని బ్యాలెట్‌లకు మద్దతుగా ఈవీఎంలకు వ్యతిరేకంగా తమ గొంతు వినిపిస్తారు" అని ఖర్గే పేర్కొన్నారు. భారత్‌పై అమెరికా 26 శాతం సుంకాలను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఖర్గే దీన్ని ప్రస్తావిస్తూ సుంకాలపై పార్లమెంట్‌లో చర్చించాలని తాము పట్టుబట్టినా వారు పట్టించుకోలేదన్నారు. నిరుద్యోగం కారణంగా విదేశాలకు వెళ్తున్న యువతను బంధించి వెనక్కి పంపించడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ప్రధాని మోడీ మౌనంగా ఉండటాన్ని తప్పుబట్టారు. ఈ క్రమం లోనే ఆయన మోడీపై తీవ్ర విమర్శలు చేశారు.

## దక్షిణ కొరియా అధ్యక్ష పదవికి ప్రతిపక్ష నేత పోటీ



దక్షిణ కొరియా ప్రతిపక్ష నాయకుడు లీ జే–మ్యుంగ్ అధ్యక్ష పదవికి పోటీ చేయనున్నట్లు గురువారం ప్రకటించారు. డిసెంబర్ లో మార్షల్ లా ప్రకటించిన మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యెల్ అభిశంసనను ఎదుర్కొన్నారు. దీంతో అధ్యక్ష ఎన్నికలు జూన్ 3న జరగనున్నాయి. ఈ మేరకు అసమానతలను పరిష్కరించడం, ఆర్థిక వృద్ధిపై దృష్టి పెడతానని లీ హామీ ఇచ్చారు. 2022 అధ్యక్ష ఎన్నికల్లో యూన్‌పై పోటీ చేసిన 61 ఏళ్ల లీ దేశ చరిత్రలోనే అతి తక్కువ తేడాతో ఓడిపోయారు. కానీ గత సంవత్సరం ఆయన తన లిబరల్ డెమోక్రటిక్ పార్టీని పార్లమెంటరీ ఎన్నికల్లో భారీ విజయం వైపు నడిపించారు. లిబరల్ ఓటర్ల నుండి బలమైన మద్దతు పొందుతున్నారు. ఏప్రిల్ 9న లీ ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా పదవీ విరమణ చేశారు. తన ఎన్నికల ప్రచారంపై దృష్టి పెట్టడానికి సిద్ధమవుతున్నారు. ఏప్రిల్ 4న ప్రకటించిన గాలప్ పోల్ ప్రకారం 34% మంది లీ జే–మ్యుంగ్ తదుపరి అధ్యక్షుడిగా ఎన్నికయ్యే అవకాశం ఉందని తెలిపారు.



## ఇజ్రాయిల్ రాయబారిగా అర్కెన్సా మాజీ గవర్నర్

అర్కెన్సా మాజీ గవర్నర్ మైక్ హక్బీని ఇజ్రాయిల్ రాయబారిగా నియమించినట్లు అమెరికా సెనెట్ నిర్ధారించింది. అమెరికా అధ్యక్షులు ట్రంప్ బుధవారం హక్బీని ఇజ్రాయిల్‌కి అమెరికా రాయబారిగా నియమిస్తూ కమిషన్‌పై సంతకం చేశారు.అంతకు ముందుగా అమెరికా సెనెట్ 53–46 ఓట్ల తేడాతో ఆయనను ధ్రువీకరించింది. హక్బీ నియామకం అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. కొత్త పదవిలో ఆయన అద్భుతంగా రాణిస్తారని అన్నారు. ఈ సందర్భంగా హక్బీ అధ్యక్షులు ట్రంప్‌కి కృతజ్ఞతలు తెలిపారు. రాయబారిగా విధులు నిర్వహించేందుకు ఎదురుచూస్తున్నానని అన్నారు. ఈ పరిణామాన్ని స్వాగతిస్తూ ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ ఒక ప్ర కటన విడుదల చేశారు. ఇజ్రాయిల్ –అమెరికా కూటమికి ఇది గొప్ప రోజు అని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి మీతో కలిసి పనిచేసేందుకు తాను ఎదురుచూస్తున్నానని ఆ ప్రకటనలో అన్నారు.

## దీటుగా స్పందించిన చైనా

బీజింగ్ : అమెరికా టారిఫ్‌లపై చైనా దీటుగా స్పందిస్తోంది. అవెురికా నుండి వచ్చే దిగుమతులపై టారిఫ్‌లను 84శాతానికి పెంచింది. గత వారం అమెరికా దిగుమతులపై 34శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు ప్రకటించిన చైనా బుధవారం అదనపు ప్రతీకార చర్యల్లో భాగంగా ఆ టారిఫ్‌లను 84శాతానికి పెంచింది. బుధవారం అర్ధరాత్రి 12.01 గంటల (గురువారం) నుండి అమల్లోకి వస్తాయని కస్టమ్స్ టారిఫ్ కమిషన్ ప్రకటించింది. అమెరికాకు చైనా చేసే ఎగుమతులపై ట్రంప్ ప్రకటించిన 104శాతం టారిఫ్‌లు బుధవారం నుండి అమల్లోకి వచ్చాయి. వైట్‌హౌస్‌తో టారిఫ్‌ల విషయమై చర్చలు జరుపుతారా లేదా అని ప్రశ్నించగా చెప్పడానికి చైనా ప్రభుత్వం తిరస్కరించింది. అమెరికా మరింతగా తన ఆర్థిక, వాణిజ్య ఆంక్షలను పెంచడానికే సిద్ధపడినట్లైతే అవసరమైన ప్రతీకార చర్యలు తీసుకోవడానికి చైనా ధృఢ నిశ్చయంతో వుందని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన శ్వేత పత్రం పేర్కొంది. ట్రంప్ ప్రభుత్వ మొదటి హయాంలో జరిగిన వాణిజ్య ఒప్పందంలో చేసిన హామీలను అమెరికా గౌరవించడం లేదని శ్వేతపత్రం పేర్కొంది. కాగా, టారిఫ్‌ల విషయంలో బేరసారాలు జరిపే అంశంపై చైనా ఇప్పటివరకు ఆసక్తిగా లేదని విదేశాంగ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ బుధవారం వ్యాఖ్యానించారు. పొరుగు దేశాలతో ఉమ్మడి భవిష్యత్తుతో కూడిన సమాజాన్ని నిర్మించాలని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ బుధవారం పిలుపునిచ్చారు. పొరుగు దేశాలతో చైనా కార్యకలాపాలకు కొత్త పునాదిని వేయడానికి కృషి చేయాలన్నారు. పొరుగుదేశాలతో సంబంధాలపై మంగళ, బుధవారాల్లో బీజింగ్‌లో నిర్వ హిస్తున్న సదస్సులో జిన్‌పింగ్ పై వ్యాఖ్యలు చేశారు. నూతన శకంలో పొరుగు దేశాలతో సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు చైనా చేసిన కృషి, అనుభవాలు, సాధించిన విజయాలను జిన్‌పింగ్ తన ప్రసంగంలో వివరించారు. ప్రస్తుత పరిస్థితులను శాస్త్రీయంగా విశ్లేషించారు. తదుపరి దశలో పొరుగు దేశాలకు సంబంధించి చేపట్టాల్సిన కార్యకలాపాలు, లక్ష్యాలు, కర్తవ్యాలు, ఆలోచనలు, చర్యలను వివరించారు. విభేదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడంతో పాటు సరఫరా గొలుసును మెరుగుపరిచి వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయాలని పొరుగుదేశాలకు సూచించారు.



## యూనివర్సిటీలపై ఆగని ట్రంప్ ప్రతీకార చర్యలు

అమెరికాలోని డోనాల్డ్ ట్రంప్ యంత్రాంగం అక్కడి యూనివర్సిటీలకు నిధులను నిలిపివేసే పరంపరను కొనసాగిస్తున్నది. ప్రతీకార చర్యలకు దిగుతోంది. డోనాల్డ్ ట్రంప్ యంత్రాంగం కార్నెల్ విశ్వవిద్యాలయానికి 1 బిలియన్ డాలర్లు, నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీకి 790 మిలియన్ డాలర్లకు పైగా నిధులను స్తంభింపజేసింది. పౌర హక్కుల ఉల్లంఘనలకు సంబంధించి ట్రంప్ యంత్రాంగం రెండు సంస్థలపై దర్యాప్తు చేస్తున్నది. ఈ నేపథ్యంలో నిధులను నిలిపివేసింది. పేరు వెల్లడించటానికి ఇష్టపడని యూఎస్ అధికారి ఒకరు ఈ విషయాన్ని తెలిపారు. "నిలిపివేయబడుతున్న నిధులలో ఎక్కువగా ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, రక్షణ సమాఖ్య విభాగాలకు సంబంధించిన గ్రాంట్లు, కాంట్రాక్టులు ఉంటాయి" అని సదరు అధికారి వివరించారు. పాలస్తీనా అనుకూల క్యాంపస్ నిరసనలు, వైవిధ్యం, సమానత్వం, ఇన్‌క్లూషన్ ప్రోగ్రామ్స్, ట్రాన్స్‌జెండర్ పాలసీలపై ఆందోళనల కారణంగా ట్రంప్ యంత్రాంగం విశ్వవిద్యాలయాల నుంచి ఫెడరల్ ఫండ్స్ నిలిపివేస్తామని బెదిరించింది. గతనెలలో, కార్నెల్, నార్త్‌వెస్టర్న్‌తో సహా 60 విశ్వవిద్యాలయాలకు ఒక లేఖను పంపింది. పాఠశాలలు తాను వర్ణించిన యాంటీసెమిటిజం (యూదువ్యతిరేకత) ను పరిష్కరించటంలో విఫలమైనట్టు సమీక్షలో తేలితే అమలు చర్యలు ఉంటాయని హెచ్చరించింది. మొత్తం నిధుల స్తంభన, విలువకు సంబంధించి అధికారిక నోటిఫికేషన్ అందనప్పటికీ.. రక్షణ, ఆరోగ్యం, సైబర్ భద్రతలో పరిశోధనలకు సంబంధించి రక్షణ శాఖ నుంచి పని నిలిపివేత ఉత్తర్వులు అందాయని కార్నెల్ విశ్వవిద్యాలయం పేర్కొన్నది. ప్రభుత్వం నుంచి మరిన్ని వివరాలు కోరుతున్నట్టు తెలిపింది. నిధుల స్తంభనపై మీడియా నివేదికలను నార్త్‌వెస్టర్న్ విశ్వవిద్యాలయం అంగీకరించింది. కానీ, ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక నోటిఫికేషన్ రాలేదని వివరించింది. కొనసాగుతున్న దర్యాప్తునకు సహకరిస్తున్నట్టు విశ్వవిద్యాలయం వివరించింది.

## వెనక్కి తగ్గిన ట్రంప్

**90 రోజుల పాటు సుంకాల నిలిపివేత**

సుంకాల యుద్ధం అమెరికన్ మార్కెట్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వైఖరిని మార్చుకున్నారు. చైనా కాకుండా ఇతర దేశాలపై విధించిన ప్రతీకార సుంకాలను 90 రోజుల పాటు నిలిపివేశారు. ఈ కాలంలో భారతదేశంతో సహా దేశాలకు సుంకాలు 10 శాతంగా ఉంటాయి. చైనా ఉత్పత్తులపై ప్రకటించిన 104 శాతం సుంకాన్ని 125 శాతానికి పెంచారు. 104 శాతం సుంకానికి ప్రతీకారంగా చైనా అమెరికా ఉత్పత్తులపై సుంకాలను 84 శాతానికి పెంచిన తర్వాత ట్రంప్ ఈ చర్య తీసుకున్నారు. అమెరికా ఉత్పత్తులపై సుంకాలు విధించాలని నిర్ణయించినట్లు యూరోపియన్ యూనియన్ ప్రకటించింది. ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్ అయిన చైనాపై సుంకాల



పెంపు అమెరికన్ ఎగుమతి కంపెనీల పునాదిని కదిలిస్తుందని ఒక అంచనా. మార్కెట్లో భారీ క్షీణత మధ్య ట్రంప్ వైఖరి మారింది. అమెరికా ఆర్థిక, వాణిజ్య ఆంక్షలను కొనసాగించాలని భావిస్తే గట్టిగా ప్రతీకారం తీర్చుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ హెచ్చరించింది.

# చక్కని ఆరోగ్యం

## రాత్రి భోజనం తర్వాత ఈ పొరపాట్లు అస్సలు చేయకండి..!



ప్రస్తుత జీవన విధానంలో చాలా మందికి జీర్ణ సంబంధిత సమస్యలు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా రాత్రిపూట భోజనం చేసిన తర్వాత కొన్ని తప్పిదాలు వల్ల అజీర్తి, పేగుల సమస్యలు, యాసిడ్ రిఫ్లెక్స్ వంటి ఇబ్బందులు వస్తున్నాయి. అయితే ఈ సమస్యల నుంచి తప్పించుకోవాలంటే భోజనం తర్వాత కొన్ని సులభమైన అలవాట్లు పాటించడం మంచిది. రాత్రి భోజనం చేసిన వెంటనే కుర్చీలో కూర్చోవడం లేదా మంచంపై పడుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. భోజనం తర్వాత 10 నుంచి 15 నిమిషాల పాటు మెల్లగా నడవడం మంచిది. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచి, కడుపు ఉబ్బరాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను కూడా అదుపులో ఉంచుతుంది.ఆహారం తిన్న అనంతరం గోరువెచ్చటి నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థ సజావుగా పని చేస్తుంది. వేడి నీరు శరీరంలోని వాయువు, ఉబ్బరం వంటి సమస్యలను తగ్గిస్తుంది. అలాగే ఇది టాక్సిన్లను బయటకు తీసి శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. చాలా మంది భోజనం చేసిన వెంటనే పడుకోవడం చేస్తుంటారు. ఇది ఆరోగ్యానికి హానికరం. తిన్న వెంటనే పడుకుంటే యాసిడ్ రిఫ్లెక్స్ సమస్య రాగలదు. కనీసం 30 నిమిషాల గ్యాప్ తర్వాతే నిద్రపోవడం మంచిది. డీప్ బ్రీతింగ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గి శరీరానికి సరిపడిన ఆక్సిజన్ అందుతుంది. దీని వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. అలాగే మనసుకు ప్రశాంతత కూడా లభిస్తుంది.సోంపు గింజలు రుచి మెరుగుపరచడమే కాదు.. జీర్ణక్రియలో కూడా చాలా మేలు చేస్తాయి. భోజనం తర్వాత కొన్ని సోంపు గింజలు నమలడం వల్ల అజీర్తి, వాంతులాంటి సమస్యలు దూరమవుతాయి. రాత్రిపూట భోజనం అనంతరం మృదువైన వ్యాయామాలు చేయడం వల్ల శరీరం హాయిగా ఉంటుంది.

ప్రత్యేకంగా చేతులు, కాళ్లు వంచే తేలికపాటి స్ట్రెచింగ్ వ్యాయామాలు శరీరంలో ఒత్తిడిని తగ్గించి మెరుగైన నిద్రకు సహాయపడుతాయి. భోజనంలో ప్రొబయోటిక్స్ అయిన పెరుగు లేదా మజ్జిగను చేర్చడం వల్ల శరీరానికి అవసరమైన గుడ్ బ్యాక్టీరియా అందుతుంది. ఇది జీర్ణక్రియకు మేలు చేస్తుంది పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఒక కప్పు గ్రీన్ టీ లేదా చమోమిలే టీ వంటి హెర్బల్ టీలు రాత్రిపూట తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ బాగుంటుంది.

ఇవి ఒత్తిడిని తగ్గించి నిద్ర నాణ్యతను పెంచుతాయి. భోజనం సమయంలో నిటారుగా కూర్చోవడం చాలా ముఖ్యం. అలాగే తిన్న తర్వాత కొంతసేపు నిటారుగా కూర్చుని ఉండటం వల్ల ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. ఇది యాసిడ్ సంబంధిత సమస్యలు తగ్గించడంలో ఉపయోగపడుతుంది. ఈ చిన్న చిట్కాలు ప్రతి ఒక్కరూ పాటిస్తే రాత్రిపూట వచ్చే అజీర్తి, గ్యాస్ వంటి సమస్యలు తగ్గిపోతాయి. ఆరోగ్యంగా ఉండేందుకు ఈ అలవాట్లను నిత్యం పాటించండి.

## ఈ ఆకులు తింటే ఎంత మంచిది



కరివేపాకులో పోషకాలు పుష్కలంగా నిండివున్నాయి. ఎన్నో పోషక విలువలు కలిగిన కరివేపాకు ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్స్ కూడా సమృద్ధిగా లభిస్తాయి. ఇందులో కాపర్, క్యాల్షియం, ఫాస్పరస్, ఫైబర్, కార్బోహైడ్రేట్స్, మెగ్నీషియం, ఐరన్ వంటి మూలకాలు అధికంగా ఉన్నాయి. వీటితో పాటు మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి అవసరమైన విటమిన్లు, అమైనో ఆమ్లాలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ పోషకాలన్నీ మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, అనేక వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి.షుగర్ ని కంట్రోల్ చేయడానికి సహాయపడే ఆహారాల్లో కరివేపాకు ఒకటి. కరివేపాకులో ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గిస్తాయి. ఈ సమ్మేళనాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడానికి, చక్కెర స్థాయిని నియంత్రించడానికి సహాయపడతాయి. మధుమేహం ఉన్నవారికి గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉంది. కరివేపాకు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆరోగ్యకరమైన లిపిడ్ ప్రొఫైల్‌ను నిర్వహించడానికి, గుండె సంబంధిత వ్యాధులను తగ్గించడానికి కరివేపాకు సహాయపడుతుంది. షుగర్ పేషెంట్లు ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో కరివేపాకు నమలడం వల్ల బరువు తగ్గవచ్చు. కరివేపాకులో జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడే యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవన్నీ పొట్టను శుభ్రంగా ఉంచడంలో ఇవి సహాయపడతాయి. అజీర్ణం, గ్యాస్, పొట్ట సంబంధిత సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. పొట్ట ఆరోగ్యంగా ఉంటుంది. కరివేపాకులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. దీని వల్ల కరివేపాకు ఆకులు నమిలి తినడం వల్ల బాడీ డీటాక్సీ ఫై అవుతుంది. ఇది మొత్తం శరీరానికి చాలా మంచిది. మనం తినే జంక్ ఫుడ్, అన్‌హెల్దీ లైఫ్‌స్టైల్ కారణంగా బాడీలో టాక్సిన్స్ పెరిగిపోతాయి. కరివేపాకు తినడం వల్ల ఆ టాక్సిన్స్ అన్నీ బయటకు వెళ్లిపోతాయి. కరివేపాకును ఖాళీ కడుపుతో తింటే చెడు కొలెస్ట్రాల్ కంట్రోల్లో ఉంటుంది. దీంతో గుండె సంబంధిత వ్యాధులను తగ్గించుకోవచ్చు. అంతేకాదు.. కరివేపాకులో విటమిన్ ఎ పుష్కలంగా ఉండటం వల్ల కంటి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులోని బీటా కెరోటిన్ క్యాటరాక్ట్, ఇతర కంటి సమస్యలను నివారిస్తుంది. అంతేకాదు.. కరివేపాకులోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. ఇది వృద్ధాప్యాన్ని నివారించడంతోపాటు.. ముడతలు, ఇతర చర్మ సమస్యలను నయం చేస్తుంది.

## మటన్ లివర్ ఆరోగ్య ప్రయోజనాలు



మటన్ లివర్‌లో ఆరోగ్యానికి ఎన్నో మేలు చేసే గుణాలు దాగి ఉన్నాయి. ఇందులో ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది, ఇది రక్తహీనతను తగ్గించి, శరీరంలోని వివిధ భాగాలకు ఆక్సిజన్ అందేలా చేస్తుంది. కానీ దీనిని కొన్ని సమస్యలు ఉన్నవారు అతిగా తింటే అనర్థాలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆదివారం వచ్చిందంటే చాలు, మాంసాహార దుకాణాలు జనంతో నిండిపోతాయి. మాంసం ఇష్టపడేవారికి ఆ రోజు నాన్-వెజ్ లేకుంటే రోజు గడవదు. స్విగ్గీ, జొమాటో వంటి ఆన్‌లైన్ సేవలు వచ్చినప్పటి నుంచి ఇప్పుడు రోజూ బిర్యానీ, నాన్-వెజ్ వంటకాలు ఆర్డర్ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరాల్లో అయితే రాత్రి పగలు అనే తేడా లేకుండా ఒక్క క్లిక్‌తో ఇంటికి రుచికరమైన వంటకాలు చేరుతున్నాయి. పండగలు, శుభకార్యాల్లో కూడా నాన్-వెజ్ వండడం సర్వసాధారణంగా మారింది. ఇక మాంసాహారంలో మటన్ లివర్‌కు ప్రత్యేక స్థానం ఉంది. చాలా మంది దీన్ని ఫ్రై చేసి లేదా వండుకుని తింటారు. మటన్ లివర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఐరన్ ఎక్కువగా ఉండటం వల్ల రక్తం పెరగడానికి, శరీరానికి ఆక్సిజన్ సరఫరా సజావుగా జరగడానికి దోహదపడుతుంది. రక్తహీనత సమస్య ఉన్నవారికి దీన్ని ఎక్కువగా తినమని డాక్టర్లు సూచిస్తారు. అలాగే, ఇందులోని విటమిన్-ఎ కంటి ఆరోగ్యాన్ని, చర్మ సౌందర్యాన్ని కాపాడుతుంది. దీన్ని తరచూ తినేవారికి కంటి సమస్యలు సులభంగా రావని వైద్య నిపుణులు అంటున్నారు. జింక్, కాపర్ వంటి ఖనిజాలు కూడా ఇందులో పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీరంలోని ఎంజైమ్‌ల పనితీరును మెరుగుపరుస్తాయి. అంతేకాదు, విటమిన్ బి-12 రోగ నిరోధక శక్తిని పెంచడంతో పాటు నరాల బలహీనతను తగ్గిస్తుంది. మటన్ లివర్‌లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది, ఇది కండరాల పెరుగుదలకు, బలోపేతానికి ఉపయోగపడుతుంది.

అయితే, ఇందులో కొలెస్ట్రాల్ స్థాయి కూడా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు దీన్ని తక్కువ మోతాదులోనే తీసుకోవాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మూత్రపిండాల సమస్యలతో బాధపడేవారు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు కూడా డాక్టర్ సలహా తీసుకున్న తర్వాతే తినాలి. ఎన్ని పోషకాలు ఉన్నా, మటన్ లివర్‌ను మితంగా తినడమే మంచిదని ఆహార నిపుణులు సలహా ఇస్తున్నారు.

## ఐరన్ రిచ్ డ్రింక్స్‌తో రక్తహీనతకు చెక్ పెట్టండి..!



రక్తహీనతను తగ్గించేందుకు సహజమైన మార్గాలు చాలా ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి ఐరన్ ఎక్కువగా ఉండే డ్రింక్ లు. ఇవి శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచి, ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ప్రతి రోజు ఆహారంలో ఈ డ్రింక్ లను చేర్చడం వల్ల రక్తహీనత నుంచి త్వరగా ఉపశమనం పొందవచ్చు. మన శరీరానికి ఐరన్ అనే పోషకం చాలా అవసరం. ఇది హిమోగ్లోబిన్‌ను తయారు చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఐరన్ తక్కువగా ఉన్నప్పుడు శరీరంలో ఎర్ర రక్తకణాలు తగ్గిపోతాయి. దీని వల్ల రక్తహీనత వస్తుంది. అలసట, బలహీనత, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు ఎదురవుతాయి. ఈ రక్తహీనతను తగ్గించడానికి సహజంగా ఐరన్ ఎక్కువగా ఉండే డ్రింక్ లను రోజూ ఆహారంలో చేర్చడం మంచిది. ఖర్జూరాల్లో సహజమైన చక్కెర, ఐరన్, పొటాషియం, మాగ్నీషియం ఎక్కువగా ఉంటాయి. పాలు, ఖర్జూరాలతో తయారయ్యే మిల్క్ షేక్ శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. ఇది కేవలం రక్తహీనతకే కాక శరీరంలో నీరసాన్ని తగ్గించడంలోనూ ఉపయోగపడుతుంది. రాత్రి నానబెట్టిన ఎండు ద్రాక్ష, అంజీర్‌లను తెల్లవారుజామున మిక్సీ లో వేసి స్మూతీగా తయారు చేసుకుని తీసుకుంటే శరీరానికి ఐరన్, కాపర్, యాంటీఆక్సిడెంట్లు అందుతాయి.

ఇది రక్తహీనతతోపాటు ఇతర రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. గుమ్మడి గింజలు ఐరన్‌తో పాటు జింక్, మాగ్నీషియం వంటి ఖనిజాలు కలిగి ఉంటాయి. ఈ గింజలను యోగర్ట్ లేదా పండ్లతో కలిపి స్మూతీగా తాగవచ్చు. ఇది హిమోగ్లోబిన్ స్థాయిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. బీట్రూట్ లో ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. రోజూ బీట్రూట్ జ్యూస్ తీసుకోవడం వల్ల రక్తంలో ఎర్ర రక్తకణాల ఉత్పత్తి పెరుగుతుంది. ఇది రక్తహీనతను సమర్థవంతంగా నియంత్రిస్తుంది.దానిమ్మ పండు ఐరన్‌తో పాటు విటమిన్ ఎ, సి, ఇలను సమృద్ధిగా కలిగి ఉంటుంది. ప్రతి రోజు తాజా దానిమ్మ రసం తాగడం వల్ల రక్తంలో ఐరన్ శాతం పెరుగుతుంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరిచి హిమోగ్లోబిన్ లెవెల్‌ను పెంచడంలో సహాయపడుతుంది. నల్ల నువ్వుల్లో అధికంగా ఐరన్ ఉంటుంది. ఇవి శరీరానికి అవసరమైన మంచి కొవ్వులను కూడా అందిస్తాయి. నువ్వులను రాత్రి నానబెట్టి తెల్లవారుజామున వాటిని బెల్లంతో కలిపి నీటితో మిక్స్ చేసి తాగితే రక్తహీనత నుంచి ఉపశమనం లభిస్తుంది. పాలకూరలో ఐరన్ మాత్రమే కాకుండా ఫోలేట్, విటమిన్ కె, కాల్షియం కూడా ఉంటుంది. పాలకూరను అరటిపండు లేదా సిట్రస్ పండ్లతో కలిపి స్మూతీగా తయారు చేసుకుని తీసుకుంటే రక్తహీనత తగ్గుతుంది. ఇది రుచిగా ఉండటంతో పాటు శక్తిని కూడా ఇస్తుంది. ఉసిరిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో ఐరన్ శోషణను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఉసిరి రసాన్ని పాలకూర లేదా బీట్రూట్ జ్యూస్‌తో కలిపి తీసుకుంటే మంచి ఫలితాన్ని ఇస్తుంది. ఈ డ్రింక్ లను రోజువారీ డైట్‌లో చేర్చడం ద్వారా హిమోగ్లోబిన్ స్థాయిని సహజంగా పెంచుకోవచ్చు.

## చిన్న పిల్లలకు గ్లూటెన్, కేసిన్ ఇంత డేంజరా..?



కొంతమందికి గ్లూటెన్, కేసైన్ ఉన్న వాటిని తీసుకోవడం వల్ల అలెర్జీ సమస్య వస్తుంది. గ్లూటెన్ అనేది గోధుమ, బార్లీ, రై వంటి ధాన్యాలలో ఉండే ప్రోటీన్, కేసైన్ అనేది పాల ఉత్పత్తులలో ఉండే ప్రోటీన్. అయితే.. సెలియాక్ వ్యాధితో బాధపడేవారు గ్లూటెన్, కేసైన్ తినకూడదని సలహా ఇస్తారు. జీర్ణ సమస్యలు, ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ బాధపడుతుంటే.. వీటిని అస్సలు తీసుకోవద్దు. గ్లూటెన్, కేసిన్ అనే ప్రొటీన్లు కొన్ని వ్యాధుల పెరుగుదలకు ప్రధానంగా కారణమవుతాయి. ఈ రెండు పదార్థాలు రోజువారీ ఆహారం, పానీయాల నుంచి లభిస్తాయి. జీర్ణ సమస్యలు లేదా ఆటిజంతో బాధపడుతున్న పిల్లలను మీరు కనుగొంటే.. వారి ఆహారం పట్ల శ్రద్ధ అవసరం. గ్లూటెన్ అనేది గోధుమ, రై వంటి ధాన్యాలలో కనిపించే ప్రోటీన్. గ్లూటెన్ ఆహారాలను ఒకదానితో ఒకటి బంధించి, వాటిని సరళంగా మార్చడానికి సహాయపడుతుంది. కేసిన్ కూడా ఒక ప్రోటీన్. కేసిన్ పాలు లేదా పాల ఉత్పత్తులలో కనిపిస్తుంది. శరీరంలో అవి అధికంగా ఉండటం వల్ల సెలియక్ వ్యాధి వస్తుంది. కొంతమందికి గ్లూటెన్, కేసైన్ ఉన్న వాటిని తీసుకోవడం వల్ల అలెర్జీ సమస్య వస్తుంది. గ్లూటెన్ అనేది గోధుమ, బార్లీ, రై వంటి ధాన్యాలలో ఉండే ప్రోటీన్, కేసైన్ అనేది పాల ఉత్పత్తులలో ఉండే ప్రోటీన్. అయితే.. సెలియాక్ వ్యాధితో బాధపడేవారు గ్లూటెన్, కేసైన్ తినకూడదని సలహా ఇస్తారు. జీర్ణ సమస్యలు, ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ బాధపడుతుంటే.. వీటిని అస్సలు తీసుకోవద్దు.. చిన్న పిల్లల్లో ఇది గమనిస్తే వెంటనే ఇవి ఇవ్వడం ఆపేయాలని నిపుణులు చెబుతున్నారు. తద్వారా ప్రవర్తనా మార్పులు కనబడవచ్చని పేర్కొంటున్నారు. సెలియాక్ వ్యాధిలో చిన్న ప్రేగు దెబ్బతింటుంది.. ఇది నిరంతర జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. ఇది కాకుండా, ఈ రెండు ప్రోటీన్లు ఆటిజంతో బాధపడుతున్న పిల్లలకు చాలా హానికరం. గ్లూటెన్, కేసైన్ ప్రోటీన్లకు అలెర్జీ ఉన్నవారు కడుపు సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉంది. అలాంటి వారి కడుపు తరచుగా ఉబ్బిపోతుంది. మలబద్ధకం, కడుపు నొప్పి కూడా వారిని బాధపెడతాయి. ఇది కాకుండా, చాలా సార్లు అలాంటి వ్యక్తులు లూజ్ మోషన్ సమస్యను కూడా ఎదుర్కోవలసి వస్తుంది. దీని కారణంగా ఆ వ్యక్తి ఎప్పుడూ అసౌకర్యంగా ఉంటాడు. తరచుగా టాయిలెట్ కి వెళ్ళాలనే కోరిక కలుగుతుంది.గ్లూటెన్, కేసిన్ లేని ఆహారం జీర్ణ సమస్యల నుంచి బయటపడటానికి సహాయపడుతుంది. ఈ ప్రోటీన్లకు అలెర్జీ ఉన్నవారు వీటిని తినకుండా ఉండాలి. గ్లూటెన్, కేసైన్ ఉన్న ఆహారాలకు దూరంగా ఉండటం వల్ల జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందని నిపుణులు అంటున్నారు. దీనితో పాటు, ఆటిజంతో బాధపడుతున్న పిల్లలకు గ్లూటెన్, కేసిన్ లేని ఆహారం ఇస్తే, వారి వ్యాధి తగ్గుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. గ్లూటెన్, కేసైన్ లేని ఆహారాన్ని ప్రారంభించే ముందు మీరు వైద్యుడిని సంప్రదించాలి. కొన్ని సమస్యలు ఉన్న వారు ఈ ఆహారం తీసుకోకపోవడం ప్రయోజనమే.. కానీ అందరూ దీన్ని పాటించాల్సిన అవసరం లేదు. గ్లూటెన్, కేసైన్ ఉన్న ఆహారం తింటే.. అలెర్జీ లాంటి సమస్యను ఎదుర్కొంటున్నట్లయితే దీనిని తినకూడదు. కానీ ఏదైనా ఆహారం తినేముందు లేదా.. సమస్యలు ఎదుర్కొంటుంటే ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించండి.

## కీళ్ల నొప్పులతో నరకం చూస్తున్నారా..?

ఆర్థరైటిస్ వల్ల వచ్చే కీళ్ల నొప్పులు చాలా మందిని తీవ్రంగా ఇబ్బంది పెడుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో కొన్ని ప్రత్యేకమైన ఆహారాలను ఆహారంలో చేర్చడం ద్వారా సహజంగానే నొప్పులను తగ్గించుకోవచ్చు. ఈ ఆహారాలు శరీరంలోని మంటను తగ్గించి, కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతాయి. ఆర్థరైటిస్ అనేది చాలా మందిని దీర్ఘకాలంగా బాధించే సమస్య. ఇది ప్రధానంగా కీళ్ల వాపు, నొప్పి, కదలికలపై ప్రభావం చూపుతుంది. అయితే సరైన ఆహారపు అలవాట్లు పాటించడం ద్వారా ఈ నొప్పులను, వాపులను తగ్గించుకోవచ్చు. కొన్ని ప్రత్యేకమైన ఆహార పదార్థాలు శరీరంలోని ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. బ్రోకలీ, క్యాబేజీ, కాలీఫ్లవర్ వంటి కూరగాయలు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కలిగి ఉంటాయి. ఇవి కీళ్లలో మంటను తగ్గించి, కీళ్లను చక్కగా కదిలించేలా చేయడంలో సహాయపడతాయి. ఈ కూరగాయలు శరీరానికి మంటను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిని రోజువారీ భోజనంలో చేర్చడం వల్ల మంచి లాభాలు పొందవచ్చు. గ్రీన్ టీ లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని టాక్సిన్లను తొలగించడంలో సహాయపడతాయి. గ్రీన్ టీ తాగడం వల్ల కీళ్ల వాపు తగ్గుతుంది, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. దీన్ని ప్రతిరోజూ ఒక్కసారి తాగడం ఆరోగ్యానికి ఎంతో మంచిది. కనోలా ఆయిల్.. ఈ ఆయిల్‌లో ఒమెగా 3, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి కీళ్ల మృదుత్వాన్ని కాపాడి, మంటను తగ్గించడంలో సహాయపడతాయి. వంటల్లో సాధారణ నూనెలకు బదులుగా కనోలా ఆయిల్ వాడితే మంచి ఫలితాలు పొందవచ్చు. ఆలివ్ ఆయిల్.. ఇది సహజమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉంటుంది. దీనిలోని మంచి కొవ్వులు కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. వాపును తగ్గించే గుణాలు కూడా ఇందులో ఉన్నాయి. ఆలివ్ ఆయిల్‌ను వంటల్లో చేర్చడం వల్ల ఆరోగ్యపరమైన ప్రయోజనాలు ఎక్కువగా కనిపిస్తాయి. పసుపులో కర్కుమిన్ అనే శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ పదార్థం ఉంటుంది. ఇది శరీరంలోని వాపును, నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ వంటలలో పసుపును సరైన మోతాదులో వాడడం వల్ల కీళ్ల ఆరోగ్యం మెరుగవుతుంది.అల్లం సహజంగా వాపును తగ్గించే గుణాలు కలిగి ఉంది. ఇది శరీరంలోని మంటను నియంత్రించి కీళ్ల నొప్పిని తక్కువ చేస్తుంది.

# సినిమా




## తారక్‌తో సుకుమార్ సినిమా

పుష్ప 2తో పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ కొట్టిన దర్శకుడు సుకుమార్ కొత్త ప్రాజెక్టు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. 'పెద్ది' సినిమా షూటింగ్ పూర్తయిన తర్వాత రామ్‌చరణ్‌తో సినిమా చేయాల్సివుంది. దీనికోసం ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ కొనసాగిస్తున్నారు. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్ (తారక్) 'వార్ 2'లో నటిస్తున్నారు. త్వరలో ప్రశాంత్‌నీల్ ప్రాజెక్టులో చేరుతారు. ఇలాంటి పరిస్థితుల్లో తారక్‌తో సుకుమార్ భేటీపై ఇండస్ట్రీలో చర్చలు కొనసాగుతున్నాయి. సుకుమార్ సతీమణి తబిత ఇన్‌స్టాలో వీరిద్దరూ కలిసి ఉన్న ఫొటోను షేర్‌చేశారు. 'తారక్‌కి ప్రేమతో' అని సుకుమార్ భుజంపై తారక్ వాలి ఉన్న ఫొటోని పోస్ట్‌చేశారు. దీన్ని తారక్ రీపోస్ట్ చేయగా%ొ% మళ్లీ దీన్ని సుకుమార్ రీ పోస్టు చేసి 'మై అభిరామ్' అని రాసుకొచ్చారు. గతంలో సుకుమార్..ఎన్టీఆర్‌తో 'నాన్నకు ప్రేమతో' సినిమా తీయగా అది బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. తాజాగా వీరిద్దరు భేటీపై కొత్త ప్రాజెక్టుకు రంగం షురూ అంటూ ఇండిస్ట్రీలో చర్చలు కొనసాగుతున్నాయి.



## అభిమానుల ఫ్రస్ట్రేషన్ న్యాయమే కానీ

ది రాజా సాబ్ విషయంలో జరుగుతున్న ఆలస్యం, అప్డేట్స్ లేకుండా కనిపిస్తున్న నిర్లిప్తత ఫ్యాన్స్ ని ఫ్రస్ట్రేట్ చేస్తున్న మాట వాస్తవం. దర్శకుడు మారుతీ తన ఎక్స్ లో పెడుతున్న ట్వీట్స్ కు కామెంట్స్ పెట్టకుండా ఆప్షన్ ఎంచుకోవడం చూస్తే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. నిన్న తత్వం అనే చిన్న సినిమాకు విష్ చేసిన మారుతీ దాని కింద ఎవరూ రెస్పాండ్ కాకుండా చూసుకున్నారు. ఇవాళ పుణ్యక్షేత్రాల సందర్శన సందర్భంగా పెట్టిన ఫోటోలకు ఎలాంటి రిస్ట్రిక్షన్ లేకపోవడంతో యథావిధిగా ఫ్యాన్స్ కామెంట్స్ తో దాడి చేశారు. నిజానికి ఇక్కడ మారుతీ వైపే అన్ని వేళ్ళు లేవు. రకరకాల కారణాలతో రాజా సాబ్ కు బ్రేక్ పడింది.కొంచెం టైం పట్టేలా ఉండటంతో ప్రభాస్ ఫౌజీ వైపు ఎక్కువ దృష్టి పెట్టాడు. అయితే డార్లింగ్ ఫ్యాన్స్ వెర్షన్ వేరేలా ఉంది. రాజా సాబ్ ని ఏప్రిల్ నుంచి వాయిదా వేసుకున్నాక కనీసం ఇంకో రెండు మూడు నెలల్లో రిలీజ్ చేసేలా ప్లాన్ చేసుకోవాలి కానీ ఇలా కాలం వృథా చేస్తూ పోతే ఉన్న బజ్ కూడా తగ్గిపోతుందని ఆందోళన చెందుతున్నారు. అసలు ఈ ఏడాది వస్తుందా రాదానే అనుమానాలు వాళ్లలో బలంగా ఉన్నాయి. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ వైపు నుంచి ఫ్రెష్ గా వాయిదా గురించైనా సరే ఒక అఫీషియల్ అప్డేట్ వస్తే అభిమానుల అసంతృప్తిని కొంత తగ్గించవచ్చు. అసలే ప్రభాస్ లైనప్ చాలా పెద్దది ఉంది. రాజా సాబ్, ఫౌజీ, స్పిరిట్, సలార్ పార్ట్ 2 శౌర్యంగపర్వం, కల్కి 2 ఇలా దర్శకులందరూ క్యూ కట్టి ఉన్నారు. అన్నీ లెక్కేసుకుంటే పేపర్ మీద బడ్జెట్ రెండు వేల కోట్లు దాటిపోతుంది. టయర్ 1 స్టార్ హీరోల్లో వేగంగా ప్యాన్ ఇండియా మూవీస్ చేస్తున్న ప్రభాస్ రిలీజ్ ప్లానింగ్ పరంగా అంతే స్పీడ్ గా లేకపోవడం పట్ల ఫ్యాన్స్ ఆందోళన చెందడం న్యాయమే. ప్రాజెక్టు మొదలుపెట్టినప్పుటి ట్యూన్స్ ఇప్పుడు అవుట్ డేట్ అయ్యాయని, కొత్త పాటలు కంపోజ్ చేస్తున్నానని ఇటీవలే తమన్ చెప్పడం మరో కొసమెరుపు. చెట్టెక్కిన భేతాళుడిలా రాజా సాబ్ ఆగమనం త్వరలో అయితే జరిగేలా లేదు.




## నాగ సాధువుగా తమన్నా అద్భుతమైన నటన

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. సంపత్ నంది కథ, స్క్రీన్‌ప్లే, డైలా గ్ రైటర్ గా మల్టిపుల్ రోల్స్‌లో వర్క్ చేశారు. అలాగే డైరెక్షన్ సూపర్ విజన్‌ని అందిస్తున్నారు. అశోక్ తేజ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్ బ్యానర్స్ పై డి.మధు నిర్మిస్తున్నారు. ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. నాగ సా ధువుగా తమన్నా భాటియా అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరోయి న్ తమన్నా మాట్లాడుతూ " సంపత్ నంది ఈ సినిమాలో నా పాత్రని రాసిన విధానం చాలా అద్భుతం గా ఉంటుంది. వశిష్ట సింహ తన అద్భుతమైన నటనతో సినిమాను మరో స్థాయికి తీసుకువెళ్లాడు.



## ఊర్వశి రౌతేలా క్రేజ్.. డాకు మహారాజ్ చిత్రానికి అవార్డ్!


బాలీవుడ్ భామ ఊర్వశి రౌతేలా ఈ ఏడాది డాకు మహారాజ్‌తో టాలీవుడ్ ప్రియులను ?అలరించింది. బాలకృష్ణ హీరోగా నటించిన ఈ సినిమాలో కీలక పాత్ర పోషించింది. అంతేకాకుండా ఈ సినిమాలో దబిడి దిబిడి సాంగ్‌తో ఫ్యాన్స్‌ను మెప్పించింది. అయితే ఈ పాటపై పెద్దఎత్తున వివాదానికి దారితీసింది. ఈ సాంగ్ కొరియోగ్రఫీపై పలువురు విమర్శలు చేశారు. ఇవన్నీ పక్కన పెడితే తాజాగా బాలీవుడ్ భామను ఓ అవార్డ్ వరించింది. ఫ్యాన్స్ ఫేవరేట్ ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్-2025కు ఎంపికైంది ముద్దుగుమ్మ. డాకు మహారాజ్ చిత్రంలో ప్రదర్శనకు గానూ గోల్డెన్ క్వీన్ అవార్డ్‌ను దక్కించుకుంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. అవార్డ్ చేతిలో పట్టుకుని ఉన్న ఫోటోలను షేర్ చేసింది. అంతే కాకుండా తనకు సపోర్ట్ చేస్తున్న అభిమానులకు ధన్యవాదాలు తెలిపింది.

## అదరగొట్టిన 'లెనిన్' గ్లింప్స్...

ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెం ట్స్ యంగ్ అండ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేనితో భారీ సినిమాను నిర్మిస్తున్నాయి. 'అఖిల్ 6'ని అక్కినేని నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అక్కినేని అఖిల్ పుట్టినరోజును పురస్కరించుకుని అఖిల్ 6వ చిత్రానికి లెనిన్ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ప్రకటించారు. మురళీ కిశోర్ అబ్బూరు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. వినరో భాగ్యము విష్ణు కథ చిత్రంతో దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు మురళీకిశోర్ అబ్బూరు. ఇంటెన్స్, యాక్షన్ ప్యాక్డ్ ఎక్స్‌పీరియన్స్ తో రాయలసీమ నేపథ్యంలో రోమాలు నిక్కబొడుచుకునేలా సాగింది లెనిన్ గ్లింప్స్. టైటిల్ గ్లింప్స్ పవర్‌ఫుల్ విజువల్స్‌తో ప్రారంభమైంది. ఆధ్యాత్మిక అంశాలను చొప్పిస్తూ ఆద్యంతం ఆకట్టుకునే ప్రయత్నం చేశారు మేకర్స్. అఖిల్ అక్కినేని%ొ% స్టన్నింగ్ లెనిన్ పాత్రకు అద్భుతంగా సరిపోయారు. ఆయన దట్టమైన మీసం, పొడవాటి జుట్టు మ్యాచో అవతార్‌కు పక్కాగా సూట్ అయ్యాయి. అఖిల్ సరసన శ్రీలీల నటిస్తున్న విషయం గ్లింప్స్‌లో తెలియజేశారు. టైటిల్ గ్లింప్స్‌లో మాసివ్ యాక్షన్ మొమెంట్స్, పంచ్ మాత్రమే కాదు పవర్‌ఫుల్ డైలాగ్ కూడా ఆడియన్స్‌ని కట్టిపడేసింది. 'పుట్టేటప్పుడు ఊపిరి ఉంటుంది రా, పేరు ఉండదు. పోయేటప్పుడు ఊపిరి ఉండదు, పేరు మాత్రమే ఉంటుంది' అని రాయలసీమ యాసలో అఖిల్ చెప్పిన డైలాగ్ సింపుల్‌గా అదుర్స్ అంతే. ఒళ్లు గగుర్పొడిచేలా సాగింది లెనిన్ టైటిల్ గ్లింప్స్.



# దేశవ్యాప్తంగా దంచికొడుతున్నా ఎండలు



**న్యూ ఢిల్లీ :** దేశవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి . పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే భారీగా నమోదవుతున్నాయి. భానుడి భగభగలకు జనాలు బయటకు వెళ్లాలంటేనే జంకుతు న్నారు. వృద్ధులు, పిల్లలు ఉక్కపోతకు అల్లాడిపోతున్నారు. దేశంలోని పలు రాష్ట్రాలను మంగళవారం వేడిగాలులు వణికించాయి. దేశరాజధాని ఢిల్లీ సహా గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యా యి. ముఖ్యంగా ఎడారి రాష్ట్రం రాజస్థాన్ లోని బార్మర్ లో దేశంలోనే అత్యధికంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అక్కడ మంగళవారం 46.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైటనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఇది సాధారణం కంటే 7.6 డిగ్రీలు ఎక్కువ అని పేర్కొంది. బార్మర్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో కూడా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. జైసల్మేర్‌లో 45 డిగ్రీల సెల్సియస్, చిత్తోర్‌గఢ్‌లో 44.5 డిగ్రీల సెల్సియస్, బికనీర్‌లో 44.4 డిగ్రీల సెల్సియస్, గంగానగర్‌లో 44.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆయా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 7 నుంచి 9 డిగ్రీల సెల్సియస్ ఎక్కువ అని ఐఎండీ తెలిపింది.ఇక దేశరాజధాని ఢిల్లీలోని ప్రాథమిక వాతావరణ కేంద్రం సఫ్దర్‌జంగ్ అబ్జర్వేటరీలో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. దీంతో రాజధానిలో ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. సోమవారం సఫ్దర్‌జంగ్‌లో ఉష్ణోగ్రతలు 40.2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్లు ఐఎండీ పేర్కొంది. ఇది సాధారణం కంటే 5.1 డిగ్రీలు ఎక్కువ. గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని మొత్తం 27 స్టేషన్లలో 43 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. వాటిలో కనీసం 19 స్టేషన్లలో వేడిగాలులు నుండి తీవ్రమైన వేడిగాలులు నమోదైనట్లు పేర్కొంది.మరోవైపు గుజరాత్‌లోని సురేంద్ర నగర్‌లో 44.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాజ్‌కోట్‌లో 44 డిగ్రీల సెల్సియస్, అమ్రేలిలో 43.8 డిగ్రీల సెల్సియస్, మహువ, కాండ్లాలో 43.4 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మహువలో సాధారణం కంటే 8.3 డిగ్రీలు ఎక్కువ అని ఐఎండీ పేర్కొంది. మహారాష్ట్రలోని అకోలాలో 44.1 డిగ్రీల సెల్సియస్, నందూర్‌బార్‌లో 43.5 డిగ్రీల సెల్సియస్, జల్గావ్‌లో 43.3 డిగ్రీల సెల్సియస్, అమరావతిలో 43 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మధ్యప్రదేశ్‌లోని గుణ, రత్లామ్‌లలో ఉష్ణోగ్రతలు వరుసగా 43.4, 43.2 డిగ్రీల సెల్సియస్ నమోదయ్యాయి. ఏప్రిల్ 10, 11 తేదీల్లో గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో వేడిగాలుల పరిస్థితుల నుంచి ఉపశమనం లభించొచ్చని ఐఎండీ అంచనా వేసింది.

## ఇది తీవ్రమైన ఉల్లంఘనే..

# కేంద్రానికి 'సుప్రీం' చీవాట్లు



**న్యూఢిల్లీ:** రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స అందించే విషయంలో కేంద్ర ప్రభుత్వ అలసత్వాన్ని సుప్రీం కోర్టు మందలించింది. ఈ విషయాన్ని తీవ్ర ఉల్లంఘనగా పరిగణించాల్సి ఉంటుందని హెచ్చరిస్తూ బుధవారం సంబంధిత అధికారులకు సమన్లు జారీ చేసింది. ప్రమాదం జరిగిన వెంటనే సమీప ఆసుపత్రిలో ఉచిత వైద్య సాయం కల్పించడమే క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ స్కీమ్ ఉద్దేశం. ప్రత్యేకించి గోల్డెన్ అవర్ (ప్రమాదం జరిగిన గంటలోపే)తో సహా రోడ్డు ప్రమాద బాధితులందరికీ దీన్ని వర్తింపజేయాల్సి ఉంటుంది. దీని అమలుకుగానూ కేంద్రానికి సుప్రీం కోర్టు మార్చి 14వ తేదీని గడువుగా ప్రకటించింది. అయితే గడువు దాటినా కేంద్రం ఇంతదాకా దీనిని అమలు చేయలేదు. "ప్రభుత్వానికి ఇచ్చిన గడువు ముగిసిపోయింది. దీనిని తీవ్రమైన కోర్టు ఆదేశాల ఉల్లంఘనగా పరిగణిస్తున్నాం" అని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం బుధవారం వ్యాఖ్యానించింది. ఈ అలసత్వానికి సంబంధించి రోడ్డు రవాణా – జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి, సీనియర్ అధికారులకు కోర్టు సమన్లు జారీ చేసింది. "అధికారులు కోర్టులకు హాజరైతేనే మా ఆదేశాలను తీవ్రంగా పరిగణిస్తారు. ఈ విషయాన్ని మా సుదీర్ఘ అనుభవం ద్వారా మేం తెలుసుకున్నాం. ఏప్రిల్ 28వ తేదీన సమన్లు అందుకున్నవాళు కోర్టుకు హాజరై వివరణ ఇవ్వాలి. సకాలంలో చికిత్స అందకపోవడంతో రోడ్డు ప్రమాదాల్లో దేశవ్యాప్తంగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇక్కడ.. ఒక్క విషయాన్ని మేం స్పష్టంగా చెప్పదల్చుకున్నాం. ఎటువంటి పురోగతి సాధించలేదని మేం గనుక గుర్తిస్తే కోర్టు ధిక్కార నోటీసులు జారీ చేస్తాం అని జస్టిస్ ఓకా సంబంధిత అధికారులను హెచ్చరించారు. రోడ్డుప్రమాదాల సమయంలో ఆ దారిన వెళ్లేవాళ్లు, పోలీసులు,కొన్నిసార్లు ఆస్పత్రులు కూడా ఎవరైనా ముందుకు వస్తారేమో అని ఎదురు చూస్తున్నాయి. ఇది ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తోంది అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇదిలా ఉంటే.. 2023 డిసెంబర్‌లో నగదు రహిత చికిత్స అందించే విషయంలో కేంద్రం తొలి అడుగు వేసింది. ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు ఉచిత, నగదు రహిత వైద్య చికిత్స అందించడం ఎంవీఏ యాక్టు 2019లో భాగం. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు దీన్ని అమలు చేస్తున్నాయి. అయితే.. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సహకారంతో రోడ్డు రవాణా, హైవే మంత్రిత్వశాఖ దీన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలనుకుంది. రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రాణాంతకంగా ఉన్న సమయంలో.. ప్రత్యేకించి గోల్డెన్ అవర్ టైంలో రోడ్డు ప్రమాద బాధితుడి ప్రాణాలు రక్షించే చికిత్స కోసం నగదు చెల్లింపులు చేయడానికి ఎవరూ లేనప్పుడు ఈ పథకం వర్తిస్తుంది. క్యాష్‌లెస్ ఎమర్జెన్సీ ట్రీట్‌మెంట్ స్కీమ్ కింద.. రోడ్డు ప్రమాదాలకు గురైన వాళ్ల చికిత్స కోసం ఏడు రోజులకుగానూ లక్షా 5 వేల రూపాయల ఖర్చు భరిస్తుంది. అయితే ఇది ప్రమాదం జరిగిన 24 గంటలలోపు పోలీసులకు తెలియజేస్తేనే!. ఇక..ఆస్పత్రులు మోటార్ వెహికిల్స్ యాక్ట్ ఫండ్ నుంచి ట్రీట్‌మెంట్ సొమ్మును రీయింబర్స్‌మెంట్ ద్వారా పొందుతాయి. ఇదికాక.. అదనంగా హిట్ అండ్ రన్ కేసుల్లో మరణించిన వాళ్ల కుటుంబాలకు ప్రభుత్వం రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా కూడా అందిస్తుంది. అయితే.. ఏడాదిన్నరగా ఈ పథకాన్ని ఆచరణలో పెట్టాలనే ప్రయత్నాలు మాత్రం ముందుకు సాగడం లేదు. ఈ ఏడాది జనవరి 8వ తేదీన సరైన విధివిధానాలతో ఓ పథకం రూపొందించాలంటూ కేంద్రానికి సుప్రీం కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇదే కాకుండా.. మోటార్ వెహికిల్స్ యాక్ట్(సవరణ చట్టం)లోని సెక్షన్ 162(2) ప్రకారం.. ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా బాధితుల చికిత్సకు అయ్యే ఖర్చును భరించాల్సి ఉంటుంది. కానీ, ఇది కూడా అమలు కావడం లేదని సర్వోన్నత న్యాయస్థానం గుర్తించింది.

## వక్ఫ్ సవరణ చట్టం అమలుపై సీఎం మమత సంచలన ప్రకటన



కోల్‌కతా : కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టం అమలుపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన ప్రకటించారు. పశ్చిమ బెంగాల్‌లో వక్ఫ్ చట్టం అమలు చేయబడదు అని మమత తేల్చిచెప్పారు. కోల్‌కతాలో జైన్ కమ్యూనిటీ నిర్వహించిన ఓ కార్యక్రమంలో మమత పాల్గొని ప్రసంగించారు. వక్ఫ్ సవరణ చట్టంతో మైనార్టీలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని సీఎం మమత పేర్కొన్నారు. మైనార్టీ ప్రజలు, వారి ఆస్తులను తాను పరిరక్షిస్తానని ఆమె స్పష్టం చేశారు. విభజించి పాలించాలనుకుంటే బెంగాల్‌లో కుదరదు. తనపై విశ్వాసం ఉంచండి. మీరంతా కలిసికట్టుగా ఉంటామని బలమైన సందేశం ఇవ్వండి. రాజకీయ ఉద్యమం ప్రారంభించాలంటూ రెచ్చగొట్టే వాళ్లను పట్టించుకోవద్దని మమతా బెనర్జీ సూచించారు. వక్ఫ్ బిల్లుపై ముర్షీదాబాద్ జిల్లాలో హింస చెలరేగడాన్ని ప్రస్తావించిన మమతా బెనర్జీ.. బంగ్లాదేశ్‌లో పరిస్థితిని చూడండి. ఈ సమయంలో బిల్లు ఆమోదించి ఉండకూడదు. బెంగాల్‌లో 33 శాతం మైనారిటీలు ఉన్నారు. వారి విషయంలో నేను ఏం చేయాలి?" అని ప్రశ్నించారు. బెంగాల్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఇండియా అన్నీ కలిసి ఉండేవని చరిత్ర చెబుతోందని, ఆ తర్వాత విభజన చోటుచేసుకుందని, ఇక్కడ నివసించాలని ఎవరైతే అనుకున్నారో వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ప్రజలంతా ఐక్యంగా, బలంగా నిలబడితే ఏదైనా సాధ్యమేనని మమత స్పష్టం చేశారు.

## దేశ సమస్యలు తీర్చాలంటే దేశాన్ని ఎక్సరే తీయాలి'..



**గాంధీ నగర్ :** దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. దేశ సమస్యలు తీర్చాలంటే దేశాన్ని ఎక్సరే తీయాలని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో రెండో రోజు 'అఖిల భారత కాంగ్రెస్ కమిటీ' (ఏఐసీసీ) సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడారు. దళితులు,ఆదివాసీలు,పేదల కోసం కాంగ్రెస్ పనిచేస్తోంది. బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ నిత్యం పోరాటం చేస్తుంది. కులగణనతో దేశంలో ఓబీసీల సంఖ్య తేలుతుంది. తెలంగాణలో కులగణన చేపట్టాం. జాతీయ స్థాయిలో జనగణన చేసే వరకు పోరాడుతాం. కుల గణనతో ఏ వర్గం జనాభా ఎంత ఉంటుందో తేలుతుందని వ్యాఖ్యానించారు.

## మోదీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తాడు



**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తాడని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక ఆర్థికవ్యవస్థ లో ఇప్పుడు గుత్తాధిపత్యం రాజ్యమేలుతోందని, ప్రభుత్వ ఆస్తులన్నింటిని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెడుతున్నారని ఆయన ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నగరంలో జరిగిన ఏఐసీసీ సమావేశంలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. 'దేశ ఆర్థిక వ్యవస్థలో గుత్తాధిపత్యం రాజ్యమేలుతోంది. ప్రభుత్వ ఆస్తులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయి. ఈ ప్రభుత్వానికి యువతకు ఉద్యోగాలు ఇచ్చే ఉద్దేశం లేదు. కానీ ప్రభుత్వ ఆస్తులను మాత్రం ఒక్కొక్కటిగా మిత్రులకు కట్టబెడుతున్నారు. ఇలాగే కొనసాగితే ఏదో ఒకరోజు ప్రధాని మోదీ, ఆయన ప్రభుత్వం ఈ దేశాన్ని అమ్మేస్తారు. నెహ్రూ నిర్మించిన ప్రభుత్వరంగ ఫ్యాక్టరీలు అన్నింటిని మోదీ అమ్ముతున్నారు' అని ఖర్గే విమర్శించారు.'దేశం కోసం నువ్వేం చేశావు, మేమేం చేశాం..? భవిష్యత్ తరాలకు నువ్వు ఏం ఇవ్వదల్చుకున్నావు..?' అని అడిగితే మోదీ నోరు మెదపరని, కానీ కాంగ్రెస్ పార్టీని నిందించడానికి మాత్రం ముందుంటారని ఖర్గే మండిపడ్డారు. దేశంలో అన్నింటా ప్రభుత్వ ఆధిపత్యమే కొనసాగుతున్నదని, కేంద్ర ఎన్నికల సంఘం కూడా ప్రభుత్వ నియంత్రణలోనే ఉన్నదని, అందుకే ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

## త్వరలోనే ఔషధ ఉత్పత్తులపై సుంకాల మోత: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**న్యూ ఢిల్లీ ఏప్రిల్ 9 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో వాణిజ్య యుద్ధానికి తెరతీసిన విషయం తెలిసిందే. భారత్ సహా పలు దేశాలపై టారిఫ్‌లు ప్రకటించారు. తాజాగా మరో బాంబు పేల్చారు అధ్యక్షుడు. త్వరలోనే ఔషధ ఉత్పత్తులపై సుంకాల మోత మోగించనున్నట్లు ప్రకటించారు. అమెరికాకు దిగుమతయ్యే ఔషధ ఉత్పత్తులపై భారీ ఎత్తున టారిఫ్‌లు విధించనున్నట్లు తెలిపారు.మంగళవారం రాత్రి నేషనల్ రిపబ్లికన్ కాంగ్రెషనల్ కమిటీ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు. అమెరికాలో ఫార్మా ఉత్పత్తులు తయారు కావడం లేదన్నారు. అందుకే ఇతర దేశాల నుంచి వచ్చే ఔషధ ఉత్పత్తులపై సుంకాలు విధించనున్నట్లు తెలిపారు. ఈ చర్యతో చైనా సహా వివిధ దేశాల్లోని ఫార్మా కంపెనీలన్నీ అమెరికాకు తరలివస్తాయని, ఇక్కడ తమ ప్లాంట్లను తెరుస్తాయని వ్యాఖ్యానించారు. కాగా, ఏప్రిల్ 2న భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, వీటిలో ఔషధ ఉత్పత్తులకు తాత్కాలికంగా మినహాయింపు లభించింది. ఇప్పుడు వాటిపై కూడా త్వరలోనే సుంకాలు విధించనున్నట్లు అధ్యక్షుడు ప్రకటించారు.ట్రంప్ నిర్ణయంతో భారత్‌కు పెద్ద ఎదురుదెబ్బే అని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే.. భారత ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులకు అమెరికా అతిపెద్ద ఎగుమతి మార్కెట్‌గా ఉంది. అమెరికా ప్రజలకు సరసమైన ధరలకే నాణ్యమైన ఔషధాలు అందడంలో భారతీయ ఫార్మా కంపెనీలది కీలకపాత్ర. భారత్ అమెరికాకు చేసే ఔషధ ఎగుమతులు ఎక్కువగా జనరిక్ మందులే ఉన్నాయని నిపుణులు పేర్కొన్నారు. అమెరికాకు భారత్ నుంచి 9 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు ఎగుమతి అవుతున్నాయి. భారత్ చేసుకుంటున్న దిగుమతులతో పోల్చితే ఇది 10 రెట్లు అధికం.అమెరికాలో లభించే జనరిక్ ఔషధాల్లో దాదాపు 70 శాతం దిగుమతి అయినవే. ఇందులో సుమారు 50 శాతం భారత్ నుంచి వచ్చినవే. సిప్లా, లుపిన్, సన్ ఫార్మా వంటి సంస్థలతో పోల్చితే జనరిక్ ఔషధాలను భారీగా ఉత్పత్తి చేస్తున్న జైడస్, అరబిందో, డాక్టర్ రెడ్డీస్ తదితర కంపెనీలపైనే అమెరికా టారిఫ్ పెంపు ప్రభావం ఎక్కువగా ఉంటుందన్న అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలో ఫార్మా కంపెనీలు.. అమెరికా మార్కెట్ నుంచి ఐరోపా, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల మార్కెట్ల వైపునకు వెళ్లడమే ఉత్తమమని ఔషధ రంగ నిపుణులు భావిస్తున్నారు.

## రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన ఆర్బీఐ

**ముంబై :** ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఇవాళ ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు తగ్గించినట్లు ఆయన వెల్లడించారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. రెపో రేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు తగ్గించడం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది.దీని వవల్ల బ్యాంకులు కూడా కస్టమర్లకు తక్కువ రేటుకే వడ్డీ ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా రుణాలపై ఈఎంఐలు తగ్గే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రెపో రేటను 6 శాతానికి తగ్గించాలని ద్రవ్య పరపతి విధాన కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా తెలిపారు.

## విక్టరీ డే పరేడ్ వేడుకల్లో పాల్గొనాలని మోదీకి క్రెమ్లిన్ ఆహ్వానం

**న్యూ ఢిల్లీ ఏప్రిల్ 9 :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి రష్యా నుంచి మరోసారి ఆహ్వానం అందింది. మే 9న నిర్వహించే విక్టరీ డే పరేడ్ వేడుకల్లో పాల్గొనాలని మోదీకి క్రెమ్లిన్ ఆహ్వానం పంపింది. ఈ విషయాన్ని ఆ దేశ ఉప విదేశాంగ శాఖ మంత్రి ఆండ్రీ రుడెంకో వెల్లడించారు.రెండో ప్రపంచయుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా ఏటా మే 9న రష్యా విక్టరీ డే పరేడ్ నిర్వహిస్తుంది. జర్మనీపై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రష్యా ఏర్పాట్లు చేస్తోంది. ఇక ఈ వేడుకల్లో పాల్గొనాలని రష్యా తన మిత్రదేశాలకు ఆహ్వానం పంపుతోంది. ఇందులో భాగంగానే ప్రధాని మోదీకి కూడా ఆహ్వానం పంపింది. విక్టరీ డే వేడుకలకు ప్రధాని మోదీ హాజరవుతారని తాము ఆశిస్తున్నట్లు ఆండ్రీ రుడెంకో తెలిపారు.కాగా, గతేడాది జూలైలో ప్రధాని మోదీ రష్యా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. దాదాపు ఐదేళ్ల తర్వాత ఆ దేశంలో పర్యటించారు. గత పర్యటన సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ను భారత్ సందర్శించాలని ఆహ్వానించారు. మోదీ ఆహ్వానాన్ని పుతిన్ కూడా అంగీకరించారు. అయితే, తేదీలు మాత్రం ఇంకా ఖరారు కాలేదు. 'పుతిన్ భారత పర్యటనకు సన్నాహాలు జరుగుతున్నాయి. మోదీ ఆహ్వానాన్ని ఆయన అంగీకరించారు. గతేడాది మోదీ మాస్కోలో పర్యటించారు.. ఇప్పుడు మా వంతు' అని రష్యా రాయబార కార్యాలయం గత నెల వెల్లడించిన విషయం తెలిసిందే. ఇక పుతిన్, మోదీలు తరచూ ఫోన్‌లో టచ్‌లోనే ఉన్నారు. వివిధ అంశాలపై సంభాషించుకుంటున్నారు. అంతేకాదు పలు

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.